
భానోదయ పబ్లికేషన్స్ మూడవ ప్రచురణ
6

BHANODAYA PUBLICATION
TELUGU SERIES - No: 100

[illegible]...

శత్రువ్యూహం

భానోదయ పబ్లికేషన్స్

శతపుష్పమాల

రచన : డాక్టర్

ముఖచిత్రాలంకరణ
శ్రీ ఎస్. ఎమ్. కేశా

ట్రైకలర్ బ్లాక్ మేకర్స్
రాయన్ అండ్ కో.,

ట్రై[illegible]రర్ ప్రింటర్స్
[illegible]

ప్రథమ ముద్రణ: డిసెంబరు 196[illegible]

వెల : నూట ఇరవై ఐదు పైసలు.

యుద్ధానికి సంబంధించిన సంఘటనలు, ప్రాంతాల పేర్లు
మినహా —— పాత్రలన్నీ కల్పితం.



ముద్రణ:
శాంతి ప్రెస్,
12, ఫ్రాన్సిస్ [illegible] స్ట్రీట్,

కృతజ్ఞత....

ఈ మా [illegible] ప్రచురణాలయం మీకు అందిస్తున్న కథ సముదాయంలో [illegible] మీకు అన్ని విధాల సహాక రించిన [illegible] రచయితలకు, [illegible]లకు, పాఠకులకు, ఏజెంట్లకు, ముద్రాపకులకు, ఆర్టిస్టులకు, బ్లాక్ మేకర్సుకు మా హృదయపూర్వక [illegible]!

[illegible] అందిస్తూ మా వ్యాపారాభి వృద్ధి! [illegible] శ్రేయోభిలాషులకు, [illegible]లకు — మా కృతజ్ఞతాంజలులు!!

[illegible] అభిరుచికి అను గుణంగా — ఇప్పటికే [illegible] పావెల్, మిస్టరీ, హిస్టారికల్ — [illegible] నవలను [illegible] గలిగాం! [illegible] కూడా [illegible] [illegible] అభిరుచులను అనుసరించి. ప్రతి [illegible] [illegible] గ్రంథములను ప్రచు రించి మీకు అందించాలని [illegible] [illegible]!!!

మీ అభిమానాలను [illegible] కాంక్షించే..

[illegible] 15-12-[illegible]
మద్రాసు-35.

మీ—
పబ్లిషర్స్

అంకితం

సరిహద్దుల [illegible]లో

అచంచల ధైర్యసాహసాలను చూపుతూ

యావద్భారత కీర్తి దుందుభులు [illegible]

దేశ రక్షణకై [illegible]గా నిరూపిస్తూ,

ప్రభుత్వ విధానాన్ని పూర్తిగా బలపరుస్తూన్న

అఖిలభారత ప్రజానీకానికి—

శుభాకాంక్షలతో.

డాక్టర్

15-12-65,
మద్రాసు-35.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

శత్రుమూకల ప్రగల్భాలకు—

[illegible]

[illegible]

మనకున్నది ప్రజా బలం

మనకున్నది నైతిక శక్తి

మనకున్నది ఆత్మస్థైర్యం

మన దేశం భారత దేశం

మనమంతా భారతీ—

6.

త్యాగ పాఠాలు మన సొంతం
ప్రాణం, త్యాగం మనకే
గడచిన చరిత్రలో అందుకు సాక్ష్యం
వచ్చింది మళ్ళీ అగ్ని పరీక్ష
'మా తాతలు నేతులు తాగారు..' — మన [illegible]
కాదని గుణాత్మకంగా సమయం [illegible] వచ్చింది
వచ్చిన అవకాశాన్ని ఒడిసి పట్టండి
మరి విరాళాలు పాత్రలోకి రండి
మీతో త్యాగాలను మెట్లు పెట్టండి
...అదిగో పాటన్ టాంకులు
అవి గదిగో శాబర్ జెట్స్...
అ-యూబ్ రాక్షసుని [illegible] —
పాకిస్తాన్ సిపాయిలు అదిగో.. అదిగో ..
ఆలస్యం చేయకండి
అడుగు ముందుకు వేయండి
ఆర్డర్స్ జారీ చేయండి"
"ఫైర్"
ఫట్ ఫట్...ఫటా ఫట్...ఫట్ ఫట్ ఫట్......
"ఫైర్"
ధన్ ధన్ - ధనా ధన్, ధనాధన్, ధనాధన్...
"ఫైర్"
ధగేల్, ధగేల్...ధగేల్, ఢమ్...ఢమేల్......
—తుపాకులు నిప్పు రవ్వల్ని వెదజల్లాయ్
—శతఘ్నులు [illegible] విరజిమ్మాయ్
—ఫిరంగులు [illegible] [illegible]ంచాయ్
మన [illegible]

మన శత్రువుల లక్ష్యం చెదర లేక.
మన ఫిరంగుల ఒడుపు ఓర్వలేక.
పాకిస్తాన్ ట్యాంకులు మట్టి కరిచాయ్!
సాబర్ జెట్లు నేల కూలాయ్!!
యుద్ధభూమి శత్రు రుధిర మయమయింది.
అక్రమార్కులకు [illegible] పాలయింది.

భారత జవానుల ధాటికి గుండెలో గుబ-గుబ-యూబ్ రాజు [illegible] గారికి, ఎవ్వరు బుద్ధి చెప్పారు!!

జవానుల నుద్దేశించి మళ్ళీ కొన్ని మాటలు విన బడ్డాయ్—

“స్వాతంత్ర్యాన్ని అప్రమత్తంగా రక్షించండి.
నీతికి అనీతికి ముడి పెట్టకండి.
ప్రపంచ శాంతిగౌరవాన్ని సదా కాపాడండి.
మళ్ళీ మన హద్దుల వైపు చూడకుండా—
కొంటెవాడి తుదముట్టించండి.”

—ఉత్సాహ పూరితమైన ఆ హెచ్చరిక వినబడ్డంతోనే- విజయ గర్వంతో ఊగిపోతున్న భారత జవానులు ఒక్క ఉదుటున ముందుకు దూకారు. రణరంగంలో శత్రువు చేయి జారవిడుచుకున్న పాటన్ ట్యాంకులు కూడా మన వీర జవాన్లకు అండగా బయలుదేరాయి.

అప్పటి వరకు మాటలతో జవాన్ల ఉత్తేజపరచిన రాజారాం, సైనిక దుస్తుల్లో రణక్షేత్రంలో ప్రత్యక్షమయ్యాడు; భారత సైనికుల ప్రతాప పరాక్రమాలకు సంతోషిస్తూ-తనూ ముందుకు ఉరికా[illegible]

అంతలో—

లెఫ్టినెంట్ కర్నల్ రంజిత్ సింగ్ మౌనంగా అతన్ని చూస్తున్నాడు. భుజం మీద బలంగా చెయ్యి వేసి కదలకుండా ఆపు చేశాడు. "థాంక్స్. రాజారాంగారూ! మా అధికారం కంటె. మన సైనికులకు నీరిచ్చిన ప్రోత్సాహమే ప్రస్తుత విజయానికి కారణమయింది. ఇహ మీకు అపజయమన్నది లేదు. దేశ భక్తిపూరితమైన మీ మాటలతో మా రక్తం ఉడుకెత్తి పోయింది! ఉత్సాహంతో నిండిన పలుకులు నా అధైర్యం నంటుకు పోయాయి!! ఉత్సాహ పూరితమైన మీ ప్రోత్సాహం వినగానే ముందుకు ఉరికే మా జవానులను చూసి, శత్రు సైనికులెలా పారిపోతున్నారో చూడండి!!!" అన్నాడు ఉత్సాహాన్ని వెల్లడిస్తూ.

అప్పటికే గంభీరంగా ఉన్న రాజారాం ముఖం రక్త వర్ణాన్ని దాల్చింది. అతను యుద్ధభూమి వంకగా పరికిస్తూ "వీరికి పందలు పారిపోతే ఏం చేస్తారు? సహనాన్ని చేతగాని తనంగా ఎంచారు. కపటపు దౌష్ట్యాన్ని శక్తిగా అంచనా వేసుకున్నారు. పాకిస్తాన్ నాయకులు. కానీ శాంతి నాశించిన మన జవాన్ల ధైర్యం నేడు సహస్రాలవుతున్నాయి. ఎంతటి రాక్షస బలమైనా, మరెంతటి యాంత్రిక శక్తి అయినా ధర్మదేవత పాదాల ముందు తల వంచక తప్పదని గుర్తించలేకపోయారు.

"ధర్మానికి కట్టుబడి ఉన్న మనతో పోరాటం ప్రాణాంతకమని తెలియక కాబోలు. అక్రమంగా భారత గడ్డపై కాలు మోపినవాడు ప్రతికి బయట పడలేడని ఎరుగ వలదా... ఆ పారిపోతున్న వాళ్ళలో ఏ ఒక్కడూ ప్రాణాలతో ఉండ కూడదు. అలా చేస్తేగాని, అయూబ్ రాక్షసునికి పట్టిన మతోన్మాదం తొలగిపోదు; భారత్ మీద అతని కున్న శత్రుత్వం సమసిపోదు." అంటూ ఉద్రేకంతో ముందుకు అడుగు వేశాడు.

అయితే—

[illegible] రంజిత్ సింగ్ రాజారాం భుజం [illegible] చేసిన [illegible] ముందుకు [illegible] [illegible] ముఖంలోకి [illegible] “డిటెక్టివ్ రాజా! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెప్పాను. కాని. [illegible] మాటలకన్న [illegible] ఉద్రేకం ఇంతవరకు కొంచెమైనా [illegible]!...[illegible] [illegible] [illegible] ప్రాణాలు [illegible] [illegible] ంచంమీద అధి [illegible] [illegible] లు తెలి ంది, [illegible] [illegible] చెప్పు కుంటూంటే [illegible]. కాని, నిగాలో ఇంత ఆవేశం ఉండటం [illegible]. [illegible] ఇంతటి [illegible] [illegible]!

“ఓ! డిటెక్టివ్ గూఢచర్యంలో [illegible] విషయాలను తెలియడమే కాదు. [illegible] ఇంత [illegible] ఇంత [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]—[illegible]! కాని, [illegible] [illegible] వాటి [illegible] ఎలా [illegible]! [illegible] ఇంత దూరంలో ఉండగా [illegible] వస్తున్నట్లు [illegible] చెప్ప గలిగారు! మీకేలా తెలిసింది!!!” అన్నాడు.

డిటెక్టివ్ రాజారాం గంభీరంగా రంజిత్ సింగ్ ముఖం లోకి చూస్తూ ఏదో చెప్పాలనుకున్నాడు.

కాని, అంతకుముందే అక్కడకు చేరుకున్న కర్నల్ దిలీర్ అందుకొని "అతి కొద్ది అసలు ప్రశ్న [illegible] సైనిక దళాల కదలింపులు, పథకాలను గురించి [illegible] తప్పకుండా క్రమంగా తెలుసుకున్నారని అనిపించింది. నాకు ఎక్కడ మొంటే, ఏ సమాచారం ఎప్పటికప్పుడు [illegible] ఎలా తెలుసు కుంటున్నారని అనిపించింది. అంతేకాదు. [illegible] కొపలా కొస్తున్న - పాకిస్తాని సైనికులు అకస్మాత్తుగా కాశ్మీర్ సరిహద్దుల్లో ఎలా ప్రత్యక్షమవుతున్నారని అనిపించింది. రాత్రికి, పగలుకు మన సైనికులు ఎంత [illegible] గా ఉన్నా అతి రహస్యంగా మన [illegible] శత్రువు శ్రీనగర్ వరకూ ఎలా చేరవేయగలుగుతున్నారనిపిస్తోంది... ఈ రహస్యాలన్నిటినీ [illegible] మూలకారి తనాన్ని అరికట్టడంలో మనం [illegible] ఇక్కడకు రప్పిం చాను. అంతేగాని, [illegible] చేతికిచ్చి [illegible] కాదు." అన్నారు. ఆ తర్వాత [illegible] ముఖంలోకి చూస్తూ "ప్రయాణంలో అలసిపోయారని కాసేపు విశ్రాంతి తీసుకోమంటే, [illegible] క్షేత్రంలో నిలబడి హెచ్చరికలు చేస్తు న్నారా! మీకోసం నేను టెంట్స్ అన్నీ [illegible] ఇలా వచ్చాను. నాతో రండి, మిమ్మల్ని ఇక్కడకు ఎందుకు రప్పిం చానో వివరంగా చెపుతాను." అన్నాడు.

రాజారాం ఏమీ మాట్లాడలేదు. చీఫ్ కమెండర్ శ్రీకృష్ణ నాయకత్వంలో - ఎందరెందరో పురోగమిస్తున్న భారతయోధుల వైపు ఓసారి తృప్తిగా చూసి, రంజిత్ సింగ్ తో పాటు కర్నల్ దిలీర్ వెంట, గుడారం వైపు బయలుదేరాడు.

రాత్రి సుమారు ఏడు గంటలయింది.

కర్నల్ దిలీర్ గుడారంలో—అతి తీవ్రంగా చర్చ జర

వెలు వేసిన అనంతరం, ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించుకుంది. ఒక కుర్చీలో కల్నల్ సతీక్, మరో కుర్చీలో లెఫ్టినెంట్ కల్నల్ ఎంజెల్ సింగ్, మూడో కుర్చీలో ఇంజనీర్ నరసింహా రావు. వారి ప్రక్కనున్న సీట్‌లో లెఫ్. కమాండర్ శ్రీకృష్ణ కూర్చొని ఉన్నారు. ఆ నలుగురికీ ఎదురుగా ఉన్న కుర్చీలో ఉన్న నాగారాం. తన ముందున్న టేబిల్ మీద బలంగా చేతులాన్చి అని ఆవేశంగా ఒక్కొక్కరినీ ప్రశ్నించ సాగాడు.

వెంకన్న, మనిష్ని గమనిస్తున్నాడు.
వృద్ధుడూ ఇతా ఏమీ మాట్లాడకపోయేసరికి—

"ఇద్దరికీ ఇక్కడేమి చెయ్యమంటారా? నాతో ఏమని చెప్ప దల్చుకుంటారు?" అన్నాడతను గంభీరంగా.

ఆ నలుగురూ ఒకరి ముఖాలొకరు చూసు కున్నారు. ఏ ఒక్కరూ బదులు చెప్పడానికి సాహసించ లేదు. చివరకు కల్నల్ సతీక్ మాట్లాడక తప్పలేదు. నెమ్మదిగా మాట్లాడ్డం ప్రారంభించాడు, "రాంబాబూ! మా అభిప్రాయాలేమిటో చెప్పాం. అంతేగాని, మేము చెప్పి నట్టు చెయ్యాలనడం లేదు. మీకేలా చెయ్యాలని ఉంటే అలా చెయ్యండి. అందుకు మా కేలాంటి అభ్యంతరం లేదు."

"అయితే, ఒక్క విషయం మళ్ళీ గుర్తు చేస్తున్నాను. అవసరమైన సమయాల్లో - ప్రతిసారి మన వైర్‌లెస్ సెట్స్ పని చెయ్యకుండా పోతున్నాయి! పాటాన్ టాంకులు మన మీద విరుచుకు పడుతూన్నప్పుడు, సమీపాల్లో ఉన్న మన సైన్యాల్ని సమీకరించాలనుకుని వైర్‌లెస్ సెట్స్‌ని ఆన్ చేస్తే మొత్తం సెట్స్‌లో ఒక్కటైనా అవసరానికి ఉపయోగపడ్డం లేదు! రావర్ సెట్స్ పని చెత్తిన ఎగురుతూంటే, ప్రతిఘ

టించడానికి మన విమానాల్ని పిలుద్దామంటే అదే సమ
యంలో వైర్ లెస్ సెట్స్ అన్నీ మూగనోము పడుతున్నాయ్!
చేసేది లేక, ఉన్న బలంతోనే. ధైర్య సాహసాల్ని
తోడుగా చేసుకొని శత్రువును గెలిచి కొట్టగానే - మరమ్మ
త్తుతో నిమిత్తం లేకుండా, అన్ని వైర్ లెస్ సెట్స్ యథా
ప్రకారం పనిచేస్తున్నాయ్! ఇలాంటి పరిస్థితిలో మీరు ఒంట
రిగా శత్రువుల మధ్యకు వెళ్ళి చేయగలిగింది ఏముంది? అవసర
మైనప్పుడు వైర్ లెస్ సెట్ పలకకపోతే, మీవల్ల మేము
తెలుసుకునే సమాచార మేముంటుంది? అందుకే కాస్త ఆలో
చించ మంటున్నాం. ఆవేశాన్ని విడిచి, కొంచెం ఓర్పుతో
వ్యవహరించ మంటున్నాం. ఇంతకంటే మేం చెప్పగలిగిందేమీ
లేదు." అన్నాడతను - మాటల్లో సౌజన్యం ధ్వనిస్తూం
డగా.

ఆ వెంటనే రాజారాం అందుకుని "నిజం, కాని - ఇంక
మీరు చెప్పవలసింది కూడా ఏమీలేదు. మిస్టర్ దలేర్! ఓర్పు,
సహనం అంటూనే మనం ప్రతివాడికీ లొంగిపోయాం. కాసం
గుహాకి సహితం గడువు చేసుకుంటే, హింసాత్మక విధా
నాన్ని ప్రోత్సహించిన వాళ్ళ మవుతా మనుకున్నందువల్లే,
కొన్ని వేల చదరపుమైళ్ళ భారతగడ్డను చైనాకి దత్తంచేశాం.
అంతేకాదు, శాంతిని నమ్ముకుని ఆ చీనావాడిచేత నావు దెబ్బ
తిన్నాం.

"ఇంకెందుకు; శాంతి, సత్యం, ధర్మం అంటూ, ఆ
సూత్రాల్ని పట్టుకు వేలాడ్డంవల్లే - నిన్నగాక మొన్న ఊరీ -
పూంచ్ రంగంలో మనకంటే పాకిస్తానది పై చెయ్యి
అయింది!"

"మిస్టర్ దలేర్! గాంధీజీ సిద్ధాంతాన్ని భక్తి ప్రపత్తులతో

ఆచరించే వాళ్ళలో నేనూ ఒకడిని. అంత మాత్రంచేత,
పరాయివాడు కొట్టే చావు దెబ్బల్ని తింటూ, శాంతి
పేరుతో నోరు మూసుకు కూర్చునే స్థితిలో లేను. స్వర్గీయ
వల్లభాయ్ పటేల్ చెప్పినట్టు - దెబ్బకు రెండు దెబ్బలు
కొట్టి, ముందుగా వాడి ఉన్మాదాన్ని అణచి వేస్తాను. ఆ
తర్వాత చెంపలు వాయించి, సన్మార్గం చెప్తాను. అప్పుడు
బోధిస్తాను వాడికి-పూజ్య బాపూజీ అహింసా సిద్ధాంతాన్ని,
ప్రబోధాలే పంచశీలను. శాంతి, సత్యం, అహింసల సారం
అప్పుడు గాని, వాడు - చైనీ గాని, పాకిస్తానీ గాని - అర్థం
చేసుకోలేడు." అన్నాడు ఉద్రేకంగా. తర్వాత కొంత
శాంతం వహించి మళ్ళీ మాట్లాడ్డం ప్రారంభించాడు—

"ఇహ వైర్‌లెస్ సెట్స్ పని చెయ్యకపోవడం గురించి
అంటారా, అది కొత్త వింతేమీ కాదు! జర్మన్ ప్రొఫెసర్
బ్లూమర్ వైర్‌లెస్ సెట్స్ పని చెయ్యకుండా చేసే యంత్రాన్ని
కనిపెట్టినట్లు చాలా కాలం క్రితమే పేపర్లలో ప్రకటించాడు.
తను తలచుకుంటే, ఎంతసేపైనా వైర్‌లెస్ సెట్లను పలక
కుండా నిలిపి చేయగలనని తెలియపరచాడు. అంతేకాకుండా
అలా చేసి చూపించాడు కూడా.

"అయితే, ఆ యంత్రం ప్రభావం అదివున్న చోటికి పది
మైళ్ళ లోపల ఉన్నవాటి మీదే పనిచేస్తుంది. మీరు చెప్పిన
దాన్నిబట్టి, శత్రువు ఎలాగో ఆ యంత్రాలను సంపాదించు
కున్నాడని విదితమౌతూంది. మీ మీదకు దాడికి వచ్చే విమా
నాల్లో దేనిలోనో ఆ యంత్రం ఉండి తీరుతుంది. అలాగే
పాటాన్ టాంకుల్లో కూడా ఉండి ఉంటుంది. అందుకే,
అవి మిమ్మల్ని సమీపించిన సమయాల్లో ఇక్కడి వైర్‌లెస్
సెట్స్ పని చెయ్యకుండా పోతున్నాయి! అవి మీకు అవసర

సమయాల్లో ఉపయోగపడాలంటే. వాటిని ఇక్కడినుంచి పది మైళ్ళ లోపలకు తరలించండి. మీరు ఇతర ప్రాంతాలకు అందజేయాలనుకున్న వార్తల్ని టెలిఫోన్ల ద్వారా ఆ హైడ్ రెప్ సెట్స్ ఉంచిన చోటకు పంపించండి. అక్కడ ఆ సెట్స్ విశేషంగా పని చేస్తాయి కనుక, మీ అవసరాలు తప్పకుండా తీరతాయ్." అన్నాడు స్పష్టంగా.

మిలిటరీ ఆఫీసర్లు, ఇంజనీర్ నరసింహారావు ఆశ్చర్యంగా ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

అంతలోనే రామారావు అందర్నీ సూక్ష్మంగా పరికిస్తూ- "ఇప్పుడు నేనెందుకొచ్చానో చెప్తాను, వినండి." అంటూ ఆగిపోయాడు. ఒక్క క్షణం మౌనం వహించి చెవులు రిక్కించాడు. మరుక్షణంలో ఎంతో ఉత్సాహంగా, తిరిగి చెప్పడం మొదలు పెట్టాడు—

"నేను చెప్పబోయే మాటలు విని, నాకు మతి చెడిందని అనుకోవద్దు. అతిశయోక్తులు చెప్తున్నానని అనుమానించవద్దు. నేను చెప్పే ప్రతిమాటా, ప్రతి అక్షరం నిజమే! శ్రద్ధగా విని బాగా అవగాహన చేసుకోండి... నేను వచ్చిన విమానం ఎంత చిన్నదో మీరంతా చూశారు.

"అయితే, అది చూడ్డానికి ఎంత చిన్నదిగా కనబడుతుందో, దానికున్న ప్రత్యేకతలు అంత గొప్పవి. లోకంలో ఒక్క ప్రాణైనా లేకుండా చేయడానికి చాలినంత మృత్యుఘాతి ఆ విమానంలో ఉంది. చైనా, పాకిస్తాన్‌లను చిటికె దెబ్బతోను గుదమట్టించగల అణుబాంబులున్నాయ్. పాటాన్ టాంకుల్ని కన్నుమూసి తెరచేంతలో మట్టి చేయడానికి, శాబర్ జెట్స్‌ని చూస్తూండగా బూడిదచేయడానికి కావలసినంత కిరణాలున్నాయ్. ఇంతెందుకు, ఒక్క బటన్ నొక్కితే

చాలు శత్రువులు నిశ్శేషమై పోతారు. వాళ్ళున్న భూమి స్మశానమై పోతుంది. చెప్పడానికి వీలు కాని మహాశక్తులింకా ఎన్నో ఉన్నాయి ఆ విమానంలో!...సంవత్సరాల తరబడి శ్రమించి సాధించిన ఆ విమానాన్ని సైంటిస్ట్ గణేష్ నాకు దత్తం చేశాడు.

"అయితే, ఏం లాభం! 'వికాసానికి తప్ప. అణుశక్తిని వినాశానికి ఉపయోగించం' అన్న మన ప్రధాని మాటను గౌరవించవలసొస్తున్నది! ఆ కారణంగా, ఆణ్వశక్తిని కాస్తైనా ఉపయోగించడానికి వీల్లేకుండా ఉంది." అన్నాడు-తెలిసి ఉద్రేకంగా.

రాజారాం అన్న మాటలు అక్కడున్న కల్నల్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి.

అంతవరకూ కుతూహలంగా వింటున్న-ఇంజనీర్ నరసింహారావు ఆశ్చర్యంగా ఏదో అనబోయాడు.

కానీ. అంతలోనే డిటెక్టివ్ రాజారాం అతన్ని ఆగమని చేతితో సౌంజ్ఞ చేసి. కల్నల్ గారికేసి చూశాడు-

"ఇంతకూ, మీరా విమానానికి కావలసిన ఏర్పాట్లు చేశారా, లేదా. కల్నల్ సాహెబ్!" అన్నాడు.

కల్నల్ దిలీప్ ఆదరపడి లేచి నిలబడ్డాడు. "ఆ మాటే చెప్పబోతున్నాను, రాజాబాబూ! కనీసం మీరా విమానం గురించి నాకు పూర్వప్రాయంగానైనా ఏమీ అనలేదు. నేనూ అంత శ్రద్ధ తీసుకోలేదు. ఇప్పుడే వెళ్ళి తగిన ఏర్పాటు చేసి వస్తాను." అంటూ కాలు కదపబోయాడు.

అంతలోనే డిటెక్టివ్ రాజారాం కల్నల్ని వారించి, "అయినా, మీరంత కంగారు పడవలసిన పనేమీ లేదనుకుంటాను. మన మధ్యకు శత్రువులెవరొస్తారు; వచ్చినా. వాళ్ళకు ఆ విమానం సంగతేమి తెలుస్తుంది?" అన్నాడు.

ఆ తర్వాత, కాసేపు మౌనం వహించి, ఏదో శ్రద్ధగా వింటున్నట్టు కనిపించాడు. అంతలోనే, చిన్నగా నవ్వుతూ, "దిలేర్ సాహబ్! నన్ను రప్పించిన పనికి అంతరార్థం జరిగింది! నేనొచ్చిన విమానాన్ని శత్రుగూఢచారి ఎత్తుకుపోవడానికి పూనుకున్నాడు! ఇకపై నా పనిలో నిమగ్నుడనౌతున్నాను!!!" అన్నాడు కుర్చీలోంచి లేస్తూ.

'శత్రు గూఢచారి' అన్నమాట వినగానే కర్నల్ దిలేర్, లెఫ్టినెంట్ కర్నల్ రంజిత్ సింగ్, చీఫ్ కమాండర్ శ్రీకృష్ణ, ఇంజనీర్ నరసింహారావు—నలుగురూ ఒక్కసారిగా అదిరిపడ్డారు.

ఆ నలుగురి పరిస్థితిని చూసి, రాజారాం తనలో తనే నవ్వుకున్నాడు. "ఏం, శత్రుగూఢచారులంటే భయపడుతున్నారా? వాళ్లు మన మధ్యకెలా రాగలరని సందేహిస్తున్నారా?" అన్నాడు సాలోచనగా.

"ఏమనుకున్నా, రాజాబాబూ! ఈ విషయంలో మీతో ఒక్కమాట చెప్పక తప్పదు." రంజిత్ సింగ్ సంశయిస్తూ అన్నాడు— "టాంకుల సమరం జరుగుతున్నప్పుడల్లా, ఒక యువతి గుపాకి చేతబట్టి మన నూరవ నంబరు టాంక్ మీద కనబడుతూంది! ఆమె ఉన్న టాంక్ విజృంభించి ముందుకు పోతుంది; శత్రుటాంకుల వలయంలోకి చేరిపోతుంది. అంతటితో, అది అంతమై పోతుందని మేమందరం ఆందోళన చెందుతూండగా—ఆమె తన చేతిలోని గుపాకిని ఓసారి చుట్టూ తిప్పుతుంది. ఆ సమయంలో ఆ గుపాకి చివరి నుంచి ఎర్రని కాంతి ప్రసరిస్తుంది. ప్రతిఫలంగా—మనటాంక్‌ని చుట్టుముట్టిన పాటాన్ టాంకులన్నీ మట్టి కరుస్తాయి! ప్రతి టాంకూ సగం వరకూ నేలలో కూరుకుపోతుంది; పైన మిగిలి ఉన్న

వగం అగ్నికి ఆహుతి అవుతుంది. ఆ దృశ్యాన్ని చూడ్డంతోనే మిగిలి ఉన్న పాలాక్షగాంధులన్నీ ప్రాణభీతితో పలాయనం చిత్తగిస్తాయి' అదే సమయంలో ఆ యువతి కూడా కంటికి కనిపించకుండా మాయమవుతుంది; నంబర్ హండ్రెడ్ సుశిక్షితంగా విజయగర్వంతో తిరిగి వస్తుంది... ఆ ఫైటింగ్ అంతా ఎంత సంబరం; సినిమాలో, ఎంత చూసినా అది కనబడక పోదా? కొందరు సినిమాలో అర్థం కాకపోయినా! ఒకటి, రెండు సార్లు ఇంగ్లీషు సినిమాలో కూడా కనబడింది!! ఇంకా, అమెరికన్ ఫిల్మ్ సెంటర్లో. మిత్రవర్గానికి సెంటర్లో సెటప్ చేసుకోవటమే అసాధ్యంగా ఉంది."

రంజిత్ సింగ్ చెప్పిన మాటలు వింటూనే రాజారాం ఉన్న చోటు నుంచి కదిలాడు. "మిస్టర్ సింగ్! నేను తిరిగి వచ్చాక తప్పకుండా మీ సందేహం తీరుస్తాను. అంతవరకూ ఓపిక పట్టండి." అంటూ గుడారంలోంచి బయటకు పరుగెత్తాడు.

మిగిలిన నలుగురూ అతన్ని అనుసరించారు.

రాజారాం బయటకు వచ్చేసరికి అతని విమానం 'రన్ వే' మీదకు వచ్చి నిలబడింది! అది ఏ క్షణంలోనైనా ఎగరడానికి తయారౌతూంది!!

తన విమానం వైపు చూసి, దాని స్థితిని గుర్తించగానే పరుగెత్తుతూన్న రాజారాం ఒక్కసారి నిలబడ్డాడు. తన వెంట వస్తున్న నలుగురూ తనను చేరుకోవడంతోనే, వాళ్ళను ఉద్దేశించి "మీరిక ముందుకు రావద్దు. నా గురించి ఆలోచించవద్దు. ప్రధానంగారి సూచనలను మాత్రం పాటించండి." అన్నాడు. ఇక వారి సమాధానం కోసం ఎదురు చూడకుండా, పరుగెత్తుకుంటూపోయి, రన్ వే మీద కదులాడు

తూన్న విమానాన్ని చేరుకున్నాడు. రెక్కల క్రిందికి దూరి, బలంగా కనబడుతూన్న ఒక రాడ్‌ని ఓ చేత్తో పట్టుకున్నాడు. మరో చేత్తో ప్రక్కనున్న బటన్‌లలో ఒకదాన్ని నొక్కాడు.

అప్పటివరకూ కదలని విమానం రాజారాం ఆ బటన్ నొక్కగానే, ఒక్క కుదుపు కుదిపి, ముందుకు పరుగెత్తింది; కాసేపట్లో ఆకాశం పైకి లేచిపోయింది. రెక్కల క్రిందున్న రాజారాం రాడ్ పట్టుకు వ్రేలాడుతూ, గాలిలో తేలిపోసాగాడు.

సూపర్ సానిక్ టెలివిజన్ ముందు కూర్చున్న వాణి ఎగురు తూన్న విమానం క్రింద వేలాడుతూన్న రాజారాంని చూసి, అదిరిపడి లేచి నిలబడింది. ప్రక్కనే ఆలోచనలో మునిగి ఉన్న సైంటిస్ట్ రమేష్‌ని సమీపించింది. “మిస్టర్ రమేష్! రాజా తీసుకెళ్ళిన 'రణచండి'ని ఆ గూఢచారి దొంగిలించుకుపోయాడు.” అంది కొంత ఆత్రుతగా.

“వాణీ డాక్టర్! రాజాబాబు అనుమతి లేనిదే ఆ విమానం కొంచెం అంగుళమైనా పైకి లేవదు. దాని కంట్రోల్ బోర్డు ఒకటి రెక్కల క్రింద ఉందని మరచిపోయారను కుంటాను.” అన్నాడు రమేష్ తన పని తాను చేసుకుపోతూ.

“మరచిపోలేదు రమేష్! నువ్వు మాకు ప్రజెంట్ చేసిన మూడు విమానాలకు ఆ సిస్టం ఉందని తెలుసు. 'రణచండి'ని రన్‌వే మీదికి తీసుకుపోయిన గూఢచారి దాన్ని గాలిలోకి లేవదీయలేక తికమకలు పడుతూంటే, మన రాజా రెక్కల క్రిందికి దూరి దాని కంట్రోల్ తొలగించారు. అంతేకాదు, ఆ రెక్కల క్రింద అమర్చిన రాడ్ పట్టుకు వేలాడుతూ విమానంతో పాటు తనూ గాలిలోకి లేచిపోయారు. నేను చెప్పే

మాటలు పరిహాస మనుకుంటే అలా టెలివిజన్ లోకి చూడు,
నీకే తెలుస్తుంది." అంది నాని బాధగా.

రమేష్ మౌనంగా టెలివిజన్ వైపు నడిచాడు. స్క్రీన్
లోకి చూసి కంపించిపోయాడు. 'రంగచండి' గాలిని చీల్చు
కుంటూ అమిత వేగంగా ముందుకు పోతోంది. దాని రెక్కల
క్రింద వేలాడుతున్న రాజారాం గారు ఒక త్రాడు పట్టుకుంటూ
విమానాన్ని అంటిపెట్టుకుని ఉండడానికి ఎంతో శ్రమపడు
తున్నారు. అయినా, అతని ముఖంలో కంగారు లేదు. ఆందో
ళన గాని ఏమాత్రం ఆదుర్దా లేదు సరికదా. కళ్ళలో ఎంతో
ఉత్సాహం కొట్టొస్తోంది. రాజారాం ధైర్య సాహసాల
కరడు మనస్సులోనే అభినందనలు తెల్పుకుంటూ "నాకే
డాక్టర్! నాకు జరుగుతున్నది నిజమని నమ్మలేకపోతున్నాను.
గంటకు రెండు వేల కిలోమీటర్ల స్పీడులో పోయే విమా
నాన్ని అంటిపెట్టుకుని ఉండడం అసాధ్యమనుకున్నాను.
అందులోనూ రాజాబాబు కిటికీ 'రంగచండి' అవసరమైతే
గంటకు పది వేల కిలోమీటర్లు కూడా పోగలదు. అసాధ్యమే
కాదు. వీరు ప్రజెంట్ చేసిన 'మహాశక్తి'గాని. ప్రధానం
గారికి సమర్పించుకున్న 'శత్రుసంహారిణి'గాని గెలుచు
కుంటే, 'రంగచండి' కంటే వేగంగా పోతాయి. 'రంగచండి'
శక్తిని ఎరుగున్న రాజాబాబు దాని రాడ్ పట్టుకుని నిర్భ
యంగా గాలిలోకి లేచిపోవడం ఆశ్చర్యంగానే ఉంది."
అన్నాడు.

"ఆశ్చర్యం కాదు, రమేష్! నా కెంతో ఆందోళనగా
ఉంది."

"ఆందోళన చెందవలసిన అవసర మేముంది డాక్టర్
దొంగతనానికి పూనుకున్నవాడికి తగిన పాఠం చెప్తారు.

'రణచండి'ని వశం చేసుకుని తిరిగి వస్తారు. ఆ మాత్రానికే కంగారు పడతారేం?"

"కంగారు కాదు, రమేష్!...ఆ గూఢచారి-విమానంలో మూర్ఛపోయి ఉండగా, తన వాళ్ళకు వైర్‌లెస్‌లో మెస్సేజ్ పంపించాడట. 'రణచండి' గురించి నాతో చెప్పిన మాటలన్నీ బాగుగా విని, అతను చెప్పిందంతా నిజమని నమ్మి, తన వాళ్ళకు ఆ వివరాలన్నీ తెలిపాడు.

"అంతటితో ఊరుకోకుండా, ఆ విమానాన్ని అపహరించుకు వస్తున్నట్లు తెలియజేశాడట. 'ఎంతైనా మంచిది-మన విమానాన్ని కొన్నిరోజుల పాటు ఉంచండి. ఈ రాజారాం అంటే సామాన్యుడు కాదు; ఎటువంటి విమానంలోనైనా సహితం ఎక్కి నడిపించగలడు!' అన్నాడట. అవతల నుంచి ఏం సమాధానం వచ్చిందో తెలియదు. కాని, వెంటనే రాజాకు సహాయపడ్డం మంచిదనుకుంటున్నాను. ఇప్పుడే 'మహాశక్తి'లో బయలుదేరుతున్నాను..." అంటూ డాక్టర్ వాణి లేబరేటరీ నుంచి చురుగ్గా బయటకు నడవసాగింది.

సైంటిస్ట్ రమేష్ ఆందోళనగా ఆమెను అనుసరించి, గుమ్మం దగ్గర అడ్డంగా నిలబడ్డాడు. "వాణీ డాక్టర్! ప్రధానంగారితో చెప్పకుండా మిమ్మల్ని వెళ్ళనియను. ఆయనతో చెప్పండి. అయినా ఒంటరిగా వెళ్ళి మీరేమి చేయగలరు? ప్రధానంగారు అంగీకరిస్తే, మీకు తోడుగా నేనూ వస్తాను." అన్నాడు వినయంగా.

"మిస్టర్ రమేష్! నీ అభిమానానికి సంతోషిస్తున్నాను. మరోవైపు నా శక్తి మీద నీకు కలిగిన సందేహానికి విచారిస్తున్నాను. నా మీద అంత నమ్మకం లేనివాడవు నా రక్షణకెందుకు రావు? నీ-ఈ లేబరేటరీని కాపాడే బాధ్యత నా

కెంపును అప్పగించావు?? మిస్టర్ రమేష్! ఇంతకాలం నువ్వు, నీ లేబరేటరీని ఎలా కాపాడుకుంటూ వచ్చావో, అలాగే మా రాజాను కూడా రక్షించుకోగలను. అందులో సందేహం లేదు. ఇక మా నాన్నగారితో చెప్పడం గురించంటావా? ఆయన అంగీకారం తీసుకునేగాని వెళ్ళనియ్యనంటావా? బాగుంది. అయినా ఈనాడు ఎక్కడికు రాకుండా ఉండే ఏముందేవుడు? దానికేంలే. నాన్నగారు ఒక్కరూ రూంలో ఉన్నప్పుడు, ఆయన్ని పలుకరించబోను. ఆయన ఆలోచనలకు అంతరాయం కలిగించబోను. దయచేసి, పక్కకు తప్పుకో. అలక్ష్యమైతే రాజా కష్టాలకు గురి కావచ్చు." అంది వాణి-సహనాన్ని కోల్పోతూ.

అంతలోనే — డిటెక్టివ్ ప్రమాణం మాటలు ఆ లేబరేటరీ హాల్లో అతి గంభీరంగా వినబడ్డాయి —

"రా. అమ్మా, వాణీ! రా, నువ్విలాగా వస్తావని తెలుసుకొని, ఆలోచనలకు ఫుల్ స్టాప్ పెట్టి, నీ రాక కోసమే ఎదురు చూస్తున్నాను." అన్నారాయన.

[illegible] ఆ మాటలు వినబడ్డంతోనే వాణి మెల్లగా ప్రమాణం ఉన్న గదివైపు నడుస్తోంది.

రమేష్ కూడా ఆమెను అనుసరించాడు.

డాక్టర్ వాణి డిటెక్టివ్ ప్రమాణం ఉన్నగదిలో కాలుపెడుతూనే "నాన్నగారూ!...!" అంటూ రాజారాం గురించి చెప్పబోయింది.

డిటెక్టివ్ ప్రమాణం నవ్వుతూ, మధ్యలోనే అడ్డొచ్చి "చూడమ్మా, వాణీ! నా ముందుకూడా ఓ టెలివిజన్ సెట్

ఉంది. మన రమేష్ సృష్టించిన 'రణచండి' గాలిలో ఎగిరి పోతూంటే, మన రాజా విమానంలోకి ప్రవేశించడానికి ఎలా ప్రయత్నిస్తున్నాడో చూడు." అన్నారాయన ఉత్సాహంగా—టెలివిజన్‌లో కనబడుతూన్న దృశ్యాన్ని తిలకిస్తూ.

వాణీ, రమేష్‌లుకూడా ఆ కనబడే దృశ్యంవైపు చూపు నిలిపారు.

రమేష్ మధ్యలో, కంగారు పడుతూ, "ప్రసాదం గారూ! విమానం అంత వేగంలో పోతూంటే, రాజాబాబు అప్పుడప్పుడు ఒక చేత్తోనే రాడ్ పట్టుకుని వేలాడుతున్నారు. అందువల్ల ఊహించరాని ప్రమాదం కలగొచ్చు. విమానాన్ని వెంటనే కాపాడండి." అన్నాడు ఆందోళనగా.

ప్రసాదం ఏమీ మాట్లాడకుండా వాణి ముఖంలోకి చూశారు.

డాక్టర్ వాణి నవ్వును కప్పి పుచ్చుకుంటూ, "అవును నాన్నగారూ! రాజాకి వెంటనే సహాయం కావాలి. శత్రు విమానాలు ఈపాటికే ఎగుర్తూ ఉంటాయి." అని, "అయినా, మన రాజా 'రణచండి' గురించి లేనిపోని కబుర్లు ఎందుకు చెప్పాలో తెలియడం లేదు! ఆయన అన్ని అబద్ధాలు చెప్పడంవల్లే ఇంత ముప్పు వచ్చింది." అంది కోపంగా.

డిటెక్టివ్ ప్రసాదం వాత్సల్యంగా వాణి ముఖంలోకి చూశారు. "అబద్ధాలు అతను చెప్పలేదమ్మా, నేనే చెప్పించాను. కర్నల్ గుడారంలో రాజా మాట్లాడుతూండగా శత్రు గూఢచారి చాటున ఉండి ఆ మాటలు వింటున్నాడు. అలాంటిది జరగడానికి అవకాశముంటుందని ఊహించి, నేను టెలివిజన్‌లో అప్పుడప్పుడు ఆ గుడారం చుట్టుపట్ల పరిశీలించాను. నా అనుమానం రూపం దాల్చింది. శత్రుగూఢచారి కంట

బడ్డాడు. అయితే, మనకు కావలసింది గూఢచారులు కాదు. వాళ్ల కేంద్రం! ఆ కేంద్రాన్ని తెలుసుకోవడమే మన లక్ష్యం. వాళ్ళ-శబ్దం చెయ్యని విమానాలు ఎక్కడ నుంచి బయలుదేరుతున్నారో తెలుసుకోవడం మన ధ్యేయం. శత్రువుల రహస్య విమానాశ్రయం మనకి ఎక్కడో ఉంది. అందుచేత, శత్రు విమానాలు మనం ఊహించని వైపునుంచి వచ్చి, అకస్మాత్తుగా దాడి చెయ్యగలుగుతున్నాయి. శబ్దంలేని ఆ విమానాలు కలిగినా అదృశ్యాన్న వస్తువుగాని వాటి రాక మన సైన్యానికి తెలియడం లేదు. మనవాళ్ళు సర్దుకుని, పోరాటానికి సిద్ధపడేసరికే వాటిపని అవి చేసుకుపోతున్నాయ్. వాటి స్థావరాన్ని కనిపెట్టాలనుకుని వాటి వెనక బయలుదేరే విమానాలు జాడ తెలియకుండా పోతున్నాయి.

"నేను ఎన్నోసార్లు టెలివిజన్‌లో అనుసరించాను. కాని, అన్నిసార్లూ హిమాలయాల్లోకి వచ్చాక ఆయా విమానాలు టెలివిజన్ తెర్కి అందకుండా పోయాయి.

"గూఢచారుల కేంద్రం, రహస్య విమాన స్థావరం, శత్రు విమానాలను వెన్నంటి వెళుతున్న మన విమానాలు తిరిగి రాలేకపోవడానికి కారణం మనం తెలుసుకోవాలి. అదే ఉద్దేశంతో — కల్నల్ గిరీశ్ కోరడం వల్లగా రాజారాంని రణక్షేత్రంలోకి పంపించి - 'శత్రుసంహారిణి'లో నే నిక్కడికి వచ్చాను. టెలివిజన్‌లో కనబడ్డ గూఢచారి గురించి రాజారాంని హెచ్చరించి, తన మాటలతో అతన్ని ప్రలోభానికి గురిచెయ్యమన్నాను. నా సలహా ననుసరించే మన రాజా 'రణచండి' ఉన్న సమర్థతలతోపాటు మరికొన్ని అబద్ధాలు చెప్పాడు. పర్యవసానంగా - ఆ శత్రు గూఢచారి 'రణచండి'ని అపహరించుకుపోతున్నాడు.

"అయితే, రాజా ఆ విమానం ఎగురడానికి వీలుగా కంట్రోల్ని తొలగించాక, దాన్ని అంటిపెట్టుకుని వెళ్ళకుండా క్రిందే వుండిపోతే బాగుండేది." అన్నారు పాలోచనగా.

"ఆ సమయంలో మీరే చెప్పి ఆపు చెయ్యలేక పోయారా?" అన్నాడు సైంటిస్ట్ రమేష్ అతి నెమ్మదిగా.

"నిజమే. కాని, రాడ్ పట్టుకున్న రాజా విమానంతో పాటు లేచిపోతా ననుకోలేదు. కంట్రోల్ తొలగించాక ఆ రాడ్ విడిచిపెడతా ననుకున్నాను." అన్నారు ప్రసూనం ఎంతో శాంతంగా.

"ఇప్పుడైతేనేం, కంట్రోల్ బటన్ నొక్కమనండి. విమానం దానంతటదే క్రిందికి దిగిపోగలది." అన్నాడు రమేష్.

ప్రసూనం నెమ్మదిగా నిట్టూర్చారు. "మిస్టర్ రమేష్! అన్నీ మనం అనుకున్నట్టు జరగవు. రాజా విమానాన్ని చేరుకోడానికి పరుగెడుతున్నప్పుడు, అతని జేబులోని 'మాస్టర్ వైర్లెస్ సెట్' జారిపోయింది. ఇప్పుడు నేనేం చెప్పినా అతనికి వినబడదు." అన్నారు నిర్వికారంగా.

అంతవరకూ ఏమీ మాట్లాడకుండా - టెలివిజన్లో కన బడుతున్న విమానాన్ని, విమానంలోకి ఎక్కడానికి తాప త్రయపడుతున్న రాజాగాంని చూస్తున్న వాణి—ప్రసూనం గారన్న మాటలు విని అదిరిపడింది. "ఆ పరిస్థితిలో, ఇంకా ఆలస్యం చెయ్యడం మంచిదికాదు నాన్నగారూ! ఇప్పుడే బయలుదేరుతున్నాను." అంది ఆత్రంగా.

డిటెక్టివ్ ప్రసూనం ఏమీ అడ్డు చెప్పలేదు. "వెళ్ళేముందు నీ టెలివిజన్ సెట్టుకూడా ఇక్కడకు తెచ్చి, ఈ సెట్టు ప్రక్కన పెట్టు." అన్నారు.

వాణి చురుగ్గా లేబరేటరీ హాల్లోకి వెళ్ళింది.

"ఒక సెట్ ఉండగా రెండో సెట్ ఎందుకండీ?" అన్నాడు రమేష్ ఆశ్చర్యంగా.

"ఇక్కడున్న సెట్‌లో రాజారాణి చూస్తున్నాము. ఇప్పుడు తెచ్చే సెట్‌లో వాణిని చూస్తాను." అన్నారు నవ్వుగా ప్రసాదం.

దిగులు, విచారం లేని - ఆయన చెప్పిన సమాధానం విని సైంటిస్ట్ రమేష్ నిశ్చేష్టుడైపోయాడు.

రెండు కళ్ళలాంటి రాజా - వాణీలు ప్రమాదముల పాలు కావడంలో నిమగ్నులవుతూంటే డిటెక్టివ్ ప్రసాదంలో ఎలాంటి తొట్రుపాటు కనబడకపోవడంతో, రమేష్ మౌనంగా ఉండలేకపోయాడు. "ప్రసాదంగారూ! రాజాబాబూ, వాణీ డాక్టర్ వీరు దూరమవుతూంటే మీకేమీ కష్టమనిపించడం లేదా!" అన్నాడు.

"మిస్టర్ రమేష్! కష్టాలకు, సుఖాలకు ఇది సమయం కాదు. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్ని అధిగమించడానికి అవసరమైతే ఎలాంటి కష్టాలనైనా సంతోషంగా ఎదుర్కోవాలి. ఎంతటి త్యాగాలనైనా చెయ్యాలి. ఈ సందర్భంలో ప్రాదేశిక రక్షణకోసం, దేశస్వతంత్రం కాపాడ్డంకోసం ప్రాణాల్ని పణంగా పెట్టి పోరాడుతూన్న వీరజవాన్ల దీక్షా, త్యాగాల ముందు మనమేం చేసినా తక్కువే అవుతుంది.

"ఒక్క మాటలో చెప్పాలంటే పూజనీయుల్లో ప్రథమ స్థానం తల్లికి దక్కుతుంది. అందులోను ముఖ్యంగా మన తల్లుల తల్లి అయిన భరతమాతదే అగ్రస్థానం. ఆమెను పూజించడంలో ఎలాంటి లోపాలు జరక్కుండా ఉండాలనుకుంటే మన విధుల్ని మనం నెరవేర్చడం ప్రథమ కర్తవ్యం. దేశమాత

సౌశీల్యం కాపాడడంకోసం, గౌరవాన్ని దక్కించడం కోసం, ఆమెను అవమానం పాలుగాకుండా రక్షించడంకోసం అవసరమైతే ప్రతి భారతీయుడు తన ధన, మాన ప్రాణాలను త్యాగం చేయడం పెద్ద-గొప్పగా భావించకుండా అది తన బాధ్యతగా గుర్తించాలి.

"ఈనాడు—ఒక వైపున చైనా ముష్కరుడు కాంటె, సత్యాహింసల ప్రతిరూపమైన మన భరతమాత పవిట లాగి, ఆమె చనుబాలను తాగించి - తన సంతానాన్ని ఆకలి బాధల బారినుంచి తప్పించాలని సాహసిస్తున్నాడు. మరో వైపున—నక్క కొంగులతో, శోభాయమానంగా వెలుగొందు తున్న భరతమాత సౌందర్యాన్ని సొమ్ముచేసుకోవాలనుకుంటు న్నాడా మతోన్మాది అ-యూబ్ ఖాన్.

"ఆ యిద్దరికి బుద్ధిచెప్పడంకోసం మన దేశంలోని మాన వతులు, అభిమానవతులు తమ జీవితంకంటె విలువైన మంగళ సూత్రాల్నే త్యాగం చేస్తున్నప్పుడు, రాజా, వాణిలను దేశానికి అంకితం చేయడంలో నా ఘనతేముంది? నాకు దూరమవడమే కాదు, దేశంకోసం వాళ్ళేమయినా నేను చింతించను. సమయం వస్తే భారతీయునిగా నా ధర్మాన్ని కూడా నెరవేర్చుకుంటాను." అన్నారు ప్రసూనం దృఢం గాను, అతి గంభీరంగాను.

డిటెక్టివ్ ప్రసూనం అన్న మాటలు డెంటిస్ట్ రమేష్ రక్తంలోని ప్రతి బొట్టును ఉడుకెత్తించాయి. అతను ఉద్రే కంతో ఒణికిపోతూ "ప్రసూనంగారూ! మీ సాహచర్యంవల్ల కృతార్థుడ్నయ్యాను. మీ కార్యక్రమంలో నాకూ కొంత భాగం ఇచ్చి, నా విధులేమిటో తెలియజెయ్యండి." అన్నాడు.

టెలివిజన్ సెట్టులో అంతవరకుండే గదిలో ప్రకాశించింది

వాణి. ఆమె తన చేతిలోని పెట్టెను అక్కడున్న పెట్టె ప్రక్కన పెట్టి ఆ యిద్దరి మాటలూ వింటూ నిలబడింది. రమేష్ అన్న చివరి మాటలు వినగానే "మిస్టర్ రమేష్! డాక్టర్ శ్రీ మా రాణాను రక్షించిన ఘనత నీకే దక్కిస్తాను. నాన్నగారూ!" అని, "అయితే. ఒక్క మాట. ఇక నాలుగు గోడల మధ్య గతులు కల్పించుకుని తిరగబడ్డ చేయడంలాంటిది కాదు. అవసర మైతే దయ్యాలతో దెబ్బలాడ్డానికి, పిశాచాలతో కుస్తీ పట్ట డానికి సిద్ధపడాలి. ఏమంటావ్?" అని కవ్వింపుగా.

రమేష్ శరీరం ఉడికిపోయింది. అతని కళ్ళు నిప్పుకణాల్ని రాల్చాయి. "వాణీ డాక్టర్!" అన్నాడతను గను గను ముడిచిపోయాయి.

డిటెక్టివ్ ప్రియాంగం రమేష్ని పరిశీలించారు. తృప్తిగా అతని కంఠం నిండా అభినందన చేతులు వేశారు. "మిస్టర్ రమేష్! వాళ్ళు, పరాక్రమాలకు పేరుపడ్డ భారతగడ్డమీద పుట్టిన వాళ్ళందరూ పిరికివాళ్ళు కారేదు. తగిన సమయంలో పాఠం చెబితే పాతాళ లోకాల్ని పైకెత్తి తల్లక్రిందులు చేస్తారు. జాబర్ జెట్ విమానాల్ని ఊదేస్తారు. బంకర్లు, రక్షణ శ్రేణుల్ని నేలమట్టం చేస్తారు. అలాంటివాళ్ళలో నువ్వొకడివి. వాణికి సహాయంగా ఉండి. నీ దేశభక్తిని నిరూపించుకో." అన్నారు.

ఆ తర్వాత వాణివైపు తిరిగి—

"అమ్మా రాణీ! రాణాని రక్షించడంలోగాని, నిన్ను నువ్వు కాపాడుకోడంలోగాని, శత్రువుల నెదిరించడంలో గాని, యంత్రాల్ని నమ్ముకోకు. మనోధైర్యం, ఆత్మవిశ్వాసాలతో యుక్తిగా కార్యాన్ని చక్కబెట్టుకు రావాలి. నువ్వెంతటి సాహసకార్యాన్ని చూపిస్తావో - ఈ టెలివిజన్లో చూస్తుం టాను." అన్నారు.

"నాన్నగారూ! మీ ఆశీర్వాదబలంతో, ఏమి చెయ్యడా నికీ వెనకాడను. ఎంతటి మహత్తర కార్యమైనా సాధి స్తాను. మీరే చూస్తారుగా!" అంటూనే, డాక్టర్ వాణి ప్రసాదం అనుమతి తీసుకుని, తన విమానం 'మహాశక్తి' ఉన్న వైపుకు పరుగెత్తింది.

సైంటిస్ట్ రమేష్ కూడా చురుగ్గా ఆమెను అనుసరించాడు.

ప్రచండ గాలిని చీల్చుకుంటూ ముందుకు పోతూంది. దాని క్రింద రాడ్ పట్టుకుని వ్రేలాడుతూన్న రాజారాం గాలి ఒత్తిడిని తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరై పోతూన్నాడు. బాగా శ్రమని పించి తన ముఖాన్ని పక్కకి తిప్పి గాలి పీల్చుకోడానికి వీలు కలిగించుకుంటున్నాడు.

ఆ సమయంలోనే - అతను నెమ్మదిగా చేతులు జరుపు కుంటూ - రాడ్‌కి ఓ ప్రక్కగా చేరుకున్నాడు. ఆ తర్వాత, బార్ మీద పనిచేసే సర్కస్‌మాన్‌లా - వెనక్కి ముందుకి ఊగి, ఒక్కసారిగా కాళ్ళను విమానం రెక్క మీదకు విసి రాడు. అతని కాళ్ళ మడమలకున్న కొక్కాలు రెక్కమీద అమర్చి ఉన్న రింగులకు తగులుకున్నాయి. ఒకటి రెండుసార్లు కాళ్ళను బాగా కదిపి చూసుకుని, రాడ్‌ని నెమ్మదిగా విడిచి పెట్టాడు. ఈసారి రాజారాం తల్లక్రిందులుగా వ్రేలాడ సాగాడు. కాసేపు అలా వ్రేలాడి, నుప్పించి రెక్కమీదకు లేచి కూర్చున్నాడు.

నెమ్మదిగా తలుపు దగ్గరకు ప్రాకి, చిన్న బటన్ నొక్కాడు. అయితే, తలుపు తెరుచుకోలేదు. కాని, తలుపుకు వారగా మనిషి దూరగల ఖాళీ ఏర్పడింది. రాజారాం నెమ్మదిగా ఆ ఖాళీలోంచి విమానంలో ప్రవేశించాడు.

ఇంజన్ ముందు కూర్చున్న గూర్ఖారాం అదే సమయంలో వైర్‌లెస్‌లో ఎవరితోనో మాట్లాడ్డానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆ విషయాన్ని గుర్తించిన రాజారాం మెల్లగా ఓ మూలకు చేరాడు. అక్కడున్న ఓ బాక్సుని శబ్దం లేకుండా తెరిచాడు. అందులోంచి హెడ్‌ఫోన్ తీసి చెవులకు తగిలించుకున్నాడు. అతను తగిలించుకున్న హెడ్‌ఫోన్ కూడా ఆ సమయంలో ఉన్న వైర్‌లెస్ సెట్‌తో కనెక్ట్ ఉన్నందువల్ల-గూర్ఖారాంకి కనబడకుండా ఓ ప్రక్కగా నిలబడి, అతని సంభాషణ వినడానికి తయారుగా ఉన్నాడు.

అంతలో ఈ మాటలు ప్రారంభమయ్యాయి :

"హల్లో సి. బి. ఎఫ్; సి. బి. ఎఫ్ ..స్పీకింగ్ పి. ఎస్. బి. టూ ఫైవ్, స్పీకింగ్ పి. ఎస్. బి. టూ ఫైవ్!" అన్నాడు గూర్ఖారాం.

అవతలనుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

గూర్ఖారాం-తను ముందన్న మాటలే మళ్ళీ మళ్ళీ అనడం ప్రారంభించాడు.

కాసేపటికి రెండోవైపునుంచి జవాబు వినిపించింది.

గూర్ఖారాం ఉత్సాహానికి అంతులేకపోయింది. "హల్లో! సి. బి. ఎఫ్; సి. బి. ఎఫ్...పి. ఎస్. బి. టూ ఫైవ్ స్పీకింగ్." అన్నాడు.

"వెరీగ్లాడ్! నీకు సహాయంగా విమానాలు బయలుదేరాయి. మన హెడ్ క్వార్టర్స్-అండర్ గ్రౌండ్ ఏరోడ్రోం నుంచే వాటిని పంపించాం. వాటి సహాయంతో నువ్వు హెడ్ క్వార్టర్స్‌కి వచ్చేయి. ఈ లోపల శత్రువు ఎదురుపడి, పోరాటానికి తలపడినా, ఎదిరించే బాధ్యత మన విమానాలు చూసుకుంటాయి. నువ్వు మాత్రం ఆ పోరాటంతో సంబంధం

పెట్టుకోకుండా - శత్రువు కన్ను గప్పి తిన్నగా హెడ్ క్వార్టర్స్‌కి వచ్చేయి. నీ రాక కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. నువ్వు తెస్తున్న ఆ 'రహస్యాన్ని' పరిశీలించడం కోసం ఇంజనీరింగ్ స్టాఫంతా కాచుకున్నారు." అన్న మాటలు అవతల పక్కనుంచి స్ఫుటంగా వినిపించాయి.

"ఓ. కే. సర్!" అని కనెక్షన్ కట్ చేశాడు గూఢ చారి.

అంతవరకూ ఆ మాటలు విన్న 'రాఘవం' కాసేపు తీవ్రంగా ఆలోచించాడు. సి.ఐ.ఎఫ్. అంటే సీక్రెట్ ఎయిర్ ఫోర్స్ అని. ఎస్. ఓ. ఎస్. టి. అంటే సీక్రెట్ స్పెషల్ బ్రాంచ్ అని. టూ ఫైవ్ అంటే ఇరవైఅయిదు - ఆ గూఢచారి నెంబరని ఊహించాడు. కాని శత్రువుల అంతర్గత విమానాశ్రయం ఎక్కడ ఉందో, అది ఏ కొండ మారుమూలలో ఉందో అంచనా వేయలేకపోయాడు. అయినా, ఆ విమానాశ్రయాన్ని చేరుకోడానికి గంటలు పట్టవనీ, ఏకొద్ది నిముషాల్లోనో తన విమానం అక్కడకు చేరుకోగలదనీ గుర్తించాడు.

ఇహ ఆలస్యం చేసే కొద్దీ శత్రువుకు స్థానబలం, సంఖ్యాబలం పెరిగిపోతుందని తెలుసుకున్నాడు. శత్రువుల రహస్య స్థావరం దగ్గరలోనే ఉందని తెల్లమైంది. కనుక, విమానాన్ని తన అధీనంలోకి తీసుకుని, స్వతంత్రంగా ఆ స్థలాన్ని పరిశోధించాలని నిర్ణయించుకున్నాడు. హెడ్‌ఫోన్ తీసేసి పక్కన పెట్టాడు. పెట్టెలోంచి చిన్న ట్యూబ్‌లాంటి దాన్ని పైకి తీశాడు. దానితోపాటే తీసిన మరొక సీసా మూత తెరచి, దానిలోంచి రెండు చుక్కలు జేబురుమాలు మీద వేశాడు. ఆ తర్వాత సీసా పెట్టెలో ఉంచి, జేబు రుమాలు ముక్కుకు అడ్డంగా కట్టుకున్నాడు. ఈసారి ట్యూబ్‌ని ఎడమ చేత్తో

పట్టుకుని, కుడిచేతితో జేబులో ఉన్న పిస్టల్ తీసుకున్నాడు. దాన్ని గూఢచారికి గురిపెట్టి, రెండవ చేతిలోని ట్యూబ్‌ని బలంగా నొక్కాడు.

రాజారాం అలా చెయ్యడంతోనే ట్యూబ్‌లోంచి ఒక విచిత్రమైన గ్యాస్ బయటకు వచ్చి, విమానం లోపలి భాగాన్నంతటినీ పూర్తిగా ఆవరించింది. ఆ గ్యాస్ ముక్కుకు తగిలితే కాలుకళ్ళ నుంచి ధారాపాతంగా నీళ్ళు ప్రవహిస్తాయి.

గూఢచారికి కూడా అదే స్థితి కలిగింది. తను పీల్చేగాలిలో మార్పుగా[illegible] గమనించి వెంటనే జాగ్రత్తపడాలనుకున్నాడు. శ్వాసను బంధించి ప్రమాదాన్నుంచి తప్పించుకోవాలనుకున్నాడు. ముందుగా రెండు చేతులూ జేబుల్లోకి పోనిచ్చి, రుమాలు, పిస్టలు కుడిచేతిలోకి తీసుకున్నాడు. రుమాలును ఎడమచేతితో ముక్కుకు అడ్డంగా పెట్టుకుంటూ ఒక్కసారిగా వెనక్కి తిరిగాడు. రాజారాంకి సూటిగా పిస్టల్ గురిపెట్టి కాల్చబోయాడు.

అయితే, అంతలోనే అతనికి తుమ్ములు ప్రారంభమై చేతిని స్థిరంగా ఉంచడానికి వీలులేకుండా చేశాయి. క్రమంగా అతని కళ్ళకు రాజారాం ఆకారం అలుక్కుపోయినట్టు కనబడసాగింది. తల తిరిగిపోవడంతోపాటు కళ్ళు మూతలు పడసాగాయి. మరికొన్ని క్షణాల్లో తనకు తెలివి తప్పిపోతుందని గుర్తించిన గూఢచారి—తన ముందున్న మనిషెవరో తెలుసుకోవాలని తాపత్రయపడుతూనే స్పృహను కోల్పోయాడు.

అయితే రాజారాం ముందుగా గూఢచారిని సమీపించి, అతన్ని ప్రక్కకు తొలగించి, తను పైలెట్ సీటులో కూర్చున్నాడు. పిస్టల్ జేబులో పెట్టుకుని కెమెరా చేత్తో పట్టుకున్నాడు. విమానాన్ని చక్రాలు కొట్టిస్తూ, ఆ ప్రాంతాన్ని అన్నికోణాల నుంచీ ఫోటోలు తీయడంలో మునిగిపోయాడు.

అంతలో—అతని చెవి దగ్గర నుంచి 'సుయ్' మంటూ ఏదో పోయినట్టయింది. అదిరిపడి ముందుకు వాలాడు. నాలుగు విమానాలు ఒక్కుమ్మడిగా తనమీద గుళ్ళవర్షం కురిపిస్తున్నట్టు తెలుసుకున్నాడు. శబ్దం చెయ్యని శత్రు విమానాలు ఆ వెన్నెల రాత్రిలో నీలంగా కనబడుతున్నాయ్. వెంటనే కెమెరా పక్కన పెట్టి, చక్రాల గొలుసుగా తన విమానాన్ని భూమివైపుకు తిప్పాడు. అదే సమయంలో మెషిన్ గన్ చేతిలోకి తీసుకుని శత్రు విమానాల్లో ఒకదానికి గురి చూసి కాల్చాడు.

రాజారాం కాల్పులకు గురైన విమానం ఒక్కసారి మెరిసింది. మరుక్షణంలో చెవులు చిల్లులు పడేంత శబ్దమైంది. మూడవ క్షణంలో—బద్దలైన విమానం భాగాలు మండి పోతూ నేలమీద రాలిపోయాయి!

తమ విమానం ఒకటి ధ్వంసమై పోవడం చూసి, మిగిలిన మూడు విమానాలు రోషావేశాలతో ఒక్కసారిగా రాజారాం విమానాన్ని చుట్టు ముట్టాయి. విరామం లేకుండా అగ్నివర్షాన్ని కురిపించాయి.

కాని, రణచండి రాజారాం సారథ్యంలో సురక్షితంగా ఉండడమే కాకుండా—ఎదురు కాల్పులు జరిపి మరో విమానాన్ని పడగొట్టింది.

అది చూసి మిగిలిన రెండు విమానాలూ—రామచిలుకను కబళించాలని చూసే రాబందుల్లా—'రణచండి' మీదికి విరుచుకు పడ్డాయ్.

రాజారాం కూడా తన విమానాన్ని శత్రువుల గుళ్ళకు గురికాకుండా కాపాడుకుంటూ - ఎదురుదెబ్బ తీయడంలో నిమగ్నుడయ్యాడు. గురిచూడ్డంలో అతనికున్న లక్ష్యానికి విద

ధ్వంసంగా మూడవ విమానం సహితం దెబ్బతింది. అయితే, ఆ సమయంలోనే దానినుండి వచ్చిన గుళ్ళలో ఒకటి 'రణచండి' పెట్రోల్ టాంకును చిల్లుపెట్టుకుంటూ పోయింది.

పోరాటంలో లీనమై ఉన్న రాజారాం దృష్టి క్రమంగా దిగజారిపోతూన్న - పెట్రోల్ స్థాయిని చూపించే ముల్లు మీద పడింది. అతను అదిరిపడి ఒక్కక్షణం క్రిందికి వాలిపోతూన్న ముల్లువైపే చూస్తూ వుండిపోయాడు.

రాజారాం ఏమరుపాటుగా ఉన్న ఆ ఒక్క క్షణాన్ని శత్రువులు తమకు అనుకూలంగా చేసుకున్నారు. గుళ్ళ వర్షంతో రణచండి శరీరాన్ని తూట్లుతూట్లుగా చేసేశారు. రెక్కలు వణికేటట్లు 'రణచండి' నేలమీదకు వాలిపోతుండగా - శత్రువిమానంలోంచి వచ్చిన మరో గుండు రాజారాం భుజాన్ని తీవ్రంగా గాయపరిచింది. అయినా అతను తగిలిన దెబ్బను లెక్కపెట్టకుండా, మిగిలివున్న ఆ రెండు విమానాల్ని సహితం అంతం చెయ్యాలన్న దీక్షతో గన్ మీద చెయ్యి వేశాడు.

కాని, అతని చేతులు పట్టు తప్పాయి. శరీరం పక్కకు ఒరిగిపోయింది. ఆ సమయంలోనే అతను బలవంతంగా రెప్పలు కాటించి ఓ బటన్ మీద చెయ్యి వేశాడు. అయితే, అందువల్ల ఏమి ఫలితం కలిగిందో తెలుసుకోకముందే పూర్తిగా తెలివి తప్పిపోయాడు!!

డాక్టర్ వాణి నడుపుతూన్న 'మహాశక్తి' గగనమార్గంలో ఉరకలు వేసుకుంటూ అమిత వేగంతో ముందుకు పోతూంది. విమానం నడపడంలో ఆమె చూపే చాకచక్యానికి ఆశ్చర్య

పోతూ, మౌనంగా దిక్కులు పరికిస్తున్నాడు సైంటిస్ట్ రమేష్.

డాక్టర్ వాణి నిమిష నిమిషానికి విమానం వేగాన్ని హెచ్చించుకుంటూ, దాన్ని బాగా పైకి తీసుకుపోతూ - సైంటిస్ట్ రమేష్‌కి 'రాకెట్‌లో పోతున్నానా' అన్న భ్రమ కలుగజేస్తూంది. అతను ఉండలేక, చివరకు "వాణీడాక్టర్! నా చేతుల్లో తయారైన యీ విమానం మీ చేతిలో రాకెట్‌లా పోతూంది, ఏదైనా మంత్రం వేశారా?" అన్నాడు.

డాక్టర్ వాణి చూపు మరల్చలేదు. నిశితంగా దూరంలో ఎక్కడో చూస్తూంది. అలా చూస్తూనే "మిస్టర్ రమేష్! మంత్రాల రోజులు కావివి; యంత్రాల రోజులు! తయారు చెయ్యడంతో సరిపోదు; దాన్ని ఉపయోగించడం చేతనవ్వాలి. పైకి విమానంలా కనబడుతున్నా మీరు సృష్టించిన యీ యంత్రం రాకెట్‌కేమీ తీసిపోదు. లేకుంటే అంత దూరం ఇంత తొందరలో ఎలా రాగలుగుతాం!...మీ అభ్యంతరం లేకపోతే వేగాన్నింకా హెచ్చించాలనుకుంటున్నాను." అంది. అనడమే కాదు, రమేష్ జవాబుతో నిమిత్తం లేకుండానే 'మహాశక్తి'ని మరింత వేగంతో నడిపించసాగింది.

నిమిషాలు, గంటలు గడిచిపోతున్నాయి. ఆకాశం నిర్మలంగా కనబడుతోంది. చందమామ చల్లని వెన్నెల కురిపిస్తున్నాడు.

'మహాశక్తి'ని మనోవేగంతో సమానంగా నడిపిస్తూన్న వాణి చెవులకు ఉన్నట్టుండి ఏదో శబ్దం వినిపించింది. ఆమె మనస్సును లగ్నంచేసి తుర్ఫీ ఆ శబ్దాన్ని విని అదిరిపడింది.

"మిస్టర్ రమేష్! మిషన్ గన్ ప్రేలుతూన్న శబ్దం వినబడుతూంది!" అంది ఆలోచనగా.

“ఔను వాణీ డాక్టర్! అది మిషన్‌గన్‌లే! అందులో సందేహం లేదు. అంతే కాదు; ఒకే కాలంలో రెండు మూడు గన్‌లు పేలుతున్నాయ్!” అన్నాడు సైంటిస్టు రమేష్ - టెలిస్కోప్‌లో చుట్టూ పరికిస్తూ.

వాణి ‘మహాశక్తి’ని మరింత ఎగువకు తీసుకుపోయి, రెట్టించిన వేగంతో ముందుకు నడిపించింది.

“వాణీ డాక్టర్! అలా చూడండి. ఆ నల్లటి మేఘం క్రింద రెండు విమానాలు కనబడుతున్నాయి. అక్కడ కనపడు తున్న మెరుపుల్ని బట్టి ఆ విమానాలే మెషిన్‌గన్‌లు ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.” అన్నాడు రమేష్ టెలిస్కోప్‌ను కళ్ళ ముందునుంచి తియ్యకుండానే.

అయితే, సైంటిస్టు రమేష్ చెప్పకముందే డాక్టర్ వాణి ఆ రెండు విమానాల్ని చూసింది. చూసీ చూడ్డంతోనే తన విమానాన్ని అటు తిప్పింది. అదే సమయంలో ఆమె చూపులు ‘రణచండి’ మీద పడ్డాయి. ఆమె సునిశిత నేత్రాలు ‘రణచండి’ ఆపదలో ఇరుక్కుందని గుర్తించాయి.

ఒక్క సెకండ్ అయినా వృధా చెయ్యకుండా రాణా రాంకి సహాకరించాలనుకుంది వాణి. అనుకోవడమే తడవుగా మహాశక్తిని శత్రు విమానాల మీదికి ఉరికించింది. గతి తప్పిన ‘రణచండి’ని అంతం చేయకుండా విడిచిపెట్టకూడదనుకున్న శత్రువుల చూపుల్ని తన వైపుకు మళ్ళించుకుంది.

శత్రువిమానాలు రెండూ ‘మహాశక్తి’ని చూడగానే ‘రణచండి’ని మరచిపోయాయి. తమ తల మీద ఆడుతూన్న మహాశక్తి బారి నుంచి తప్పించుకుని, దాన్ని ఎదిరించి నిర్జించడానికి ఉద్యుక్తమయ్యాయి.

అయితే డాక్టర్ వాణి ఆ రెండు విమానాలు తన వైపు

తిరుగుతూండగానే గన్ చేతిలోకి తీసుకుంది. వాటిలో ఒక దానికి గురి పెట్టి కాల్చింది.

మరుక్షణంలో పెద్ద వెలుగు, భయంకరమైన ప్రేలుడు, మండుతూన్న విమానం భూమి మీద కూలిపోవడం-ఒకదాని తర్వాత ఒకటిగా వరుసగా జరిగిపోయాయి.

ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా వాణి, మిగిలి వున్న ఒక్క విమానం మీదా విరుచుకుపడింది.

వాణి నమ్ముకున్న మహాశక్తి శత్రు విమానంలో ఢీ కొడుతుందని కంగారు పడ్డాడు ప్రెసిడెంట్ గణేష్. అంతో కసితో "వాణీ డాక్టర్!" అని అరిచాడతను.

డాక్టర్ వాణి రమేష్ మాటలు వినే స్థితిలో లేదు. అతని కెలాంటి సమాధానం చెప్పకుండానే శత్రు విమానాన్ని చేరుకుంది.

ఒకదానొకటి గుద్దుకొని రెండు విమానాలు మండి బూడిదై పోతాయని అనుకుంటూండగా వాణి మహాశక్తిని అతి నేర్పుగా శత్రు విమానం తల మీదుగా తీసుకుపోయింది. తల్లక్రిందులవడానికి సిద్ధపడ్డ తన విమానాన్ని అదుపులో పెట్టుకుంటూ, అవకాశం దొరకడం తడవుగా శత్రువిమానం మీద గుళ్ళను గుప్పించింది.

శత్రువుకు ఎదురు కాల్పులు జరిపే అవకాశమే లేకపోయింది. పెట్రోల్ టాంక్ అంటుకోవడం, ఇంజన్ ప్రేలడం, విమానం మాడిపోతూ నేల మీద కూలిపోవడం క్షణాల మీద జరిగిపోయింది.

అంతటితో శత్రువుల పీడ వదిలిపోవడంతో, డాక్టర్ వాణి తన మహాశక్తిని ఆకాశంలోకి తీసుకుపోయి ఒకసారి చక్రం కొట్టించింది. ఆ సమయంలో రణచండి కోసం చుట్టూ

గాలించింది. కాని, ఆ విమానం ఉన్న జాడ ఎక్కడా కన బడలేదు.

వాణి ఆతృతకు అంతులేక పోయింది. సైంటిస్ట్ రమేష్ కి ఆత్రం ఎక్కువైంది.

ఇద్దరూ ఆందోళనగా భూమి నంతటినీ పరికించసాగారు. ఒకచోట నేలనుంచి మంటలు వస్తున్నాయి. ఆ మంటల్లో విమానం శిధిలాలు స్పష్టంగా కనబడుతున్నాయి. అది రెండవసారి వాణి కాల్చిన విమానం!

ఆ కాంతిలో రణచండి కనబడక పోవడంతో-క్షణాలు గడిచేకొద్దీ వాణి ధైర్యం సడలసాగింది. ఆమె వదనంలోని కళలు తొలగిపోతున్నాయి. కోపావేశం! సన్నగిలుతోంది. "రణచండి ఏమైంది? నాకు కనపడదేం?" అందామె అయో మయంగా.

సైంటిస్ట్ రమేష్ కు సమాధానం చెప్పే ధైర్యం లేక పోయింది. అతను మౌనం వహించి ఆకాశం చుట్టూ పరికించ సాగాడు.

వాణి ఆలోచనలు వస్తున్నా పరి పరి విధాల పోతు న్నాయి. కొద్ది క్షణాల ముందు కనబడ్డ రణచండి అంతలోనే ఏమైంది? శత్రువుల గుహాక్ గుర్భుకు గురై నేల మీద కూలి పోయిందా? వాణి గుండెలు దడదడ లాడాయి.

వెంటనే ఆమె సర్చ్ లైట్ వేసి ఆకాశాన్నంతటినీ గాలిం చింది. మైళ్ళకొద్దీ ప్రసరించే ఆ వెలుగులో 'రణచండి' ఎక్కడా కనబడలేదు. వాణి 'మహాశక్తి'ని ఒక్కసారి వేగం అతి తీవ్రంగా పెంచేసింది. సర్చ్ లైట్ వేసి ఆ పరిసర ప్రాంత మంతా అంగుళం-అంగుళం చొప్పున వెతికేసింది. రణచండి గాని, రాజారాం గాని ఎక్కడా కనబడలేదు.

పైలెట్ సీట్లో కూర్చున్న వాణి రెండు చేతులతో తల గట్టిగా పట్టుకుని వేదనతో ముందుకు వాలిపోయింది!

అదే సమయంలో "వాణీ డాక్టర్! అటు చూడండి. ఆ పొదల మధ్య కనబడుతూన్నది రణచండి కాదూ?" అన్నాడు రమేష్ ఉత్సాహంగా.

ఆ మాట వినగానే డాక్టర్ వాణి ముఖం వికసించింది. కళ్ళు తళతళ్లాడాయి. ఆశాపూరిత నయనాలతో ఆమె నలువైపులా తిలకిస్తూ "ఎక్కడ రమేష్? ఎక్కడ?" అంది—డగ్గుత్తికపడ్డ కంఠంతో.

రమేష్ వ్రేలితో ఒకవైపు చూపిస్తూ సెర్చ్‌లైట్‌ని అటు ఫోకస్ చేశాడు. లైట్ ఫోకస్‌లో—పొదల మధ్య పడున్న విమానం వాణి కళ్ళలో పడింది. ఆ విమానం ప్రక్కనే ముడతలుపడి ఉన్న పేరాషూట్ కూడా కనబడ్డంతో—వాణి సంతోషానికి అంతులేకపోయింది. "మిస్టర్ రమేష్' అది రణచండే! సందేహం లేదు. గత్యంతరం లేక గానూ దాన్ని పేరాషూట్ సహాయంతో నేలమీదకు దించి ఉంటారు. మన విమానాన్ని కూడా రణచండికి దగ్గరగా ఉన్న ఖాళీస్థలంలో దించేస్తున్నాను." అంటూనే ఆమె ఒక లివర్‌ని బాగా వెనక్కి లాగి పట్టుకుంది. అప్పటికే బాగా క్రిందుగా ఎగురుతూన్న విమానం హెలీకాప్టర్‌లా క్రిందకు జారిపోయి, నేలమీద నిలబడింది!

డాక్టర్ వాణి, సైంటిస్ట్ రమేష్ చురుగ్గా 'మహాశక్తి' లోంచి క్రిందికి దిగి, రణచండి ఉన్న వైపు పరుగెత్తారు. తొందరగా దాన్ని చేరుకుని లోపల చొరబడ్డారు. అయితే, అక్కడ కనబడ్డ దృశ్యం చూసి, ఇద్దరూ కొయ్యల్లా ప్రాణ్పడి పోయారు.

డిటెక్టివ్ రాజారాం విమానాన్ని కంట్రోల్ చేసే లివర్ల మీద అచేతనంగా పడి ఉన్నాడు! అతనికి కాస్త చేరువ లోనే క్రూరగూఢచారి సహితం ఆ స్థితిలోనే కనబడు తున్నాడు!!

సైంటిస్ట్ రమేష్ నెమ్మదిగా రాజారాంని సమీపించి, అతన్ని జాగ్రత్తగా భుజం మీద వేసుకున్నాడు. విమానం లోంచి క్రిందకుదింపి నేలమీద పరుండబెట్టాడు. ఈ లోపల డాక్టర్ వాణి ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌తో అక్కడ నిలబడింది. "మిస్టర్ రమేష్! రాజా గాయానికి కట్టు కడుతుంటాను. ఈలోపల నువ్వు గూఢచారిని కూడా కాళ్ళు చేతులు విరిచికట్టి ఇక్కడికి తెచ్చి పడేయ్." అంది.

సైంటిస్ట్ రమేష్ ఆదుర్దాపడి "రాజాగారు గాయపడ్డారా!" అన్నాడు.

"అయ్యో! గాయాన్నుంచి కారిన రక్తం ఆ ఒంటి నిండు కుంటేనే కనబడలేదు; ఇహ నే చెపితే ఏం తెలుస్తుందిలే- ముందు నువ్వెళ్ళి ఆ గూఢచారిని తీసుకురా!" అంది వాణి— రాజా ఒంటి మీదున్న షర్ట్‌ని తొలగించడానికి ప్రయత్నిస్తూ.

సైంటిస్ట్ రమేష్ ఇంకేమీ మాట్లాడలేదు. తన షర్టుమీది మరకల్ని చూసుకుంటూ రణచండిలో కాలుపెట్టాడు. గూఢచారిని—కాళ్లుచేతులు కలిపికట్టి—మోసుకువచ్చి రాజారాం ఉన్నచోటుకి కాస్త దూరంగా పడేశాడు.

అతని కోసం ఎదురు చూస్తున్న వాణి "మిస్టర్ రమేష్! ప్లీజ్ హెల్ప్‌మి!" అంది వేదనగా.

'ఇంతలోనే ఏమి జరిగింది' అన్న సందేహంతో "వాట్ ఈజ్ ది మేటర్, వాణీ డాక్టర్!" అంటూ రెండడుగుల్లో అక్కడ చేరుకున్నాడు.

"నథింగ్ మిస్టర్ రమేష్! రాజాను గాయపరచిన గుండు భుజంలోనే ఉండిపోయింది. ఎంత ప్రయత్నించినా బయటకు రావడం లేదు. ప్లీజ్ యూ ట్రై," అంది వాణి చెమ్మగిల్లిన కళ్ళను ఒత్తుకుంటూ.

డెంటిస్ట్ రమేష్ మౌనంగా వాణి చేతిలోని ఇన్‌స్ట్రుమెంట్‌ని అందుకున్నాడు. మొదటి ప్రయత్నంలోనే— రాజారాం భుజంలో చిక్కుకున్న గుండును బయటకు తీసేశాడు.

కాటన్‌తో గాయాన్ని మూస్తూ "థాంక్స్ మిస్టర్ రమేష్!" అంది వాణి—కృతజ్ఞతా భావం ఆమె గొంతులో ద్యోతకమైంది.

రమేష్ నవ్వకుండా ఉండలేక పోయాడు. "వాణీ డాక్టర్! రాజాబాబుమీద మీకున్న మమకారం వల్ల ఇన్‌స్ట్రుమెంట్‌ని శరీరానికి తాకించలేకపోయారు; ఎక్కడ ఆయన బాధపడతాడో అన్న ఆలోచనతో మీరే బాధకు గురయ్యారు. వేదనతో శరీరం ఒణికి పోతూంటే ఇన్‌స్ట్రుమెంటు ఉపయోగించడానికి వెనుకంజ వేశారు!!! లేకపోతే, వాణీ డాక్టర్! అపరేషన్స్‌లో అతినైపుణ్యాన్ని ప్రదర్శించే మీరు, రాజాబాబు భుజంలో ఇరుక్కున్న గుండు తీయ మని నన్నర్థించడంలో అర్థమేముంది! అలవాటు లేక పోయినా, మీమాట బలంతో గుండును తీయగలిగితే అందుకు థాంక్స్!" అన్నాడు ఒత్తి ఒత్తి పలుకుతూ.

రాజా భుజానికి బాండేజ్ కడుతున్న వాణి-రమేష్ అన్న మాటలకి తనలో తానే నవ్వుకుంది. నిజమే! రమేష్ అన్న మాటల్లో ఒక్కటీ అబద్ధం కాదు, అతిశయోక్తి లేదు! అయితే, రాజా గాయాన్ని చూడ్డంతోనే తనలోని సమర్థత

అన్నీ విశ్రాంతిం పొందాయి. తను ఏమీచేతగాని దానిలా, అబలగా నిలబడి పోయింది! రాజా మీదున్న మక్కువే తనకా శక్తిని తెచ్చింది. ఏమైనా తనంత దిగజారి పోవడం చిన్నతనంగానే ఫీలయింది! అయితే, రాజాని ఆ పరిస్థితిలో చూశాక తను చేయగలిగింది కూడా ఏమీ లేదనుకుని, తృప్తి పడింది. ఆలోచిస్తూనే కట్టు కట్టడం పూర్తి చేసింది.

తర్వాత రమేష్ ముఖంలోకి చూసి, "థాంక్స్, కంగ్రాచ్యులేషన్స్ రాజా చెప్తారు. ఆయనకు తొందరగా స్పృహ వచ్చేమార్గం చూడు." అంది.

ఆమె ఉద్దేశాన్ని అవగాహన చేసుకున్న రమేష్ విమానం లోంచి టార్చి తీసుకున్నాడు. ఆ రాతి ప్రదేశంలో నీళ్ళ వాగును వెతుక్కుంటూ బయలుదేరాడు; దగ్గరలోనే కనబడ్డ సెలయేరులో టవల్ ముంచి తీసుకొచ్చాడు.

రాజారాం తలను ఒడిలో ఉంచుకుని పవిటతో విసురు తున్న వాణి-రమేష్ చేతిలోని టవల్ అందుకుంది. దాన్ని నెమ్మదిగా రాజారాం ముఖం మీద వేసింది.

కాసేపటికి అతనిలో కదలిక ఏర్పడింది. "అబ్బా!" అని, దెబ్బ తగిలిన భాగాన్ని సవరించుకుంటూ, "నే నిప్పుడెక్క డున్నాను?" అన్నాడు.

ఆ మాటకు వెంటనే రమేష్ అందుకుని "వాణీ డాక్టర్ ఒడిలో ఉన్నారు రాజాబాబూ!" అన్నాడు ఛలోక్తిగా.

రాజారాం ఆ మాట వినగానే, ఒక్కసారిగా కళ్ళు తెరి చాడు. అంత బాధలోను కుతూహలంగా వాణి కళ్ళల్లోకి చూసి "వాణీ! నువ్వు నన్ను చేసుకున్నావా? నేనే నిన్ను చేసుకున్నానా?!" అన్నాడు నవ్వుతూ.

ఆ నవ్వులో జీవం లేకపోయినా పండువెన్నెల విరబూసి

నంత సంతోషపడింది వాణి. "ఎవరెన్నైనా చేసుకున్నా, ఇద్దరం ఒకచోట ఉన్నాం." అంది తృప్తిగా.

ఆ మాటలతో తనకు నిమిత్తం లేదన్నట్టు, రమేష్ చుట్టూ పరిశీలిస్తూ "రణచండి పెట్రోల్ టాంకులు చిల్లులు పడిపోయాయి. ప్రస్తుతం అది మనకు ఉపయోగించదు. 'మహాశక్తి' ఈ పొదల ప్రక్కనే మనకోసం ఎదురు చూస్తోంది. రండి, తొందరగా ఆ విమానంలో కూర్చుని సురక్షిత ప్రాంతానికి చేరుకుందాం!" అన్నాడు.

రాజారాం నీరసంగా నవ్వి, "మిస్టర్ రమేష్! మనం ఇక్కడనుంచి ఒక్క అడుగైనా కదపడానికి వీల్లేదు. నా విమానం మీద ఆక్రమణకు తలపడ్డ నాలుగు విమానాల్లోను రెండు నేల కూలాయి. నా అంచనా ప్రకారం - మిగిలిన రెండింటిని మీరు పడగొట్టినా, ఈ వార్త ఏదో విధంగా శత్రువుకు చేరకమానదు. ఆ క్షణాన్నుంచే మనకోసం గాలింపు ప్రారంభమై ఉంటుంది. గూఢచారి మాటలవల్ల - కేంద్రం ఇక్కడకు చేరువలోనే ఉంటుందని ఊహిస్తున్నాను. ఈ స్థితిలో మన విమానం గగనానికి లేస్తే మరుక్షణంలో కూలిపోవడం తథ్యం. అందుచేత, ఇక్కడే ఎక్కడో, తెల్లవారే వరకూ జాగరణ చేయడం మంచిది." అన్నాడు నిశ్చలంగా.

వాణి చుట్టూ పరికించింది. దగ్గరలోనే ఉన్న రాతి పలకలను చూసి "మనం ఆ ప్రాంతానికి చేరుకుంటే బాగుంటుంది. శత్రువు ఈ దరిదాపులకు వచ్చినా మనం కనబడకుండా ఉంటాం." అంది.

సైంటిస్ట్ రమేష్ రాజారాం అంగీకారం కోసం చూస్తుండగా, దూరంలో ఒక వైపున స్పాట్ లైట్ వెలిగినట్టయింది. అతను ఆందోళనగా "రాజాబాబూ!" అన్నాడు.

"ఆ వెలుతురు నేనూ చూశాను. శత్రువులు మనకోసమో, ఆ గూఢచారి కోసమో వెతుకుతున్నారనడంలో సందేహం లేదు. మనం తొందరగా ఈ స్థలం విడిచిపెట్టి, వాణి చెప్పిన ఆ చోటుకు చేరుకుందాం." అన్నాడు రాజారాం.

రమేష్ గూఢచారిని కూడా తనతో తీసుకుపోవాలన్న తలంపుతో అతనున్నవైపు రెండడుగులు వేశాడు.

కాని, రాజారాం అతన్ని వారించి. "గూఢచారిని ఇక్కడే వదిలేయ్. ఆ కాళ్ళు చేతులకు కట్టిన కట్లు కూడా తొలగించు." అంటూనే వాణి సహాయంతో లేచి నిలబడ్డాడు.

రమేష్ ఆ గూఢచారి కట్లను విప్పుతూండగా - వాణి రాజారాంని రాతి మెట్లవైపు నడిపించసాగింది.

తన పని పూర్తి చేసుకుని వాళ్ళను సమీపించిన రమేష్ సందేహంగా "రాజారాయూ! - శత్రువులు గూఢచారిని చూస్తే మనకు ప్రమాదం కాదూ!" అన్నాడు.

"ఎంత ప్రమాదమైనా మనం చేయగలిగిందంతే! శత్రువులు చూడ్డంకోసమే అతన్నక్కడే విడిచిపెడుతున్నాను. వాళ్ళు అతన్ని చూడ్డం అంటూ జరిగితే, అతనితోపాటు మహాశక్తిని కూడా తీసుకుపోతారు." అన్నాడు రాజారాం - ఆలోచనగా.

"రాజారాయూ!" అన్నాడు రమేష్ ఉద్రేకంగా.

"ఆవేశపడి చేసేదేమీ లేదు మిస్టర్ రమేష్! తొందరపడి కార్యాన్ని చెడగొట్టకండి" అంది డాక్టర్ వాణి హెచ్చరింపుగా.

కాసేపట్లో ముగ్గురూ రాతి పలకల వెనక్కి చేరుకున్నారు. మహాశక్తి, రణచండి, దాని పక్కనే పడివున్న గూఢచారి కనబడేలా కూర్చున్నారు.

క్రమంగా స్పాట్‌లైట్ల కాంతి దగ్గర కొచ్చాగింది. కాక్‌పిట్లో నలుగురు మనుషులు రణచండి ముందు ప్రత్యక్షమయ్యారు. నేల మీద పడున్న గూఢచారిని చూడగానే వాళ్ళలో ఒకడు ముందుకు ఒంగి అతని గుండెల్ని, నాడిని పరీక్షించి చూశాడు. మిగిలిన ముగ్గురిలో ఒకణ్ని ఉద్దేశించి "మిస్టర్ ఫైవ్ నాట్ టూ! ఈ టూ ఫైవ్‌ని భుజం మీద వేసుకో!" అన్నాడు. తర్వాత మరో మనిషిని చూస్తూ "త్రీ సిక్స్ వన్! ఈ విమానం మనకు ఉపయోగపడుతుందేమో చూడు." అన్నాడు రణచండిని చూపించి. త్రీ సిక్స్ వన్ విమానంలోకి వెళ్ళిన వెంటనే తిరిగి వచ్చేశాడు. "నో యూజ్, పెట్రోలు టాంకులు చిల్లులుపడి పోయాయి." అన్నాడు.

అంతలో చుట్టూ పరిశీలిస్తూ ముందుకు పోయిన నాల్గవ మనిషి "మిస్టర్ సెవెన్ ఫైవ్ ఎయిట్! ఇలా రండి. ఇక్కడింకో విమానం ఉంది." అన్నాడు మహాకాళి ముందు నిలబడి.

మిగిలిన ముగ్గురూ చురుగ్గా అక్కడికి చేరుకున్నారు. త్రీ సిక్స్ వన్ విమానంలోకి వెళ్ళొచ్చి "ఆల్ ఈజ్ ఓ. కే. మిస్టర్ టూ జీరో జీరో!" అన్నాడు.

"అయితే, ఇంకేం! అందరూ విమానంలోకి చేరుకోండి. తొందరగా వెళ్ళిపోదాం." అన్నాడు సెవెన్ ఫైవ్ ఎయిట్.

"అలా కాదు. మన టూ ఫైవ్‌తో వచ్చిన డిటెక్టివ్ కూడా ఇక్కడే ఎక్కడో ఉంటాడు. అతనో రెండు విమానాల్ని కూల్చేస్తే ఈ విమానంలో వచ్చిన వాళ్ళు మిగిలిన రెండింటినీ అంతం చేశారు. వాళ్ళందర్నీ వెదికి పట్టుకుని, రైఫిల్‌తో కాల్చెయ్యాలి. ఆ పని పూర్తయాక బయలుదేరి

వెళ్ళిపోదాం." అన్నాడు టూ జీరో జీరో.

"యూ ఆర్ రాంగ్! వాళ్ళను చంపమని మనతో చెప్ప లేదు. మనతో నే కాదు. మనతో పాటు సి. ఐ. డి. టూ ఫైవ్ ని, అతను తెచ్చిన విమానాన్ని పేల్చడానికి, పారాచూట్లలో దిగిన వాళ్ళలో ఎవరికీ అలాంటి సూచన అందలేదు." అన్నాడు త్రీ సిక్స్ టెన్.

"నిజమే! డెల్టా ఫోర్ గారూ! మనకు కావలసింది. సి. ఐ. డి. టూ ఫైవ్ ని, అతను తెచ్చిన విమానాన్ని మాత్రమే తెమ్మని ఆజ్ఞలు అందాయి. సి. ఐ. డి. టూ ఫైవ్ ని ఈ విమానంలో తీసుకుపోదాం. కాని అతను తెచ్చిన విమానం ఫ్లయింగ్ కండిషన్ లో లేదు కనుక, దాన్ని విడిచిపెట్టేద్దాం. తర్వాత అవసరమనుకుంటే మెకానిక్స్ ని పంపించి బాగు చేయిస్తారు, కేంద్రానికి తీసుకు వస్తారు." అన్నాడు ఫైవ్ నాట్ టు.

"హర్రీ అప్!" అన్నాడు సెవెన్ ఫైవ్ ఎయిట్.

వెంటనే గూఢచారి టూ ఫైవ్ ని లోపలకు చేర్చి, అందరూ విమానంలో కూర్చున్నారు.

డిటెక్టివ్ రాజారాం, డాక్టర్ వాణి, సైంటిస్ట్ రమేష్ రాళ్ళ చాటు నుంచి చూస్తూండగానే 'మహాశక్తి' లేచి పోయింది.

మహాశక్తి అతి వేగంతో ముందుకు పోతూంది. దూరంలో ఎత్తైన పర్వతం అగుపడుతూంది. ఆ పర్వతం కళ్ళబడ్డం తోటే పైలట్ స్థానంలో కూర్చున్న త్రీ సిక్స్ టెన్ వైర్ లెస్ సెట్ ఆన్ చేసి "హల్లో! సి. ఐ. ఎఫ్, సి. ఐ. ఎఫ్...

సీక్రెట్ బ్రాంచ్ త్రీ సిక్స్ వన్ స్పీకింగ్...సీక్రెట్ బ్రాంచ్ త్రీ సిక్స్ వన్ స్పీకింగ్!" అన్నాడు.

అవతల నుంచి ఎలాంటి సమాధానం రాలేదు.

అతను విరామం లేకుండా "సి. ఐ. ఎఫ్, సి. ఐ. ఎఫ్" అని పిలుస్తూనే ఉన్నాడు. అయినా, రెస్పాన్స్ అనేది లేకుండా పోయింది.

విమానం క్రమంగా ఆకాశాన్నంటుతూన్న ఆ పర్వతాన్ని సమీపిస్తోంది.

అప్పుడప్పుడు అడ్డొస్తూన్న మంచు తెరల్ని చీల్చుకుంటూ పోతూంది విమానం.

శిఖరాలు బాగా దగ్గరవుతున్నకొద్దీ విమానంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆందోళన అధికం కాసాగింది.

సమాధానం రాకపోవడానికి కారణం ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా ఊహించుకోసాగారు.

సెవెన్ ఫైవ్ రైట్ ముందుకు వచ్చి హెడ్ ఫోన్ తగిలించుకుని హెడ్ క్వార్టర్స్‌ని తనే పిలవడం మొదలు పెట్టాడు. ఎంత గొంతు చించుకున్నా అవతల నుంచి బదులు రాలేదు.

అప్పటికే పర్వతం చేరుకున్న విమానం దాని చుట్టూ చక్రాలు కొట్టడం మొదలు పెట్టింది.

ఎవరికి వారే ఆశగాను, ఆత్రుతగాను పర్వతం వైపు చూడసాగారు.

"ఆఖరుసారిగా ప్రయత్నించండి. ఈ సారి కూడా రెస్పాన్స్ లేకపోతే లాహోర్ వెళ్ళిపోదాం. ఆ తర్వాత ఏమి చెయ్యవలసింది అక్కడ ఆలోచించుకుందాం." అన్నాడు టూ జీరో జీరో.

అదే సమయంలో - అంతవరకూ తెలివితప్పి పడిఉన్న సి. ఎస్. బి. టూ ఫైవ్ నెమ్మదిగా కదలసాగాడు. క్రమంగా కళ్లు తెరిచి చుట్టూ పరికించాడు. తన ముందున్న నలుగురినీ గుర్తించాడు. రాచండితో ప్రయాణం చేస్తున్నట్టు భావించి "ఫ్రెండ్స్! ఈ విమానంలోకి మీరు ఎలా చేరుకున్నారు? మనం ఇప్పుడెక్కడున్నాం? అసలు ఏం జరిగింది? నాకేమీ తెలియడంలేదు!" అన్నాడు తల బలంగా విదలించుకుంటూ.

అందరూ ఆతనివైపు తిరిగారు. సెవెన్ ఫైవ్ రైట్ కలుగ జేసుకుని "మిస్టర్ టూ ఫైవ్! నువ్వు అపహరించుకు వచ్చిన విమానం నేలమీంచి లేస్తున్నప్పుడే డిటెక్టివ్ రాజారాం దాన్ని పట్టుకుని వ్రేలాడుతూ విమానంతోపాటు పైకి లేచి పోయారని కేంద్రానికి వార్త అందింది. అయితే, నువ్వు కోరిన ప్రకారం విమానాల్ని నీకు సహాయంగా పంపించిన తర్వాత - అంటే కాస్త ఆలస్యంగా ఆ వర్తమానం వచ్చింది. నీకు సహాయంగా పంపిన విమానాలకు ఆ విషయం తెలియ పరచారు. జాగ్రత్తగా ఉండమని హెచ్చరించారు. నీకు ఆ సంగతి ఎరుకపరచి, అవసరమైతే డిటెక్టివ్‌ని అంతం చెయ్య మని నీతో చెప్పడానికి మన చీఫ్ చాలాసేపు ప్రయత్నిం చారు. అయితే, నీ వైపునుంచి ఎలాంటి జవాబు రాలేదు. దానితో, నీ అధీనంలో ఉన్న విమానాన్ని తిరిగి డిటెక్టివ్ తన స్వాధీనం చేసుకున్నాడని భావించి దాన్ని కూల్చేయమని మన విమానాలకు ఆదేశించారు.

"కాని, దాన్ని కూల్చడానికి బదులు మన విమానాలే రెండు కూలిపోయాయి. అయితే, ఆ తర్వాత నువ్వు ఉన్న విమానం కూడా , అంటే నువ్వు అపహరించిన విమానం సహితం మన విమానాలు కురిపించిన గుళ్ళవర్షానికి గురైంది.

కాని, నేలమీద కూలిపోవడానికి సిద్ధపడ్డ ఆ విమానంలోంచి అంతలోనే ఒక పేరాషూట్ బయటకు వచ్చింది. దాని సహాయంతో అది గాలిలోనుబట్టి క్రిందికి దిగజారడం ప్రారంభించింది.

"మన విమానాల్లోంచి ఆవిషయాలన్నీ జాగ్రత్తగా తెలుసుకుంటూ - క్రిందికి దిగిపోతూన్న విమానం మన చేతుల్లోంచి యిహా తప్పించుకుపోలేదని సంతోషిస్తుండగా మరో శత్రు విమానం అకస్మాత్తుగా ప్రత్యక్షమై, మన విమానాలతో పోటుకు తలపడిన పైలెట్స్ నేలకూల్చారు. అయితే, ఆ విమానంలో ఎవరున్నది తెలియకపోయినా, డిటెక్టివ్ బృందంలోని వాళ్ళే ఉంటారన్న అభిప్రాయంతో మన రెండు విమానాల్ని హెచ్చరించి, మరికొన్ని విమానాల్ని వాటికి సహాయంగా పంపాలనుకున్నారు చీఫ్.

"కాని, మునుక్షణాన్నుంచే మన విమానాలనుంచి సంకేతాలు రావడం నిలచిపోయాయి. ఎన్నిసార్లు పిలిచినా సమాధానం లేకపోవడంతో అవి కూడా అంతమైపోయాయని నిశ్చయించుకుని, పోరాటం జరిగిన చోటుకు పేరాట్రూపర్లను తెచ్చి విడిచిపెట్టారు. వాళ్ళతోపాటు మేమూ వచ్చాం. పేరాట్రూపర్లలో ఎవరూ నువ్వు పడివున్న ప్రాంతానికి సమీపంలో దిగలేకపోయారు. గాలి వాలులో పర్వతశ్రేణిని దాటి ఇంకా అవతలకు వెళ్ళిపోయారు. వాళ్ళ పోకడను గమనించి, మేము పర్వతాలకు ఇవతలగా దిగాలన్న తలంపుతో అందుకు వీలుగా సాహసించి పిస్టల్స్ సహాయంతో మా పేరాషూట్లకు తూట్లు పెట్టడంవల్ల, గాలి ఒత్తిడిని తప్పించుకుని చురుగ్గా క్రిందికి దిగిపోయాం. చెట్లూ, పుట్టలూ తగులుకుంటూ తొందరగానే, నువ్వు ఉన్న ప్రాంతానికి

చేయబోతున్నాం. హెరాభూట్ ఉన్న విమానాన్ని, దాని ప్రక్కనే నేలమీద తెలివితప్పి పడున్న విమానాన్ని చూశాం. ఆ హెరాభూట్ ఉన్న విమానంలోనే మనవాళ్ళు, రాజారాం ప్రయాణం చేశారని దాన్ని చూడగానే తెలుసుకున్నాం. ఆ విమానాన్ని పరీక్షించి అది కదిలే స్థితిలో లేదని తెలుసుకున్నాం. అంతలోనే మనం యిప్పుడు ప్రయాణం చేస్తున్న ఈ విమానం కనబడింది. తెలివి తప్పి ఉన్న నన్ను ఇందులోకి చేర్చి కేంద్రానికి బయలుదేరాం. మనం ఇప్పుడు కేంద్రంలోనే ఉన్నాం. మరికొన్ని నిమిషాల్లో లాండ్ చేసుకుంటాం." అన్నాడు.

"ఇంతకూ, ఈ విమానంలో వచ్చినవాళ్ళూ, డిటెక్టివ్ రాజారాం ఏమయ్యారు?" మళ్ళీ టూ ఫైవ్ ప్రశ్నించాడు.

"రాజారాం-విమానం నేలమీదకు చేరగానే, మనం అతన్ని వెంటాడి బంధిస్తామన్న అనుమానంతో, తప్పించుకోడానికి ఎగిరి వెళ్ళిపోయాడు; నేలమీద పడ్డ విమానాన్ని గుర్తించి, అతన్ని కాపాడ్డంకోసం ఈ విమానంలో వాళ్ళు కూడా అక్కడకు చేరుకున్నారు. విమానంలో రాజారాం కనబడకపోయేసరికి, నన్ను చూసో చూడకో, అతన్ని వెతకడం ప్రారంభించారు; విమానాలున్న చోటుకి బాగా దూరమయ్యారు. లేకుంటే మనం ఈ విమానంలో బయలుదేరేటప్పుడయిన శబ్దానికి పరుగెత్తుకు రాకుండా ఉంటారా?" అన్నాడు టూ జీరో జీరో.

"ఏమైనా, వాళ్ళకోసం వెదికి, బంధించకపోవడం బాగా లేదు! ఆ విమానాన్ని విడిచిపెట్టి రావడం కూడా మంచిది కాదు."

"ఇప్పుడు మాత్రం మించిపోయిందేముంది? మనం విమానంలోంచి దిగడంతోనే, మెకానిక్స్‌ని పంపించి ఆ విమానాన్ని తెప్పించుకుందాం. ఇక డిటెక్టివ్ బృందం సంగ

తంటావా? వాళ్ళు మన పేరాట్రూపర్ల కళ్లలో పడకుండా ఎక్కడికీ పోలేరు." అన్నాడు దృఢంగా సెవెన్ ఫైవ్ ఎయిట్.

అప్పటివరకూ విమానాన్ని పర్వతం చుట్టూ చక్రాలు కొట్టిస్తూ, రహస్యాన్వేషణం కోసం ట్రై చేసిన ట్రిక్స్ వన్ ఆళ్ నాలించుకుని "ఏం చేద్దాం?" అన్నాడు - మిగిలిన వాళ్ళ నుద్దేశించి.

"ఏమి జరిగిందో అర్థం కావడం లేదు; ఎంత సేపిలా చక్రాలు కొడతాం!" అన్నాడు ఫైవ్ నాట్ టూ.

ఆ ఇద్దరి మాటలు విన్న సి. ఎస్. వి. టూ ఫైవ్ అసలు విషయాన్ని అవగాహన చేసుకుని "మన చీఫ్, వాయిస్ కంట్రోలర్ని ఆన్ చేసి ఉంటారు. పర్ఫెక్ట్ లైటెన్లో సిగ్నల్స్ యిచ్చి, మన రాకను తెలియచెయ్యండి." అన్నాడు.

"ఈ రాత్రి విమాన దాడి చెయ్యాలన్న ప్రణాళికే లేదు. అలాంటప్పుడు వాయిస్ కంట్రోలర్ని ఆన్ చెయ్యవలసిన అవసరమేముంది!" అన్నాడు సందేహంగా ఫైవ్ నాట్ టూ.

"అవసరం కనుకే అలా చేసి ఉంటారు. డిటెక్టివ్ రాజారాం మన ప్రక్కలో ఉన్నాడు. అతనికి సహాయంగా వచ్చినవాళ్ళు పూర్తి హంగులతో వచ్చి ఉంటారు. వాళ్ళ ఉనికిని మరుగుపరచడం కోసమో, లేకపోతే 'వాళ్ళ మీద నలు భారత్కి చేరకుండా చేయడం కోసమో మనవాళ్లు వాయిస్ కంట్రోలర్స్ ఆన్లో ఉంచి ఉంటారు." అన్నాడు టూ ఫైవ్.

"పది మైళ్ళు, ఇరవై మైళ్ళు, వంద మైళ్ళ దూరంలో ఉన్న వాళ్ళమీద వాయిస్ కంట్రోలర్ ఏమి పని చేస్తుంది!"

"హైపవర్ సప్లై చేస్తే వందల మైళ్లలో ఉన్న వైర్లెస్ సెట్లమీద సహితం దాని ప్రభావం పడుతుంది. ఆ రహస్యం మన చీఫే నాతో స్వయంగా చెప్పారు." అని, "ఇప్పటికే

ఆలస్యమైంది. మనల్ని శత్రువులనుకుని కాస్మిక్ రేసెస్ దాడి చేసే ముందే బయటపడిపోదాం. ఆలోచించకుండా వెర్బ్ లైట్ కనీ సిగ్నల్స్ ఇవ్వండి" అన్నాడు టూ ఫైవ్ హెన్రిక్సా.

శ్రీ విక్స్ కని లైట్ కని వ్యోమానికి ఫోకస్ చేశాడు. సిగ్నల్ ఇవ్వడానికి లైట్ వస్తూ [illegible] కనుబొమ్మలు [illegible] లోపల-పర్వత శిఖరం కన్న ఒక మెరుపు మెరిసింది! ఆ మెరుపులో కొన్ని వందల సూర్యుల తైర్య, దేహం [illegible] పోయింది! చిత్రంగా [illegible] ముందు ఒక్కసారిగా [illegible] పోయి నేల మీద పడి పోయింది!!! మెరిసిన పర్వతమునుండి [illegible] పైకి లేచిన [illegible] కాంతి కిరణం, సన్నగా [illegible] చక్రాలు కొడుతున్న విమానాన్ని తాకింది!!!! ఆ కిరణం తాకీ తాకడంతోనే విమానం ధగ్ధమయింది, బూడిదై నేల మీద రాలి పోయింది, దాని అస్తిత్వమే అంతరించి పోయింది!!!

మరుక్షణంలో పర్వతపాదాన్నుంచి ఓ ప్రబలమైన కాంతి పైకి లేచింది. ఆ కాంతితో పాటు ఆకాశంలోకి చేరిన విమానాలు కొన్నూరు నిప్పుగా ఎగిరి పోయాయి!!!'

సూపర్ టెలివిజన్ల ముందు కూర్చున్న ప్రధానం వాటి 'మహాశక్తి'తో బయలుదేరింది ముందలు-ఒక టెలివిజన్ స్క్రీన్ మీద ఆమెను, మరో టెలివిజన్ స్క్రీన్ మీద రాజారాంని తిలకిస్తూ ఉండిపోయారు. రాజారాం విమానాన్ని అపహరించుకు పోతున్న శత్రుగూఢచారి వాళ్ళ రహస్య కేంద్రంతో మాట్లాడిన మాటలు కూడా విన్నారు. ఆ తర్వాత రాజారాం ఆ గూఢచారిని గ్యాస్ ప్రయోగంతో తెలివి తప్పించి, 'రణచండి'ని తిరిగి స్వాధీనం చేసుకోవడం సహితం చూశారు. కాసేపట్లో శత్రువిమానాలు వచ్చాయి. పోరాటం సాగింది. రాజారాం చేతిలో రెండు విమానాలు

కూలాయి. ఇప్పటిన్న రాజారాంతో సహా, అతని విమానం కూడా నేల కూలింది.

ఆ దృశ్యాన్ని చూసిన ప్రమాణం కళ్లు ఎర్రబడ్డాయి. వీరి కళ్ళు చెమరుస్తున్నాయి. ఈ క్రోధంతో ఆయన లేచి నిలబడ బోయారు.

అంతలోనే కూలిపోతున్న రాజారాం విమానం మీద కెమేరా ఫోకస్ చేయబడుతుంది. దాని ప్రక్కనుంచి 'ఫ్లెమింగో' పేరున్న గ్రహాంతర విమానం ప్రవేశించింది. అది మానవ ప్రమాణం కన్నా ... గ్రహవుల టెలివిజన్ లోకి వచ్చాయి.

రాజారాం విమానం నేల మీదకు కూలిపోతున్న సమయంలోనే వాటి సరూపంగా మహాశక్తి అమిత వేగంతో ఆ ప్రదేశానికి చేరుకుంది. రాత్రి సమయమైనా వాటి మెషిన్ గన్ల ప్రేలుళ్ళకు గ్రహవిమానాల ఉనికి తెలుస్తుంది. కన్ను మూసి తెరిచేంతలో వాటిని గమనించింది. రంగుండిని కాపాడుకుంటూ వెళ్ళి దాన్ని చేరుకుంది. దెబ్బ తగిలిన రాజారాం భుజానికి కట్టు కట్టి అతన్ని నౌకలోకి తెచ్చింది. అంతలోనే ఆకాశంలో కనబడ్డ స్పాట్ లైట్ ఫోకస్ని గుర్తించి అందరూ గాబరా పడుతున్నారు.

శాస్త్రజ్ఞులు గ్రహవులు రంగుండిని చేరుకున్నారు. తెలివి తప్పి ఉన్న తమ గూఢచారిని తీసుకుని మహాశక్తిలో వెళ్ళి పోయారు.

అయితే, విమాన పోరాటం ప్రారంభమైంది లగాయతు, టెలివిజన్ స్క్రీన్ల మీద దృశ్యాలు కనబడ్డం తప్ప-మాటలు వినబడ్డం మానేశాయి. దానితో గ్రహవుల యంత్రం వైర్లెస్ సెట్లను పనిచేయనీయడం లేదని గుర్తించిన ప్రమాణం- దృశ్యాలనే దీక్షగా చూడ్డంతో నిమగ్నులయ్యారు; గ్రహవులు తీసుకుపోతున్న 'మహాశక్తి'ని స్క్రీన్లో అనుసరిం

చడం ప్రారంభించారు. ఆ విమానం అంతర్జాతీయ సరి హద్దుల్ని దాటిపోయి; టిబెట్‌కి చెందిన ఒక పర్వతాన్ని చేరుకోవడం, దాని మీద చక్రాలు కొట్టడం తిలకించారు. విమానంలో ఉన్నవాళ్లు సుఖాల్లో బ్రతుకుతూన్న అందో ళన పట్టి వాళ్ళకు చిక్కన్ని అందడం లేదని తెలుసుకు న్నారు. అక్కడే గ్రహాల రహస్య స్థావరం ఉంటుందన్న భావంతో, గ్రహమున్న పర్వతం, పైనున్న విమానం కూడా కనబడేలా టెలివిజన్‌ని ఎడ్జస్ట్ చేసి, విశాలంగా స్క్రీన్‌లోకి పంపించారు.

ఆయన టెలివిజన్ స్క్రీన్ ఎడ్జస్ట్ చేసిన కొన్ని క్షణా ల్లోనే పర్వతాగ్రం నుంచి పెద్ద వెలుతురు వచ్చింది. దానితో పాటు ఒక కొండ కొమ్ము పైకి లేచి, ఆకాశంలో చక్రాలు కొడుతూన్న విమానాన్ని తాకి, దాన్ని బూడిద చేసింది. అదే సమయంలో పర్వత సొరంగంలోంచి కొన్ని విమానాలు బయటకు వచ్చాయి.

ప్రభాకరం తొందరగా టెలివిజన్ స్క్రీన్ సవరించి, గాలిలో ఎగిరిపోతూన్న ఆ విమానాల్ని కొంత దూరం ఫాలో అయ్యారు. అవి తిన్నగా కాశ్మీరు వైపు పోతూండ డాన్ని గమనించి, వెంటనే రక్షణ మంత్రికి ఫోన్ చేశారు. ఆయన తను చెప్పే మాటలు వినడానికి సిద్ధంగా ఉన్నా రని గుర్తించి "శత్రు విమానాలు మన మీద దాడికి బయలు దేరాయి. వాటి లక్ష్యం ఏమిటో తెలియదు. కాని, ప్రస్తుతం ఆ విమానాలు కాశ్మీరు వైపు పరుగు తీస్తున్నాయి. మీరు వెంటనే అన్ని రాష్ట్రాలకు ఈ సమాచారాన్ని అందజేసి, మన రక్షణ దళాలన్నిటినీ ఎదురు దాడికి సిద్ధంగా వుండమని ఆదే శించండి. మన సరిహద్దుల్లో చొరబడ్డ శత్రు విమానాలన్ని టినీ తిరిగి పోనీయకుండా కాల్చివేయమని ఆజ్ఞాపించండి.

బహుశా శత్రువుల రహస్య దాడుల్లో ఇదే ఆఖరుదనుకుంటు న్నాను." అన్నారు డిటెక్టివ్ ప్రసూనం.

అవతల నుంచి రక్షణ మంత్రి కంఠం ఆశ్చర్యంగానూ, ఆందోళనగానూ వినిపించింది. "హల్లో ప్రసూనంగారూ! మీ రిక్రూటి కష్టాలు వచ్చాయి! ఎక్కడున్నారు!! శత్రువిమానా లొస్తున్నట్టు మీకెలా తెలుసుకున్నారు?!" అన్నాడాయన.

"ఈ రోజు సాయంత్రమే వచ్చాను. సైంటిస్ట్ రమేష్ లేబ రేటరీకి ఎగురుకుంటూ రమ్మా! ఎయిర్ మార్షల్ సింగ్ ని వెంటబెట్టు కుని తొందరగా రండి; విమానాల రాక ఎలా తెలుసుకు న్నానో మీకు తెలియజేస్తాను." అని, "మీరు వచ్చేలోపల ప్రైమినిస్టర్ గారికి కూడా ఫోన్ చేస్తాను." అన్నారు డిటె క్టివ్ ప్రసూనం.

"ఆల్ రైట్! మీ సూచనను పాటించి, బార్డర్లలో ఉన్న సైనికులకు, విమానాశ్రయాలకు ఇప్పుడే ఆదేశాలందే ఏర్పాటు చేస్తున్నాను. ఈ పని పూర్తికాగానే మీ దగ్గరకు వస్తు న్నాను." అన్నాడు రక్షణమంత్రి ఆత్రుతగా.

డిటెక్టివ్ ప్రసూనం అంతటితో కనెక్షన్ కట్ చేసి, టెలి విజన్ స్క్రీన్ లలోకి పరీక్షగా చూస్తూ-ప్రధానమంత్రికి రింగ్ చేయడంలో నిమగ్నులయ్యారు.

సైంటిస్ట్ రమేష్ లేబరేటరీలో డిటెక్టివ్ ప్రసూనం ఉన్న రూంలో ప్రధానమంత్రి, రక్షణమంత్రి, ఎయిర్ మార్షల్ సింగ్, వరుసగా వేసి ఉన్న కుర్చీల్లో కూర్చుని, ఎదురుగా ఉన్న రెండు టెలివిజన్ స్క్రీన్ లలోకి దీక్షగా చూస్తున్నారు. ప్రసూనం టెలివిజన్ ని ఆపరేట్ చేసి రకరకాల దృశ్యాలను స్క్రీన్ లమీదికి తీసుకొస్తూ-చివరకు ఒక స్క్రీన్ మీదికి రాజా, వాణీ, రమేష్ లను, మరో స్క్రీన్ మీదికి శత్రువుల రహస్య స్థావరమైన పర్వతాన్ని తీసుకొచ్చి ఉంచారు.

"ప్రమోదంగారూ! మన రాజా-రాణీలు స్క్రీన్‌లోకి ఎందుకొచ్చారు? ఇప్పుడెక్కడ ఉన్నారు?" అన్నారు ప్రధాన మంత్రి సాందోళనగా.

"మన దేశపు హద్దులకు అవతల, శత్రువుల అండర్ గ్రౌండ్ ఏరోడ్రోంకి దగ్గరగా, నిస్సహాయస్థితిలో ఉన్నారు." ప్రమోదం అతి శాంతంగా చెప్పాడు.

"శత్రువులు! అండర్ గ్రౌండ్ ఏరోడ్రోం!" రక్షణమంత్రి ఉద్రేకంగా అంటూ-సింగ్ వైపు చూశారు.

ఎయిర్ మార్షల్ సింగ్ 'అదెక్కడుంది' అన్నట్లు ప్రమోదం వైపు చూశాడు.

డిటెక్టివ్ ప్రమోదం ఏమీ మాట్లాడలేదు. మౌనం వహించి, రెండవ స్క్రీన్‌లో కనబడుతోన్న సర్వనాశాన్ని చేతితో చూపించాడు.

ప్రమోదం అలా చూపించే చూపించడంలోనే ఎయిర్ మార్షల్ సింగ్ ఆవేశంతో ఊగిపోయాడు. "ప్రమోదంగారూ! ఈ రహస్యాన్ని యింకొంచెం ముందుగానే వెల్లడిచేస్తే ఎంతో బాగుండేది. ఇప్పుడైనా మించిపోయిందిలేదు, అదెక్కడుందో చెప్పండి. ఈ నిముషంలోనే వెళ్ళి, దాన్ని నామరూపాలు లేకుండా చేస్తాను." అంటూ లేచి నిలబడ్డాడు.

డిటెక్టివ్ ప్రమోదం గంభీరంగా నవ్వుతూ అయన వైపు చూశారు. "మిస్టర్ సింగ్! మీరంతటివారే. కాని, అందుకు మన ప్రధానమంత్రి అంగీకారం కావాలి." అన్నాడు.

ప్రమోదం అన్నమాట విని ప్రధానమంత్రి, రక్షణమంత్రి మొహా మొహాలు చూసుకుని, తర్వాత ఇద్దరూ ఆయన ముఖంలోకి ఆశ్చర్యంగా చూశారు.

ప్రమోదం ప్రధానమంత్రిని ఉద్దేశించి "నేనన్న మాటలో ఆశ్చర్యానికి, అనుమానానికి చోటు లేదు. ఆ శత్రుస్థావరం వల్ల మనకెంత నష్టం కలుగుతున్నా, మీ అనుమతి లేనిదే దాని

మీద దెబ్బతీయడానికి గాని, అంతం చెయ్యడానికి గాని వీలు పడదు. దేశ సంరక్షణకు సంబంధించిన సర్వ బాధ్యతలు సైన్యానికి అప్పగించినా, శత్రువును ఎదిరించి పోరాడ్డానికి అవసరమైన సర్వాధికారాలు సేనాధిపతులకు సంక్రమింపజేసినా-క్రెమ్లిన్‌లో కనబడుతూన్న ఆ శత్రు స్థావరాన్ని అంతం చెయ్యడానికి మీ ఆర్డరు కావాలి. ఎందుచేతనంటే-అది టిబెట్ హద్దుల్లో ఉంది కనుక! మన ఆశ్రయంలో ఉన్న దలైలామా దేశంలో ఉంది కనుక!! దాని సత్వంలో మునుగుగా, దుర్భర జీవితాన్ని గడుపుతోన్న-ఏ ప్రజల కష్టాల్ని సమితి ముంగిటకు తెచ్చి, తగిన న్యాయం చేకూర్చమని మీరు కోరుతున్నారో-ఆ ప్రజల రాజ్యంలోనే ఆ స్థావరం ఉంది కనుక!!! -మీ అభిప్రాయం కావాలి. దేశప్రజల్ని అనేక కష్టాలకు గురి చేస్తున్నందుకు దాన్ని అంతం చెయ్యమంటారా? లేకుంటే బాధ్యతల హద్దుల్లో ఉంది కనుక దాని జోలికి పోవద్దంటారా?" అన్నారు-అతి నెమ్మదిగా.

ఆయన ఎంత నెమ్మదిగా చెప్పినా, తూచి తూచి అన్న ప్రతి మాటలోను బలమైన హెచ్చరిక-పొరపాటు నిర్ణయం చేస్తే దేశం పతనమైపోతుంది అన్న భావం - ప్రస్ఫుటంగా ద్యోతక మయ్యాయి.

ప్రమాదం అన్న మాటలు విని ప్రధానమంత్రి, రక్షణ మంత్రి, ఎయిర్ మార్షల్ సింగ్-ముగ్గురూ కాసేపు సందిగ్ధంలో పడ్డారు.

టిబెట్ ప్రజల్ని చిన్న తమ్ముళ్ళలా ఎంచి, వారి కష్టాలు తొలగించడానికి సమితిలో పోరాటం ప్రారంభింపజేశారు ప్రధానమంత్రి! 'తన ఆశ్రయం కోరిన దేశంలోకి, తన అండ చూసుకుని కొండంత ఆశ పెట్టుకున్న రాజ్యం హద్దుల్లోకి శత్రుభావంతో ఎలా చొరబడ్డం? అక్కడ బాంబులు వేస్తే ఇప్పటికే ఆకలితో మాడిపోతూన్న ప్రజల

గుండెల్లో చిచ్చు పెట్టినట్లవుతుంది. అలా చేయడం మానవత్వ మనిపించుకోదు. నిజమే...అయితే ఊళ్ళ మీద బాంబులు పడి, దేశ ప్రజలు కష్టాల పాలవుతూంటే, సహిస్తూ ఊరు కోవడం మాత్రం ఎలా సాధ్యమౌతుంది? దేశాన్ని కాపాడ్డం కోసం, ప్రజలకు సుఖ శాంతులు కల్పించడం కోసమే ప్రధా నిగా బాధ్యతను స్వీకరించాను. నా కర్తవ్యాన్ని నిర్వర్తిం చడంలో లోపం జరక్కూడదు. నా దేశం, ప్రజలు శాంతి సౌభాగ్యాలతో మనగలిగినప్పుడే ప్రపంచ శాంతి గురించి పాటు పడ్డానికి వీలు పడుతుంది. అవును-అంతే! ముందు నా ప్రజల్ని రక్షించుకోవాలి. అందుకోసం ఏమి చెయ్యడానికీ వెనుదీయనక్కర లేదు. టిబెట్ భారతదేశపు సానుభూతిని కోరుకుంటున్నా, భారతదేశంతో మైత్రికి చేతులు చాపు తున్నా-అది పరప్రభుత్వ అధికారంలో నలిగిపోతూంది. అందు చేతే శత్రువులు ఆ దేశపు మధ్యలో స్థావరం ఏర్పరచుకో గలిగారు. టిబెట్ ప్రజలకు స్వతంత్రమే ఉంటే, రహస్య స్థావరాన్ని అక్కడ నెలకొల్పడానికి గాని, అక్కడ నుండి భారతదేశం మీద దాడి చెయ్యడానికి గాని ఏమాత్రం అంగీక రించేవారు కారు. స్వతంత్రం లేని మిత్రదేశంలో శత్రువులు ఏర్పరచుకున్న స్థావరం మీద దాడి చెయ్యడం తప్పు కాదు.' అన్న స్థిర నిశ్చయానికి వచ్చారు ప్రధానమంత్రి.

ఆయన ఆలోచనా నిమగ్నులై ఉన్నప్పుడే రక్షణ మంత్రి కూడా మనస్సును తర్జన భర్జనలకు గురి చేసి, టిబెట్ మిత్ర దేశమైనా, అక్కడున్నది శత్రుస్థావరం గనుక దాన్ని నాశనం చెయ్యడంలో ఎలాంటి ఆక్షేపణా లేదని చివరకు నిర్ణయించుకున్నారు.

'దేశం ఏదైనా అక్కడున్నది శత్రుస్థావరం గనుక, అందు లోను ఆ స్థావరం వల్ల దేశానికి తీరని నష్టం కలుగుతూంది గనుక, దాన్ని అంతం చేయవలసిందే. దాని నామ రూపాలు

కనబడకుండా నాశనం చెయ్యవలసిందే! చేసి తీరాలి.' అను కున్నారు. ఎయిర్ మార్షల్ ప్రధాన మంత్రి సందేశం కోసం ఎదురు చూడసాగాడు.

ముగ్గురి ముఖాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వారి మనో భావాలను గురించి తృప్తి పడ్డాడు ప్రసాదం.

ప్రధానమంత్రి పైకి సంబరంగా కనబడకపోయినా "అక్కడి ప్రజలకు ఎలాంటి కష్టం కలగని విధంగా ఆ శత్రు కేంద్రాన్ని తొలగించండి." అన్నారు స్పష్టంగా.

రక్షణమంత్రి సంతోషానికి అంతు లేకపోయింది.

ఎయిర్ మార్షల్ సింగ్ ఉత్సాహంగా ఎగిరి గంతు వేశాడు.

డిటెక్టివ్ ప్రసాదం ప్రధానమంత్రి అంగీకారాన్ని తెల్పడంతోనే టెలివిజన్ ప్రక్కనే ఉన్న వరల్డ్ గోళని తీసి కుర్చీల ముందున్న టేబిల్ మీద పెట్టాడు. దానిలో శత్రువుల రహస్య స్థావరం ఉన్న పర్వత ప్రదేశాన్ని పాయింట్ చేసి చూపించి, "ఇటు లాహోర్ యుద్ధరంగంలోను, అటు కాశ్మీర్ లోకి దుండగుల్ని పంపించడంలోను ఈ రహస్య కేంద్రం పాకిస్తాన్ కి కన్నముకగా పని చేస్తూంది. అందుచేతే పురోగమిస్తున్న మన సైనికులు అప్పుడప్పుడు ఊహించని ఎదురు దాడుల్ని ఎదుర్కొనవలసొస్తూంది. కాశ్మీరులో కన్ను మూసి తెరచేంతలో పాకిస్థాన్ దుండగులు ప్రత్యక్షమవడానికి అవకాశం ఏర్పడుతూంది. ముందు దీన్ని అంతం చేసి, ఇలాంటివి ఇంకా ఎక్కడున్నాయో పరిశీలిద్దాం." అన్నారు ఎయిర్ మార్షల్ సింగుతో.

ప్రధానమంత్రి, రక్షణమంత్రి ఒకేసారిగా "మీరు బయలు దేరుతున్నారా?" అన్నారు ఆశ్చర్యంగా.

"ఏం, వెళ్ళకూడదా? భారత పౌరునిగా నాకా హక్కు లేదా?" ఎదురు ప్రశ్న వేశాడు ప్రసాదం. ఆ తర్వాత

"మాకు అనుమతిస్తే ఈ క్షణంలోనే బయలుదేరుతున్నాం." అన్నారు.

మంత్రులలో ఒక్కరూ ఏమీ మాట్లాడలేకపోయారు. ప్రధానమంత్రి శాంతంగా ప్రమోదాన్ని ఆలింగనం చేసుకొని "రండి. మిమ్మల్ని విమానాశ్రయానికి చేర్చి వీడ్కోలు చెబుతాను." అన్నారు.

"మీ అభిమానానికి నా కృతజ్ఞతలు. సైంటిస్ట్ రమేష్ ప్రజెంట్ చేసిన విమానం 'శత్రుసంహారిణి' నా కోసం ఎదురు చూస్తోంది. మిస్టర్ సింగ్, మీరు అందులోనే వెళదాం. అవసరమైన సాధనాలన్నీ ఆ విమానంలోంచే మన సైన్యానికి అందజేస్తాం." అని, "రండి. 'శత్రుసంహారిణి'ని చూపిస్తాను." అన్నారు.

సైంటిస్ట్ రమేష్ లేబొరేటరీ వెనక ఉన్న గార్డెన్‌లో 'శత్రుసంహారిణి' ప్రయాణానికి సిద్ధంగా వుంది.

ప్రధానమంత్రి, రక్షణమంత్రి వీడ్కోలు చెబుతూండగా డిటెక్టివ్ ప్రమోదం - సింగ్‌తో విమానంలో కూర్చున్నారు.

గ్నాట్ సైజు కంటె చిన్నదిగా ఉన్న ఆ విమానాన్ని చూసి మంత్రులిద్దరూ ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూండగా-అది హెలికాప్టర్‌లా పైకి లేచి ముందుకు పోవడం ప్రారంభించింది.

డిటెక్టివ్ ప్రమోదం నడుపుతున్న విమానం రాకెట్‌లా దూసుకు పోతూంటే, ఎయిర్ మార్షల్ సింగ్ కన్నార్పకుండా ప్రమోదాన్ని, ఇంజన్ని చూస్తూ ఉండిపోయాడు. నిమిష నిమిషానికి వందల మైళ్ళను అధిగమిస్తున్న ఆ విమానం [illegible] కోహాటు చేరుకుంది. దాన్ని నడపడంలో ప్రమోదం కనబరచే నేర్పుకు తల ఒంచి లోలోపల దాసోహం చేశాడు.

డిటెక్టివ్ ప్రధాన్ మార్షల్ సింగ్ మనసులోని భావా లను అవగతం చేసుకొని ముసిముసిగా నవ్వుకున్నారు. విమా నాన్ని మరికొంచెం వేగంగా పోనివ్వడం మొదలుపెట్టారు.

కాలం కదులుతూంది—

—సమయం గడుస్తూంది.

శత్రు సంహారిణి శ్రీనగర్ మీద ఎగురుతోంది!!!

డిటెక్టివ్ ప్రధాన్ వైర్ లెస్ ఉపయోగించడానికి ప్రయ త్నించకుండా, లైట్ సిగ్నల్ ఇచ్చి విమానాశ్రయంలో దిగుతామని సూచించారు. క్రిందనుంచి అంగీకారం తెల్పడం తోనే విమానాన్ని క్రిందకు దించి, సింగ్ను వెంటబెట్టుకుని ముందుగా, మిలిటరీ పైలెట్స్ ఉన్న వైపుకు దారితీశారు. అందర్నీ తనముందు కూర్చోబెట్టుకుని, శత్రువుల రహస్య స్థావరం ఉన్న పర్వతాన్ని మ్యాప్లో చూపించి, వెంటనే బయలుదేరి అక్కడకు చేరుకోమని చెప్పారు. వైర్ లెస్ సెట్లు పనిచేయడం లేదు కనుక, లైట్లతోనే సిగ్నల్సు చెయ్య మన్నారు. అయితే, ఆ పర్వతాన్ని సమీపించవద్దని, దానికి చాలా దూరంలోనే ఉండి, అంగుళంనుంచి బయటకి వచ్చే వాటినన్నిటినీ కనికరం చూపకుండా నాశనం చెయ్యమని ఆజ్ఞాపించారు. మార్షల్ సింగ్ ఆయన మాటల్ని బలపరుస్తూ, సైనికులకు వెంటనే బయలుదేరమని ఆదేశించారు.

పైలెట్స్ తక్షణమే విమానాలవైపు పరుగెడుతుండగా-డిటెక్టివ్-ప్రధాన్ మార్షల్ సింగ్తో శత్రుసంహారిణిలో కూర్చుని గాలిలోకి లేచిపోయారు. టిబెట్ హద్దుల వైపు సాగిపోతున్నారు. కొంతసేపయాక “మిస్టర్ సింగ్! శత్రువులు ఏ క్షణంలోనైనా మనమీద విరుచుకు పడవచ్చు. మెషిన్గన్ చేత్తో పట్టుకుని పోరాటానికి తయారుగా ఉండండి.” అన్నారు. మార్షల్ సింగ్ ఏదో అనబోతూండగా “ఎక్కడ మబ్బు తెర కనబడ్డా జాగ్రత్తపడండి. శబ్దం చెయ్యని

ఆ శత్రు విమానాలు కారు మబ్బుల్లా కమ్ముకుంటాయి."
అన్నారాయన మళ్ళీ.

మార్షల్ సింగ్ ఏమీ మాట్లాడలేదు. శత్రువు మీదున్న కక్షకళ్ళ, ఆవేశంతో ఒళ్ళు కదిలిపోతోండగా మెషీన్ గన్‌ని బలంగా అదిమి పట్టుకున్నాడు.

అయితే, డిటెక్టివ్ ప్రమోదం తన విమానాన్ని తిన్నగా శత్రువుల విమానాల కేంద్రం వైపుకు కాకుండా రాజా-వాణీ లున్న ప్రాంతానికి సూటిగా పోనిస్తున్నారు.

కాసేపట్లో శత్రు 'సంహారిణి' 'రణచండి' ఉన్న ప్రాంతానికి చేరుకుంది. డిటెక్టివ్ ప్రమోదం గమ్యాన్ని చేరుకున్నట్లు తెలుసుకుని సెర్చ్‌లైట్ వేసి ఆ ప్రదేశమంతా గాలించడం ప్రారంభించారు. పర్వతాలు, లోయలు, చెట్లు, గుట్టలు, సెలయేళ్ళు, వాగులు-ఎన్నెన్నో ఆ లైటు కాంతిలో కనబడుతోన్నాయి, తిరిగి చీకట్లో మరుగుపడిపోతున్నాయి.

అతి వేగంగా చుట్టూ తిరుగుతోన్న సెర్చ్‌లైట్ ఒక యాంగిల్‌లో నిలిచిపోయింది! దాని ఫోకస్ పడుతున్న స్థలంలో కొందరు మనుషులు గుమిగూడి ఉన్నారు. వాళ్ళ మధ్య రాజా, వాణీ, రమేష్‌లు నిలబడి ఉన్నారు.

ఎయిర్ మార్షల్ సింగ్ ఆ దృశ్యం చూడగానే అదిరి పడ్డాడు. "ప్రమోదంగారూ! మన రాజా, వాణీలు ఆపదలో ఉన్నారు." అన్నాడు ఆత్రుతగా.

"మిస్టర్ సింగ్! తొందరపడకండి. ఆ ప్రదేశానికి లోపై మెషీన్‌గన్‌ని సహితం ఉపయోగించకండి. పరిస్థితి చాలా సున్నితంగా కనబడుతుంది. మనం ఏమాత్రం పొరబాటు చేసినా ముగ్గురి ప్రాణాలు పోతాయి." అని, ఇంజన్ ప్రక్క నున్న పెట్టెలోంచి చిన్న బంతిలాంటి వస్తువును తీశారు.

ఆయన మార్షల్ సింగ్‌తో మాట్లాడుతుండగానే క్రింద నున్న వాళ్ళ చేతుల్లోని తుపాకులు పైకి లేచాయి, విమానానికి

గురి చేయబడి అన్నీ ఒకేసారి పేలాయి. అలా జరుగుతుందని ఊహించిన ప్రసాదం తన విమానాన్ని గుహాకుళ్ళకు అందనంత ఎత్తులోనే ఉంచాడు. గుహాలన్నీ విమానానికి గురి చేయబడ్డంతో సెర్చిలైట్‌ని ఆర్పేసి. కొన్ని ముక్కలు తరాచ్చిన వాళ్ళు లేక పోయారు. ఈసారి రైలు కొంతలో-గుంపు మధ్య రాజా, రాణీ. ? కనబడ్డం లేదు.

మార్షల్ వింగ్ కంగారుగా "ప్రసాదంగారూ! రాజా రాణీలు కనబడ్డం లేదు!" అన్నాడు.

ప్రసాదం తాను ఎలాంటి సమాధానం చెప్పకుండా, చేతిలో ఉన్న సంచిలాంటిదాన్ని సాగదీశాడు. గుంపు మధ్య పడిపోయి విడిపోయాయి.

మరుక్షణంలో — గాల నింపబడ్డ ఆ సంచుల్లో ఉబ్బుతూ విడిపోయింది. దానిలోంచి లేచిన పచ్చని పొగ అక్కడున్న వాళ్ళందరికీ నిద్ర తెప్పించి, గాలి లోపల నిండా చేసింది.

"ప్రసాదంగారూ! ఏమి జరిగింది?" అన్నాడు మార్షల్ వింగ్ ఆశ్చర్యంగా.

"జరిగిందేమిటో మాటాడుగా! ఇహ జరగబోయేది చూడండి." అన్నారు ప్రసాదం కిందికి చూస్తూ.

రాజారాం తన చుట్టూ ఉన్న వాళ్ళు గుహాయిలు పైకి తేవడంతో వాళ్ళ మధ్య నుంచి తప్పించుకోడానికి సిద్ధపడ్డాడు. సెర్చిలైట్ ఆరిపోవడంతోనే సమయాన్ని జార పెట్టకుండా రాణిని ఒక చేత్తోను, రమేష్‌ని మరో చేత్తోను పట్టుకొని పక్కనున్న రాతి మిట్టల చాటుకు తీసుకు పోయాడు. పైన ఎగురుతూన్నది రమేష్ తయారు చేసిన విమానమే అని, అందులో ప్రసాదంగారున్నారని చెప్పి, ఆ గుంపు మధ్య గ్యాస్ బాంబు పడుతుందని, దాని ప్రభావానికి గురి కాకుండా, ముక్కుకీ, నోటికీ గుడ్డ కట్టుకోమని ఇద్దర్నీ హెచ్చరించి తను కూడా అలా చేశాడు.

రాజారాం అన్న క్షణంలోనే గ్యాస్ బాంబు క్రింద పడింది. దానిలోంచి వచ్చిన గ్యాస్ [illegible] గుంపంతా చెదిరి తప్పిపోవడం నాకు రాజా నాయేలు రమేష్‌తో సహా బయటకు వచ్చారు. క్రిందపడిన్న వాళ్ళను సమీపించి ఒక్కొక్కళ్ళ చేతులు కలిపి కట్టడం మొదలు పెట్టారు.

ఎయిర్ మార్షల్ సింగ్ డిటెక్టివ్ బృందం కాండచేసిన చూసి ఆశ్చర్యపడుతుండగా ఉండలేకపోయాడు, "అందుకే మీలాగే ఉండాలి—!" అంటూ ఏదో అనబోయాడు.

కాని, ప్రమాదం లేదని మాటలు మధ్యలోనే అడ్డు తగిలి "ఎయిర్ మార్షల్ సదరి! మీతో పోటీకి వచ్చే వాళ్ళెవరూ ఉండరు." అన్నాడు [illegible]. అలా అంటూనే ఆయన విమానాన్ని నేల మీదకు దింపాడు.

"నాన్నగారూ" అంటూ వాణి, "మామయ్యా!" అంటూ రాజారాం ప్రమాదాన్ని సమీపించారు. రమేష్ ముందుగా విగ్రహసంపాదనిని చేసుకుని. దానిలోంచి అవసరమైన పరికరాల్ని తీసుకుని 'రాజా' పెట్రోల్ టాంకుకి పడ్డ చిల్లుల్ని కవర్ చేశాడు. తర్వాత విగ్రహసంపాదనిలోని పెట్రోల్ కొంత రంబండి టాంకీలో నింపాడు.

అది చూసి మార్షల్ సింగ్ సందేహంగా "మీరు నింపిన పెట్రోల్ ఎన్ని మైళ్ళు వస్తుంది?" అన్నాడు.

ఆ మాటకు సైంటిస్ట్ రమేష్ నవ్వి "ఈ విమానాలు-నిజం చెప్పాలంటే పెట్రోల్‌తో నడవ్వు. అణు శక్తితో నడిచే వీటికి కాస్త పెట్రోల్ సపోర్టు కావాలి, అంతే!" అని "కానీ డాక్టర్, నేను వచ్చిన మహాశక్తి శత్రువుల చేతుల్లో పడిపోయింది" అన్నాడు-ప్రమాదాన్ని ఉద్దేశించి.

"శత్రువుల చేతుల్లోనూ పడింది; కాలి, బూడిదై నేల మీదా పడింది! టెలివిజన్‌లో నేనంతా చూస్తూనే ఉన్నాను. అని ప్రమాదం అంతా వివరంగా చెప్పి, "తొందరగా నన్న

మన్నించండి." అంటూ రాజా వాణీలను హెచ్చరించి, మార్షల్ సింగుతో పాటు రమేష్‌ని కూడా తన విమానంలో ఎక్కించుకుని, అతి వేగంతో శత్రువుల రహస్య స్థావరానికి సూటిగా పోసాగారు.

కొద్దిక్షణాల్లో కి-రణం విమానాలు శత్రువుల సీక్రెట్ అండర్ గ్రౌండ్ ఏరోడ్రోంని చేరుకున్నాయి.

పైకి కనబడుతున్న పర్వతం కింద శత్రువు అన్ని రకాల వాళ్ళను కొంతలకి ఉంచుకున్నాడని, ఎక్కడెక్కడో లక్ష్యం వెదుకుతున్నారంటూ న గంటలకొలది పాకిస్తాన్ ఈ రహస్య ప్రదేశంలోకి ఎక్కువ సమయం గంటలుగా గస్తీలు చేస్తాం ని. శబ్దం చెయ్యని విమానాల్లో బిళ్ళను తీసుకు పోయి సక్కడే ఉన్న కొట్టల్ని అవతల్లో విడిచిపెట్టటం ఏమంత కష్టమైనపని కాదని, అంగుళం ఎంత అణుశక్తితో ఉన్నా కొట్టల్లో పైనకుల ఉచ్చు విప్పి ఈ గుండెలు ప్రింగర్ దగ్గర చేరగలుగుతున్నారని ఊహించి. రాజారాం ఉద్రేకాన్నంతా కోపాన్ని మెషిన్ గన్ చేతిలోకి తీసుకుని పర్వత శిఖరానికి గురి పెట్టి విరామం లేకుండా కాల్చాడు. గురితప్పని గుళ్ళన్నీ పర్వతాగ్రాన్ని తాకాయి.

అయితే, పర్వతం పైనుంచిగాని, లోపలనుంచిగాని ఎలాంటి ఎదురు కాల్పులు జరుగలేదు. కాని, రాజారాం విమానంలోని వైర్‌లెస్‌లో ఎవరో పిలుస్తున్న సూచనలు కనబడ్డాయి.

రాజారాం వెంటనే హెడ్‌ఫోన్ చెవులకు తగిలించుకుని వైర్‌లెస్ సెట్ ఆన్ చేశాడు. "వాణీ-రాజాల్లో ఎవరో మిషన్ గన్ పేల్చేదెవరు." అన్న మాటలు చెవులు చిల్లులు పడేంత గట్టిగా వినబడ్డాయి.

"వాణీ! ఏమిటీ వింత? మామయ్య వైర్‌లెస్ సెట్స్ పనిచేయడం లేదని, పనిచేయదని అన్నారు..." అన్నాడు రాజా రాం మెల్లిగా వాణి వినేటట్లు.

"మిస్టర్ రాజారాం! ప్రసూనంగారు చెప్పిన దాంట్లో నిజం లేకపోలేదు. ఇప్పటి నుంచీ ఎవరు పేర్చినా తెలుసు కోవాలన్న కుతూహలంతో యున్నట్లైతే వైర్‌లెస్ సెట్ల మీద కంట్రోల్ తో అరికించాను." అన్న మాటలు అతి గంభీరంగా వినిపించాయి.

రాజారాం ఉక్రోషంతో అన్నాడు. "తెలుసుకుని ఏమి చేస్తావు?" అన్నాడు నిగ్రహాన్ని కష్టం మీద చేస్తూ.

"ఏమి సౌకర్యంగా ఉన్నా అసలు తప్పు అక్కడ పడలేదు. మళ్ళీ ఇప్పుడున్న విమానం లాంటిదే ఇంతకు ముందొకటి వచ్చింది. మా కేంద్రం మీద ఆ ప్రాంతం గాలిస్తూ, స్పెక్ట్రల్ జెట్ లేని పరికరాలను ప్రయోగించాం. ప్రతిఫలంగా మా కాస్మిక్ రేడియేషన్ పాకెట్ నుండి, యూనిట్ తెలియని గాలి పోయింది. మా విమానాలను నాశనం చేసి; మళ్ళీ ఆ విమానంలో వచ్చేటట్టున్నారు. అందుకే ఆ పాకెట్ని సంగ్రహించాను."

"మరి ఇప్పుడైతే ఏం? నీ పేరు తెలుసుకోకూడదా?"

"కూడదనిదంటూ ఏమీ లేదు. నా రహస్య స్థావరాన్ని తెలుసుకున్న వాళ్ళెవరూ లేరు. ఒకవేళ తెలుసుకున్నా వాళ్ళు ప్రాణాలతో తిరిగిపోలేదు."

"మిస్టర్ ఎక్స్! నిజం చెప్పావు. మహాంతటి సమర్థుడివి. మాకు కుడి భుజాల్లాంటి సి. ఎస్. బి. టూ ఫైవ్ ని, ఫైవ్ నాట్ టూని, త్రీ సిక్స్ వన్ ని, టెన్ ఫైవ్ థౌజండ్ ని, టూ జీరో జీరో ని ఒక్కొక్కరిగా చంపుతున్నావు." ప్రసూనం గంభీరంగా అన్నాడు.

అవతలి వ్యక్తి ప్రసూనం గొంతును గుర్తించాడు "ప్రసూనంగారూ! నా పేరు ఎక్స్ కాదు." అన్నాడు.

"కాదని నాకూ తెలుసు. నీ అసలు పేరు చెప్పడానికి భయపడతావని నేనే నీకా పేరు పెట్టాను."

"బాగుంది. ఇంతకూ నా అనుచరుల పేర్లు మీకెలా తెలి సాయి? వాళ్ళు మీకు పట్టుబడ్డారా?"

"లేదు. నీ చేతుల్లో అంతమయ్యారు. మిస్టర్ ఎగ్స్! ఇంతకు ముందు నువ్వు కాస్మిక్ రేస్ ప్రయోగించి అంతం చేసిన విమానం మాత్రమే మాది. అందులో ఉన్న మను ష్యులు నీవాళ్ళే! వాళ్ళ పేర్లు నీకిప్పుడు చెప్పానుగా!"

"ప్రసాదంగారూ!" అవతల మనిషి కంఠం కర్కశంగా పలికింది. "వాళ్ళ పేర్లు మీకెలా తెలిశాయి?"

"వాళ్ళే చెప్పుకుంటుంటే విన్నాను...భారత దేశం మీద దెబ్బ తీయడానికి నువ్వు రహస్య ప్రాకారం నిర్మించు కున్నట్టు నీలాంటివాళ్ళ గుట్టు కనిపెట్టి, అట కట్టించడానికి నేనో టెలివిజన్ సెట్ - మాస్టర్ టెలివిజన్ సెట్టు-సంపా దించుకున్నాను. దానివల్లే నీ బండారం బయట పడింది. బయటకు వచ్చి నా సహాయం చెయ్యి. మా ప్రభుత్వం నిన్ను క్షమిస్తుంది." అన్నారు ప్రసాదం.

"ప్రసాదంగారూ! నీతి కోసం పోరు సల్పాలనుకుంటూనే అవినీతికి దాసుడ్నయ్యాను. డబ్బుకి అమ్ముడు పోయాను. స్వతంత్ర భావాల్ని చంపుకున్నాను. ధనాపేక్షతో దురా గతానికి తలపడ్డ నాలో అసలు వ్యక్తిత్వమనేదే లేకుండా పోయింది. మీకు సహాయం చెయ్యడానికి నేను సిద్ధపడను. మీ ప్రభుత్వాన్ని క్షమించమని కోరడంలో నాకు కొత్తగా కలిగే అవమానమేమీ లేదు.

"కాని, తిన్న డబ్బుకు కృతజ్ఞత చూపించుకోవాలి. నన్ను నమ్మి నాతోపాటు యిరుక్కున్న వాళ్ళ రక్షణ బాధ్యతలు నా మీద ఉన్నాయి. వాళ్ళకు నేను అన్యాయం చెయ్య లేను." అవతల మనిషి దృఢంగా అన్నాడు.

"అయితే, బలప్రయోగంతో కాని, ఈ సమస్య పరి ష్కారం కాదన్న మాట."

"ప్రసూనంగారూ! ఈ సమస్య ఇంతటితో తీరేది కాదు. ఆటంబాంబంతటి మహాయుధాన్ని ప్రయోగించినా మీరీ తంత్రానికెలాంటి నష్టం కలిగించలేరు."

"ఆ ధైర్యం నీకున్నప్పుడు మత్స్యరవతో చెప్పడానికి సంకోచిస్తావేం?" ఈసారి రాజారాం ఉన్నట్టుండి అడిగాడు.

"మిస్టర్ రాజారాం! అయితే వివరంగా వినండి. నేను భారతీయుణ్ణి. దేశవిభజన జరిగాక పాకిస్తాన్ వెళ్ళాను. ప్రఖ్యాత ప్రొఫెసర్ల వద్ద సైన్సు చదివాను. గొప్ప సైంటిస్టు నయ్యాను. పేరు అబ్దుల్ రహీం. నాకు ఉచితంగా విద్య చెప్పించి పరిపాలిత ప్రభుత్వం నన్ను భారత దేశం మీద దాడులు చెయ్యడానికి నియమించింది. కాని వ్యతిరేకిస్తే మా వంశాన్ని చిత్రహింసలకు గురి చేస్తామని హెచ్చరించింది. చేసేదిలేక అప్పటికింగ్రుకైన్న ఇంతకు సిద్ధపడ్డాను. నా ఆధిపత్యంలో - మా శబ్దం లేని విమానాలు ఎందరు అమాయకుల ప్రాణాలు తీస్తున్నాయో, ఎన్ని మంగళసూత్రాల్ని తెగగొట్టి గుట్టగా పోస్తున్నాయో నాకు తెలుసు! భారత దేశంలో హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు బౌద్ధులు, జైనులు - ఎన్నో మతాలవారు బ్రతుకుతున్నారు. అందరూ ఒక్కటై జీవిస్తున్నారు. ఆ అదృష్టం నాకు లేక పోయింది. విన్నారా మిస్టర్ రాజారాం! నాలాంటివాళ్ళు యింకా ఎంతోమంది వున్నారు. అందరి గతీ యింతే అయింది. కాశ్మీర్‌లో ప్రవేశిస్తున్న దుండగుల్లో ఎందరో గ్రాడ్యుయేట్లు వున్నారు. వాళ్ళందరూ అంగీకరించకపోతే కాల్చి చంపుతానంటున్నది ప్రభుత్వం. దుర్మార్గుని చేతుల్లో బలికావటంకంటే, సన్మార్గుల కాళ్ళ క్రింద పడి చావడం మేలన్న నిర్ణయానికి వచ్చారు చాలా మంది. వాళ్ళలో నేనొకణ్ణి. అందుకే మీతో యింతసేపు మాట్లాడాను." అన్నాడు.

డిటెక్టివ్ ప్రసూనం బరువుగా నిట్టూర్చారు. మిషిన్

గనని పర్యగానికి గురి చేస్తోన్న మార్షల్ సింగ్‌ని వారించి ఒక్కసారి కళ్ళు మూసుకున్నాడు. కానీళ్ళ ధారంగా ఉండిపోయాడు.

అంతలో కాశ్మీరులో బయలుదేరిన విమానాలు రెండు రాకెట్ బైరిగేడ్‌లో తెలిసి పడిపోయాయి. మరికొన్ని విమానాల్లో అవి ప్రధానం విమానాన్ని సమీపించాయి.

అదే సమయంలో-యుద్ధ పర్యవేక్షణాధ్యక్షుం నుంచి మాటలు బయటకు వినబడ్డాయి. "ప్రధానంగారూ! ఈ యుద్ధాన్నంచి నేను మీకు ప్రబల సందేశం. మిత్రులారా, మీ బృందాన్ని అంతిం కార్యదానికి అన్ని విధాలా ప్రయత్నిస్తాను. మీరు చూస్తున్నది సర్వతం కాదు; ఇక్కడ కోట! మీ గవాడులు, ఫిరంగులు, బాంబులు ఉన్నా ఏమీ చెయ్యలేవు. అంతకన్నా ఆయుధాల్లో - గాలిలో నిలుస్తున్నాయి. పూర్తిగా అత్యాధునికమైన ఇక్కడ కోటలో నేనున్నాను. ఎలాంటి ఆయుధాలు నన్ను జయించలేవు. నాలోని శాస్త్ర టెక్నిక్కు, చక్కని మార్గమే నేను ఎంచుకున్నాను. ఆలోచించండి. రాబోవు శాస్త్రం. ధర్మం జయిస్తుంది." అబ్దుల్ రహీం శాంతంగాను, గంభీరంగాను, హెచ్చరింపుగాను అన్నాడు.

రహీం అన్న మాటలకు డిటెక్టివ్ ప్రధానం శరీరం పులకరించింది. ఆయన భక్తి భావంతో తల ముందుకు ఒంచారు. నిమీలిత నేత్రుడై "భారత యుద్ధంలో కురు పక్షాన నిలిచిన భీష్మునికి నా జోహార్లు!" అన్నారు.

ప్రధానం ఎందుకలా అన్నారో అర్థం కాక మార్షల్ సింగ్ ఆశ్చర్యంగా చూస్తుండగా చెమ్మగిలిన కళ్ళను ఒత్తుకుంటూ, "మిస్టర్ సింగ్! పోరాటానికి సిద్ధపడండి!" అన్నారాయన.

ఆయన అలా అంటూన్నప్పుడు కనబడ్డ వేదన మార్షల్ సింగ్‌ని నిలువునా కంపింప చేసింది.

ఆ దినంలో 'ఇస్యద్దిన్' అని అబ్దుల్ రహీం తన్మయత్వంలో అన్న మాట అంటూ విన్నారు. గాలిలో ధ్వనించిన ఆ మాట తెరలు తెరలుగా ప్రతిధ్వనిస్తూ ప్రపంచం నలు మూలలా పాకిపోయింది. అంతటితో సైరెన్ పెట్లు పని చెయ్యకుండా నిలిచిపోయాయి.

ఆ తర్వాత పర్వత పాదంలో ఒక కోట మార్గం ఏర్పడింది. దానిలోంచి ఒకదాని తర్వాత ఒకటిగా గగనానికి లేచినాయి. విమానాలు భారత విమానాల మీద విరుచుకు పడ్డాయి. అందుకు తయారుగా వున్న భారత సైన్యం శత్రు విమానాలతో పోరుకు తలపడ్డారు.

నాటి దాడులు శత్రు విమానాల్ని పడగొట్టడంలో చూపే ప్రావీణ్యానికి మార్షల్ సింగ్ ప్రశంసించారు. ఆయన కూడా తన సామర్థ్యాన్ని మా దేశంలో ఏమీ లోపం చెయ్యలేదు. ఆయన చేతిలోని మిషన్ గన్ ప్రేలినప్పుడల్లా ఒక్కొక్క శత్రు విమానం కూలనలసింది.

ఆ సంకుల సమరంలో భారత విమానాలు నేల కొరుగుతున్నాయి; అంతకు రెండింతలు శత్రు విమానాలూ నాశనమవుతున్నాయి.

అయితే క్రమంగా భారత విమానాల సంఖ్య తగ్గిపోతోంది. కాని శత్రు విమానాలకు రెట్టింపు పర్వత పాదంలోంచి బయటకు వస్తున్నాయి. భారత విమానాల మీదకు విజృంభిస్తున్నాయి.

డిటెక్టివ్ ప్రకాశం పైలెట్ సీట్లో రంజిత్‌ని కూర్చోబెట్టి, ఆ యుద్ధంతో తనకేమీ సంబంధం లేనట్టు శత్రుస్థావరం వైపు ముఖం పెట్టి విమానాలు వెలువడి వస్తున్న మార్గాన్ని చూస్తూ ఉండిపోయారు.

మార్షల్ సింగ్ ఒక వైపు శత్రు విమానాల్ని కూలుస్తున్నా, మరోవైపు భారత విమానాల సంఖ్య తగ్గిపోతున్నందుకు ఆందో

కని చెందసాగారు. అంతలోనే, ఆయన దృష్టి వాచీ రాడా-
లున్న విమానంమీద పడింది. రాజా శత్రువిమానాన్ని వదున
పెట్టి వేల కూలుస్తుంటే డాక్టర్ వాచీ ఫ్లాగ్‌సిగ్నల్‌లో
భారతి యోధుల్ని ఉత్తేజపరుస్తూంది! మనుష్యులైన శత్రు
వులమన్న ఆమె మాటే కైర్య సాహసాలు మార్గశ్‌సింగ్‌ని
సహాయం ఉద్రేకపరచాయి. ఆ ఉత్సాహాన్నంతా ఆయన గట్టిం
చిన సెల్యూవలతో కనిపించిన శత్రు విమానాన్ని కూలపెట్టి
కాల్చియసాగారు.

సంఖ్యాబలాన్ని చూసుకుని శత్రుపక్షం గర్వంగా ఉంటే,
ఆత్మ బలాన్ని నమ్ముకుని భారతి యోధులు పోరాడసాగారు.

నిశ్చలంగా పర్యవేక్షిస్తూ పైపై చూస్తున్న ప్రమాణం
ఒక్కసారిగా లేచి నిలబడ్డారు. "రంజిత్! మన విమానాన్ని
వాచీ-రాజాల దగ్గరకు పోనియ్యి." అన్నారు.

మరుక్షణంలో రెండు విమానాలు ఒక్కచోటకు చేరాయి.
డాక్టర్ వాచీ భారతియోధుల సంకేతని మరోసారి పొచ్చ
రించి తన విమానం కుడిరెక్కను ప్రమాణం విమానపు ఎడమ
రెక్కమీదకు చేర్చింది; దగ్గరలో ఉన్న చిన్న బటన్
నొక్కింది. ఆమె అలా చేయగానే రెండు రెక్కలూ ఒక
టిగా అంటుకుపోయాయి. అతుక్కుపోయిన ఆ రెండు విమా
నాలు కన్నుమూసి తెరచేంతలో పైకి-ఇంకా పైకి అంతరిక్షం
లోకి లేచిపోయాయి.

ప్రమాణం సూచనమీద డిటెక్టివ్ రాజా 'రణచండి'నుంచి
రెక్కలమీదుగా 'శత్రు సంహారిణి'లో ప్రవేశించాడు.

డిటెక్టివ్ ప్రమాణం రాజారాంని బలంగా కౌగలించు
కున్నారు. పైకి ఉబుకుతూన్న నిట్టూర్పును లోలోపలే దిగ
మింగారు. "రాజా! రమేష్ సృష్టించిన యంత్రాల్ని ఉపయో
గించే సమయం వచ్చింది. అలా, శత్రు విమానాలు వెలుపలికి
వస్తూన్న మార్గాన్ని చూడు. రణచండిని అమిత వేగంతో ఆ

మార్గం ద్వారా పర్వతాంతర్భాగంలో ప్రవేశపెట్టాలి. విమానం లోపలకు చేరగానే దానిలో ఉన్న మేజర్ బాంబులన్నీ ఒక్కసారిగా పేలాలి. జాగ్రత్త! రణచండి పర్వత ద్వారంలో ప్రవేశిస్తూండగానే నువ్వు మైనర్ రాకెట్‌లో అంతరిక్షానికి చేరుకోవాలి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ఫలితం ఊహించలేనంత భయంకరంగా ఉంటుంది." అని, అతన్ని మరోసారి హృదయానికి హత్తుకొని విడిచిపెట్టారు.

రాజారాం ఏమీ బదులు చెప్పలేదు. చేతులు జోడించి నమస్కరించి ఉత్సాహంగా తన విమానంలోకి చేరిపోయాడు.

సైంటిస్ట్ గంభీర్, ఎయిర్ మార్షల్ సింగ్ ప్రయాణం రాజా రాంతో చెప్పిన మాటలు విని అదిరిపోయారు. మార్షల్ సింగ్ కేకలలో "ప్రణామంగాయా!" అని ఏదో అనబోతూంటే, మాట్లాడవద్దని ఆయన చేతితోనే సౌజ్ఞ చేసి నిశ్చలంగా రాజా రాంవైపు చూడసాగారు.

[illegible]! వేచియున్న రాజారాం ముద్దుగా ఒక పెట్టె తెరిచాడు. అందులో వున్న విడిభాగాల సన్నటి తీగాల మీద ఏదో చేశాడు. ప్లాస్టిక్ కవర్లా ఉన్న బేగ్‌ని దానికి తగిలించి, [illegible] దూరిపోగా వాటిని రహస్యంగా ముద్దు పెట్టుకున్నాడు. తర్వాత ఆమెను ఉద్దేశించి "నువ్వు మామయ్య గారి విమానంలోకి వెళ్ళిపో" అన్నాడు.

డాక్టర్ వాణి ఏమీ మాట్లాడలేదు, నిర్మలంగా రాజారాం కళ్ళలోకి చూస్తూ "మీరున్నచోటే నేనూ ఉంటాను. ఈ సమయంలో మనం వేరుపడ్డం ఏమిటి?" అంది దృఢంగా.

వాణి మాటల్లో ఉన్న మందలింపుకు రాజారాం నిరుత్తరు డయ్యాడు. ఆమె తన చేతిలో ఉన్న ఫ్లాగ్‌ని ఊపుతూ, తనూ రాజారాంతో వెడుతూన్నట్టు తెలియపరచి ప్రమాణం సమాధానం కోసం ఎదురు చూడకుండానే, ప్లాస్టిక్ కవర్ లాంటి ఆ బేగ్‌లోకి రాజారాంతోపాటు దూరిపోయింది!

కళ్ళనుంచి దిగజారుతోన్న ధారాప్రవాహాన్ని అరికట్టు కుంటూ డిటెక్టివ్ ప్రసాదం మార్షల్ సింగ్ కేసి చూశారు. “మన విమానాలన్నింటినీ దూరంగా తొలగిపొమ్మని ఆదేశించండి.” అన్నారు.

ఎయిర్ మార్షల్ సూచనల నందుకొన్న భారత విమానాలన్నీ రణక్షేత్రాన్ని విడిచి దూరంగా తొలగిపోయాయి.

ప్రసాదం విమానంతో ఉన్న జాయింటు తొలగించుకుని 'రణచండి' క్రాఫ్టు తొలగింది. ఆ సమయంలోనే దాని పైభాగం తెరుచుకుంటూండగా అది అమిత వేగంతో పర్వత పాదంలో ఉన్న మార్గానికి సూటిగా సాగిపోయింది. విమానాలు వెలుపలికి వస్తూన్నప్పుడు తెరుచుకుంటూ, అంతలోనే మూసి పడుతూన్న ఆ మార్గం 'రణచండి' ఆక్రాఫ్టు చేరుతూన్న సమయంలోనే తిరిగి తెరుచుకోవడం, కన్నుమూసి తెరిచేంతలో ఆ విమానం పర్వత అంతర్భాగంలోకి చొచ్చుకు పోవడం జరిగిపోయింది.

రాజా వాణీలున్న ఆ విమానం పర్వతంలోకి ప్రవేశిస్తూండగా తిలకించిన భారతజవానులు అప్రతిభులై చూస్తున్న సమయంలోనే పర్వతం లోపల ప్రేలుళ్ళు ప్రారంభమయ్యాయి. కొద్దికాలంలో ఆ పర్వతం ముక్కముక్కలై శత్రువుల రహస్య స్థావరం నామరూపాలు లేకుండా పోయింది!

ఎయిర్ మార్షల్ సింగ్ దుఃఖపూరిత కంఠంతో “ప్రసాదం గారూ! మన రాజా-వాణీలు—” అంటూండగా, “వారికేలాంటి అపదా కలుగలేదు. నిక్షేపంగా ఉన్నారు.”

అన్నాడు సైంటిస్టు రమేష్.

ఆ దృశ్యాన్ని చూడలేక అప్పటివరకూ కళ్ళు మూసుకుని కూర్చున్న డిటెక్టివ్ ప్రసాదం రమేష్ మాటలు వినగానే “కంగ్రాచ్యులేషన్స్ రమేష్! వాణీ రాజాలున్న స్పేసర్

రాకెట్‌ని వేసుకోండి." అని, "మిస్టర్ సింగ్! మన విజయ వార్త ప్రధానమంత్రికీ, ప్రజానీకానికీ తెలియపరచండి." అన్నారు సంతోషంగా.

మార్షల్ సింగ్ వైర్‌లెస్‌లో వార్తను అందిస్తుండగానే రజియా నడుపుతూన్న శత్రుసంహారిణి మైనర్ రాకెట్‌ని సమీపించింది. విమానం రాకను దూరాన్నుంచే గమనించిన రాజారాం వాణిని గట్టిగా కౌగిట్లో ఇముడ్చుకుని బలంగా ముద్దు పెట్టుకున్నాడు. వాణి పెదవులు తుడుచుకుంటూ "ఏమిటి రాజా! పిచ్చిపని!" అంది.

రాజారాం దూరంగా చూపించాడు. తమ పైకే వస్తూన్న విమానాన్ని గుర్తించి, వాణి సందేహంగా రాజారాం ముఖం లోకి చూసింది.

"అనుమానించకు-మన విమానమే." అన్నాడు రాజారాం నవ్వుతూ.

"నా అనుమానం అది కాదు; టాంకుల సమరంలో కన బడ్డ యువతిని గురించి..." వాణి కళ్ళు మిటకరిస్తూ అడిగింది.

"శౌర్య సాహసాల్లో మగాళ్ళకన్నా మించిపోయినా, నీలోని స్త్రీబుద్ధి మాత్రం పోయిందికాదు." నవ్వుతుంటూ "అట్టే ఆమె యువతికాదు; నీతో పోటీకి రాదు! ధర్మదేవత పంపిన విజయలక్ష్మి ఆమె! ధర్మబలంతోనే మనం శత్రువును తరిమికొట్టాం!" అన్నాడు రాజారాం-ఆమె బుగ్గ గిల్లుతూ.

"అయితే మీ మెడలో వేస్తాను లెండి, ఓ కరపుష్పమాల..." అంటూ వాణి తన రెండు చేతుల్నీ రాజారాం భుజాల మీదుగా వెనక్కి పోనిచ్చింది. కళ్ళలో కాంక్ష తొణికి అతన్ని తన ముందుకు లాక్కుంది.

—: శుభం :—

UDAY... B.
...UGU SERIES 5

శ్రీ భగవాన్ రచన....

నంబర్ హండ్రెడ్

నవల

[illegible] ...ంచాలి! అన్న విధంగా రాసిన కాగితాల [illegible] ...డక'...!" ఆ చివరి మాటలు ఆమె [illegible]

[illegible]

[illegible]

...ుండగా అతీతస్వయంగా ప్రభుత్వానికి ఎందుకు [illegible] లేదు? ఇంతకూ ఆ రహస్యం ఏమిటికి అప్పగించరాదు [illegible] కాగితాలు ఎక్కడున్నాయ్??'

' 'నెంబర్ సాంకేతిక్' అంటే?... ఇంటి నెంబరా? కారు నెంబరా? టెలిఫోన్ నెంబరా? ఎక్కడైనా గూఢచారి నెంబరా? లేక ఇతర [illegible]

అరగంట ఆలోచించినా కాబట్టి కూడా ప్రేరేపించింది. రవ్వకి [illegible] టెలిఫోన్ నంబర్ దగ్గరకు పరిగెత్తాడు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] తీసుకున్నాడు.

[illegible]లుగులో. ఆ కాగితం పరీక్షించాడు. [illegible]
వల్లె [illegible]న్నాయి. [illegible] పేర్లూ, చివరి పేర్లూ చింపి వెయ్య
బడ్డాయి. [illegible] పేర్లు [illegible]న్నాయి.

డి. జేకబ్ లార్డ్

కె. సోమసుందర[illegible]

ఎస్. కోటేశ్వరయ్య

వి. రమేష్ గుప్తా

టి. సుధాకర్

సర్పాన్ భృకుటి ముడిపడింది.

'మొదటి ఇద్దరు వ్యక్తులూ దేశంలోని లీడింగ్ పార్టీల నాయకులు. శాశ్వతంగానూ మరణించారు. ఆఖరి పేరు సైంటిస్ట్ సుధాకర్ దా? అంటే..?

'[illegible] లకి నాయకుల కేనా ఏదైనా ప్రమా[illegible] ??

సైన్ కనిపించకుండా చేసి[illegible]యి. పేరు ఎవరిది? ఆ వ్యక్తులందరూ నాశనం[illegible] యింకా కొంత మంది వున్నారా? శాశ్వ[illegible] [illegible] యివ్వడంలేదా? అయితే యీ పార్టీ నాయకుల మరణాలు పథకసిద్ధం కాదా? శాశ్వతంగా[illegible] [illegible]? ఇది భయంకర సైన్ కుట్ర[illegible]...'

సర్పాన్ [illegible] [illegible] [illegible]. నిమిషం సేపు అలాగే వుండి పోయాడు. ఇప్పటికి తేరుకున్నాడు. కర్తవ్యం గుర్తుకు వచ్చింది.

'ముందు పోలీసు రిపోర్టు యివ్వాలి.' అనుకున్నాడు. లేచి నిల్చున్నాడు. టెలిఫోన్ బూత్ నుండి ఫోన్ చెయ్యడం

[illegible] ప్లాట్‌ఫారం మీద [illegible] వెళ్ళిపోయాయి.

[illegible] అక్కడేవుంది అక్కడ [illegible] వచ్చాడు. మెయిన్ రోడ్డుమీద అర ఫర్లాంగుదూరంలో ఓ హోటల్ [illegible] ఉంది. వర్మన్ హో[illegible] అంగలు వేశాడు. రెండు నిముషాల్లో హోటల్ దగ్గరకు చేరుకున్నాడు.

టెలిఫోన్ చూడగానే మేనేజర్ హడావిడిగా లేచి ఎదురు వచ్చాడు.

"పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చెయ్యాలి..." అంటూ రిసీవర్ అందుకున్నాడు వర్మన్. నంబర్ డయల్ చేశాడు.

"హల్లో! [illegible] కంట్రోల్ రూం? డిటెక్టివ్ వర్మన్ స్పీకింగ్ [illegible]! [illegible] బకింగ్‌హాం పేట [illegible] ప్లాట్‌ఫారం [illegible] హత్య చేశారు. యస్! [illegible] వెంటనే రండి." అని రిసీవర్ [illegible] పెట్టాడు.

మేనేజర్ [illegible]

"థాంక్స్! మళ్ళీసారి కలుసుకుంటాను." అని, అతను [illegible] టేబిల్ మీద పడేసి బయటకు వచ్చాడు.

[illegible] మళ్ళీ వెనక్కి బయల్దేరాడు. బకింగ్‌హాం పేట [illegible] అతని కారు కనిపించింది. [illegible] తెలుసు[illegible]! ఆ తెలుగులో...

వర్మన్ ముందుకు పరుగెత్తాడు. కారు దగ్గరకు చేరి ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేశాడు. పక్కలో బాంబు ప్రేలినట్లు అదిరిపడ్డాడు.

ప్రాంతమందు బోర్లా పడివున్న సైంటిస్ట్ ... నీలంబడి టెలిఫోన్ బూత్‌లో అనింది వుంది. అతని కుడిచేతిలో రివాల్వర్! ఎడమచేతిలో ఒక అట్టముక్క!!

"ఖబడ్దార్!" అన్న హిందీ అక్షరాలు రక్తంతో అట్ట మీద మెరుస్తున్నాయ్!!!

2

"నా కోసం ఎవరైనా వచ్చారా?"

హోటల్ మేనేజర్ తల ఎత్తాడు. తన ముందు నిలుచున్న వ్యక్తివైపు పరీక్షగా చూశాడు.

"మీరు...?" అన్నట్లుగా అడిగాడు మేనేజర్! అతను నైట్ డ్యూటీ...

"రూం నెంబర్ హండ్రెడ్‌లో వుంటున్నాను." చెప్పాడతను.

హోటల్ మేనేజర్ రిజిస్టర్ బుక్ తెరిచాడు. గబగబా పేజీలు తిరగేశాడు.

"సారీ! మీకోసం ఎవ్వరూ రాలేదు." అన్నాడు.

"థాంక్స్! ఎవరైనా వస్తే రూంలో లేనని చెప్పండి! నాకు చాలా పని వుంది. డిస్టర్బ్ చేస్తారు."

"ఇంత రాత్రివేళప్పుడు అర్జెంటుగా?" అడిగాడు మేనేజర్.

"పనులకు రాత్రి పగలూ ఏమిటి? అలా చెప్పండి." అని అతను విసుగ్గా మెట్లవైపు నడిచాడు. రాత్రివేళల్లో లిఫ్ట్ పని చెయ్యదు.

టకటక బూట్ల శబ్దం చేస్తూ మెట్లు ఎక్కుతున్నాడు. మూడవ అంతస్తులో ఆగాడు.

'రూం. నెం. 21 టూ 120' అని రాయబడ్డ ఎనామిల్ ప్లేటు మిలమిలా మెరుస్తోంది.

[illegible] నిలబడి ఓసారి పరిశీలనగా చూశాడు.

అందరూ తమతమ గదుల్లో నిద్రపోతూన్నారు. ఎక్కడా అలికిడి లేదు. శబ్దం చెయ్యకుండా ఒక్కొక్క అడుగే వేసుకుంటూ [illegible]ంచుకు వెళ్లాడు.

అతని హృదయం [illegible], ఒకసారి అటూ ఇటూ [illegible], తాళం తీసి తలుపు [illegible]దాడు. ఫటుక్కున లోప [illegible] తొక్కి, తలుపులు మూశాడు. తలుపు పక్కన స్విచ్ నొక్కాడు.

లైటు వెలిగింది. ఆ గది తలుపు లోపల గడియ పెట్టి తలుపుకు అనుకుని నిలబడి గదంతా పరిశీలించాడు.

సాధారణమైన గది.. గోడవారగా మంచం... డ్రెస్సింగ్ టేబుల్ .. టేబుల్ మీద ఒక నోట్ బుక్...

గబగబా నోట్ బుక్ దగ్గరకు వెళ్ళాడు. జేబులో నుంచి ఏదో వస్తువు తీసి, దాంతో నోట్ బుక్ తెరిచాడు.

ఒక్కొక్క కాగితమే తిప్పి [illegible] అత్రంగా వెతికి చూశాడు. నోట్ బుక్ లోని వస్తువులన్నీ పరిశీలించాడు. ఫలితం కనిపించలేదు.

ఆశ్చర్యం [illegible] [illegible]. [illegible] తెరిచాడు. [illegible] నోట్ బుక్ మూతలకు కట్టబడిన క్లాత్ [illegible]. [illegible] మాత్రం దొరకలేదు.

'ఎక్కడ ఉంచింది?' [illegible] వెతికాడు. అద్దం [illegible] చూశాడు. కుర్చీ [illegible] చూశాడు. అబ్బా! కనిపించలేదు.

మంచం దగ్గరకు వచ్చాడు. [illegible]. దిళ్ళక్రింద పరుపుక్రింద వెతికాడు. [illegible]. [illegible] మరి చూశాడు. ఫలితం శూన్యం...

'ఏమైంది?' అనుకుంటూ బాత్‌రూంలోకి వెళ్ళాడు. క్షుణ్ణంగా వెతికాడు. అతనికి కావలసింది దొరకలేదు.

కోపంతో అతని భృకుటి ముడిపడింది. బాత్‌రూంలోంచి మెల్లగా బయటకు వచ్చాడు. సిగరెట్ వెలిగించుకుని, గది మధ్యగా నిలబడి ఆలోచించసాగాడు. అంతలో గది తలుపు మీద ఎవరో శబ్దం చేశారు...

ఉలిక్కిపడ్డాడు. సిగరెట్ నేలమీద పారేసి, బూటు కాలితో నలిపాడు. చాకు పుచ్చుకుని తలుపు దగ్గరకు నడిచాడు.

మళ్ళీ తలుపుమీద శబ్దం...

గోడవారగా నిలబడి చప్పుడు కాకుండా గడియ తీశాడు.

హఠాత్తుగా తలుపు తెరిచి చాకు ముందుకు విసిరాడు.

అదే సమయంలో......

"నాన్సెన్స్! వాట్ ఈజ్ దిస్?" ఆశ్చర్యంతో కళ్లు పెద్దవి చేస్తూ అడిగాడు ఇన్‌స్పెక్టర్ రాజమౌళి.

"సైంటిస్టు సుధాకర్ వద్ద ఏదో భయంకర రహస్యం వుంది. అది నాకు చెప్పడానికి ప్రయత్నిస్తూండగా హత్య చెయ్యబడ్డాడు."

"రహస్యమా?"

"అవును. అది ఎటువంటిదైనా దానికోసం యిదివరకే కొన్ని హత్యలు జరిగాయని ఊహిస్తున్నాను; మరికొన్ని జరగడానికి ఆస్కారం వుంది."

అదిరిపడ్డాడు రాజమౌళి. వింతగా నర్సన్ హాంలోకి

...మైంది మీ పని కానివ్వండి!" అన్నాడు నర్సన్.

ఫోటోగ్రాఫ్ లైట్ల వెలుగులో నిపుణులు పరీక్షలూ, శోధనలూ ప్రారంభించారు. శవం కన్నులోకి పొడుచుకుపోయిన పిడి బాకు జాగ్రత్తగా పైకితీసి, వేలిముద్రలు తీశారు. ఆ బాకును పరిశీలించి చూసి, ఆశ్చర్యపడ్డాడు రాజమూర్తి.

"నర్సన్ గారూ! ఈ బాకు...?" అన్నాడు విస్మయంగా.

నర్సన్ గబగబా ఇన్‌స్పెక్టర్ దగ్గరకు వెళ్ళి, హాండ్‌కర్చీఫ్‌తో ఆ బాకును అందుకుని పరీక్షగా చూశాడు.

మాయకం ప్రశ్నలో బాంబు పట్టుకు ఆశ్చర్యపడ్డాడు నర్సన్.

ఆ బాకు పిడిమీద చిన్న అక్షరాలతో నర్సన్ పేరు ఉంది.

"ఇదేం మా యింట్లోది! ఇక్కడికెలా వచ్చిందో?" ఆశ్చర్యంగా అన్నాడు నర్సన్.

"అదేం నేను చెప్పాలి నర్సన్ జీ!" వ్యంగ్యంగా అన్నాడు రాజమూర్తి.

అదే సమయంలో......

"హాండ్!.. అప్!!...ఇటు రండి!!" కేకలేశాడు సబ్ ఇన్స్పెక్టర్. అతను పిస్తోలు చూపిస్తూ ఎవర్నో పరీక్షగా చూస్తున్నాడు.

ఇన్‌స్పెక్టర్ హడావిడిగా అక్కడికి వెళ్ళాడు. నర్సన్ బాకు చేత్తో పట్టుకుని ఆలోచిస్తూ నిలుచుండిపోయాడు.

"మిస్టర్ నర్సన్! ప్లీజ్ కమిహియర్!!" రాజమూర్తి గొంతు గట్టిగా వినిపించింది. నర్సన్ వేగంగా అక్కడికి వెళ్ళాడు.

నర్సన్ ఒంగి చూస్తున్నాడు. ఎర్రని రంగులో వ్రాసిన మరుక్షణం కరెంట్ షాక్ తగిలినట్లు అదిరిపడ్డాడు నర్సన్. నేలమీద.....ప్రాణాలు వదిలేస్తూ, ఆఖరిసారిగా నాగుడు వ్రాసిన అసంపూర్తి వాక్యం—

“న...న్ను...చ...ం...పి...న్...న...ర్స...న్...” గోడలో గీకి రాసిన అక్షరాలు......

‘ఏమిటిది? ఎందుకిలా జరుగుతోంది?’ అనుకున్నాడు నర్సన్.

“యస్ సార్! నాగుడి చేతిముద్రలే గోడలో మట్టి యున్నయింది. అయితే యీ అక్షరాలు నావేనా.” సబ్-ఇన్‌స్పెక్టర్ మాటలు ఈలగా వినిపించాయి నర్సన్ చెవులకు.

“మిస్టర్ నర్సన్! నీ చేతిముద్రలు తీసుకోవాలి!!” గంభీరంగా అన్నాడు ఇన్‌స్పెక్టర్.

“ఇ...న్...స్పె...క్ట...ర్...” అస్పష్టంగా అన్నాడు నర్సన్.

“అనవసరం క్షమించండి సార్! లెట్ మీ డూ మై డ్యూటీ!” అన్నాడు ఇన్‌స్పెక్టర్ గాజరావు. డిటెక్టివ్ నర్సన్ మాట్లాడలేకపోయాడు. నిమిషాలలోనే నిపుణులొచ్చి అతని చేతిముద్రలు తీసుకున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రైంటిస్ట్ సుధాకర్ జేబులు వెతికాడు. ఒక సినిమా టిక్కెట్టుముక్క. ఒక గోల్డ్ ఫ్లేక్ సిగరెట్ పాకెట్, అగ్గిపెట్టె, హోటల్ రూం బిల్లు. ఇంకా ఏవేవో కాగితాలు, మనీపర్సు. సింగ్రపాండే గ్రీన్ మాత్రం ఉన్నాయి.

ఆ సినిమా టిక్కెట్ అలంకార్ థియేటర్‌దని తెలుసుకున్నాడు. దానిమీద సీరియల్ నెంబర్ ‘100’ కనిపించింది.

రిజిస్టరులో కనకాల రాసివుంది. 'నెంబర్ హండ్రెడ్!' హోటల్ కాపీని చదివాడు. రూం 'నెంబర్ హండ్రెడ్!!'

'అన్న హండ్రెడ్స్!' అనుకున్నాడు ఇన్‌స్పెక్టర్.

"మిస్టర్ సర్పన్! ఏం జరిగిందో ఒకసారి చెబుతారా?" ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్.

సర్పన్ తనకు టెలిఫోన్ వచ్చిన దగ్గర్నించి జరిగినదంతా చెప్పాడు.

"మీరు స్టేషన్‌కి వచ్చి, స్టేట్‌మెంట్ రాసివ్వండి! కాన్ఫరెన్సు మనిద్దరం మాట్లాడుకుంటే మాట మారిపోతుంది." శాంతగా అన్నాడు రాజశేఖర్.

"ఆల్‌రైట్! అలాగే వస్తాను." అన్నాడు సర్పన్.

"మీకు టెలిఫోన్ కాల్ ఎన్ని గంటలకు వచ్చిందో

"పది గంటల ప్రాంతంలో వచ్చింది. టైం సరిగా చూసుకోలేదు."

ఇన్‌స్పెక్టర్ తల వంకిస్తూ టెలిఫోన్ బూత్ వైపు కదిలాడు. అక్కడికి దగ్గర్లో ఉన్న టేక్సీ స్టాండు తీసుకోవడం, దానివల్ల టెక్ లో ఎక్కించడం జరిగింది.

ఇన్‌స్పెక్టర్ కాన్ఫరెన్సు టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో సంప్రదించాడు.

ఆ తర్వాత బుడబుడ తిరిగి వచ్చాడు. సర్పన్ కళ్లల్లోకి సూటిగా ఓసారి చూసి తల దించుకున్నాడు.

"మిస్టర్ సర్పన్! మీ టెలిఫోన్ కాల్‌కి ముందూ, వెనకా ఒకే నంబరుకి రెండు సార్లు ఫోన్ చెయ్యడం జరిగింది. ఆ టెలిఫోన్ నెంబరు సుప్రసిద్ధ న్యాయవాది రాజగోపాలరావుగారిది." అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"రాజమూర్తీ! ఇక్కడ కనిపించిన ఎవిడెన్సుల్ని నాకూ ఇందులో సంబంధం వున్నట్లుగా రూఢి అవుతుంది. కాని, నేనెటువంటివాడినో నీకు తెలుసు. ఆల్‌రైట్! వ్యక్తిగత విషయాలు వదిలేద్దాం! సైంటిస్ట్ సుధాకర్‌ని నేను హత్య చెయ్యవలసిన కారణం ఏమీ కనిపించదు. మనం ఒకసారి ఆయన హోటల్ రూంకి వెళ్ళి పరిశీలించి చూడటం చాలా అవసరం." అన్నాడు సర్పన్.

"వెళ్దాం! ఆలస్యం దేనికి!" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఇద్దరూ సర్పన్ కారులో బయల్దేరారు. పది నిముషాల్లో హోటల్ కాసినో ఆవరణలో కారు ఆపాడు సర్పన్.

మగతగా నిద్రపోతున్న మేనేజర్ టక టక బూట్ల శబ్దం విని ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు.

"రూం నెంబర్ హండ్రెడ్‌లో వున్న సైంటిస్ట్ సుధాకర్..." ఇన్‌స్పెక్టర్ మాటలు పూర్తి కాకుండానే మధ్యలో త్రుంచుతూ—

"అయ్యో! ఎవరో చంపేశారట." అని, ఆ తర్వాత ఇన్‌స్పెక్టర్ని చూసి, గాభరా పడ్డాడు మేనేజర్.

డిటెక్టివ్ సర్పన్, ఇన్‌స్పెక్టర్ రాజమూర్తి ముఖాలు చూసుకున్నారు.

'సైంటిస్ట్ సుధాకర్ హత్య చెయ్యబడ్డాడు. గదిలో ఎవరున్నారు??'

"ఆయన ఇక్కడికి వచ్చి ఎంతసేపయింది?" ఆసక్తిగా ప్రశ్నించాడు సర్పన్.

"అర్ధ గంట అవుతుంది, సార్!" చెప్పాడు మేనేజర్.

"ఇన్‌స్పెక్టర్! క్విక్!!" అన్నాడు సర్పన్ హడావిడిగా ముందుకు అడుగులు వేస్తూ. మేనేజర్ని అక్కడే వుండమని సంజ్ఞ చేసి, రాజమూర్తి సర్పన్‌ని అనుసరించాడు.

ఒకరి వెనుక ఒకరుగా వేగంగా మెట్లు ఎక్కారు. మూడవ అంతస్థులో రూం నెంబర్లు వెదుక్కుంటూ ముందుకు నడిచారు.

రూం నెంబర్ హండ్రెడ్! గది తలుపులు ఓరగా వేసి వున్నాయి. లోపల చీకటిగా వుంది. ఇద్దరూ తలుపులు తోసి గదిలో అడుగు పెట్టారు.

ఇన్స్పెక్టర్ రాజమౌళి వీపు మీద ఎవరో దెబ్బ వేసి బలంగా ముందుకు తోశారు. రాజమౌళి విసురుగా బోర్లా పడిపోయాడు.

“సర్వేశ్ గారూ!” అన్నాడు రాజమౌళి. అతని తల మీద బలంగా దెబ్బ పడింది.

“రాజమౌళీ!” అరిచాడు సర్వేశ్.

అదే సమయంలో ..

సర్వేశ్ తల మీద బలంగా దెబ్బ పడింది. కుప్పకూలి పోయాడు సర్వేశ్. కళ్ళు మైకం కమ్మాయి. తలంతా స్పృహ తప్పింది.

“హండ్రెడ్!” ఓ గొంతు గట్టిగా అరిచింది.

స్పృహ తప్పి పోతూండగా విన్నాడు సర్వేశ్.

'నెంబర్ హండ్రెడ్!' అనుకున్నాడు. మాట లోపలే వుండిపోయింది.

ఎవరో నడిచిపోతున్నారు.

ఏదో బర బరా యీడ్చుకెళ్తున్న చప్పుడు వినిపించింది...

4

చల్లటి నీరు కాళ్ళపైనా, చేతులపైనా తగిలింది.

నరాలు జివ్వుమని లాగినట్లయింది.

భారంగా కళ్ళు తెరిచాడు డిటెక్టివ్ సర్వేశ్. ఎటు చూసినా కళ్ళకు ఏమీ కన్పించలేదు. చీకటిగా వుంది...

'ఏం జరగబోతోంది?' అనుకున్నాడు సర్వేశ్. పైకప్పు నించో నీళ్ళ ధార పడుతోంది. మంచు కరిగి పోయింది. పరిస్థితి అర్థమైంది.

ఆయన కాళ్ళూ చేతులూ కట్టేసి, వెనక తాళ్ళతో కట్టేశారు. బాత్‌రూంలో షవరింగ్ టబ్‌లో బోర్లా పడేశారు. షవర్ ఆన్ చేశారు. నీళ్ళతో టబ్ నిండుతోంది. మరి కాస్సేపటిలో టబ్‌లో నీళ్ళు నిండిపోతాయి. ఆ నీళ్ళల్లో పూర్తిగా మునిగి ఊపిరాడక తన ప్రాణాలు పోతాయి. భయంకరమైన పరిస్థితి.

కలవరపడ్డాడు సర్వేశ్. ఏం చెయ్యడానికీ పాలుపోలేదు. అరవడానికీ, ఏం చెయ్యడానికీ వీలు లేకుండా నోటికి టేప్ అతికించారు.

సర్వేశ్ మెదడు పని చేయసాగింది. ప్రాణాలతో బయట పడే అవకాశం లేదు. కాళ్ళతో టబ్‌ని తన్నిపెట్టి బయట పడ దానికి ప్రయత్నిస్తుండగా కాళ్ళూ చేతులూ దగ్గరకు కలిపి మరీ కట్టేశారు.

'ఎలా తప్పించుకోవాలి? ప్రాణాలతో బయట పడటానికి మార్గం ఏమిటి?' ఆలోచిస్తున్నాడు సర్వేశ్. క్షణ క్షణానికీ టబ్‌లో నీటి మట్టం పెరుగుతోంది.

ముందు గదిలో ఎవరో ప్రవేశించినట్లు అడుగుల చప్పుడయింది. ఎవరో కంగారుగా మాట్లాడుతున్నారు. సర్వేశ్ ముఖం వికసించింది.

ముందు గదిలో హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు కాని, ఎవ్వరూ బాత్ రూం వైపు రావడం లేదు. తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు సర్వేశ్. మరి కాస్సేపట్లో ఇన్‌స్పెక్టర్ గారి స్వరం ఖంగున మ్రోగింది.

"యస్ సార్! సర్వన్ గారికి ఈ హత్యతో ఏదో సంబంధం వుండి వుంటుంది. నన్ను ఆయనే గాయపరిచారని అనుకోవాల్సి వస్తోంది. ఆయన అంతర్ధానం కూడా ఆ విష యాన్ని బలపరుస్తోంది." అంటున్నాడు రాజమూర్తి.

'రాజమూర్తి! నేను మాయం కాలేదు. ప్రాణాలతో చెల గాటం ఆడుతున్నాను' అనుకున్నాడు సర్వన్.

"యస్ సార్! సర్వన్ ఎక్కడ కనిపించినా కస్టడీలోకి తీసుకోవలసిందని అన్ని స్టేషన్లకూ చెబుతాను. పెట్రోల్ కార్స్ కి హెచ్చరిక చేస్తాను." మళ్ళీ అంటున్నాడు రాజ మూర్తి.

సర్వన్ కి కోపం ముంచుకొచ్చింది. తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోలేని అసహాయ స్థితిలో వున్నాడు తను.

'రాజమూర్తి! నువ్వొకసారి యిక్కడికి రా! అప్పుడు యదార్థం తెలుస్తుంది.' కసిగా అనుకున్నాడు సర్వన్. అప్ప టికే సగం దాకా నీళ్ళలో మునిగిపోయాడాయన.

"ఓ. కే. సార్! ఎంత త్వరగా సర్వన్ జాడలు తెలుసు కుంటే అంత మంచిది. కేసంతా ఆయన మీదే ఆధారపడి వుంది." అంటున్నాడు రాజమూర్తి.

'రా...జ...మూ...ర్తి...' అనుకున్నాడు సర్వన్. కట్లు తెంచుకోవాలని గింజుకున్నాడు. సాధ్యం కాలేదు. పాంట్ జేబుల్లోకి నీళ్ళుపోయి సిగరెట్ పాకెట్ తడిసింది. సిగరెట్లు చివరికి పాచి పాచిగా తయారయ్యాయి. ఆ సిగరెట్ల పాచి నీళ్ళల్లో తేలి సర్వన్ మొహం చుట్టూ అసహ్యంగా తిరుగు తోంది.

"ఆల్ రైట్! ఈ గదికి సీలు వేసి వుంచుతాను, సార్!

రేపు పరిశీలించవచ్చు. ముందు నర్సన్ విషయం తెలుసుకోవడం ముఖ్యం." అంటున్నాడు రాజమౌళి గట్టిగా.

ఎవరో ఏదో సమాధానం చెప్పారు. నీళ్ళు తన శరీరం మీద నుంచి టబ్‌లోకి పడుతూండడంవల్ల శబ్దం కావడం లేదు. అదే గచ్చుమీద అయితే, శబ్దం అయ్యేది. తన దుర దృష్టాన్ని నిందించుకున్నాడు నర్సన్.

గదిలోంచి బయటకు వెళ్తున్న అడుగుల చప్పుడయింది... తలుపులు గట్టిగా వేసిన శబ్దం వినిపించింది.

'అయిపోయింది! ఆఖరి ఆశ అడుగారి పోయింది!! తను ప్రాణాలు విడవడం తథ్యం!!!' అనుకున్నాడు నర్సన్.

నీళ్ళల్లో గొంతు మునిగిపోయింది. గడ్డం దాటి పెదిమలు అందుకోబోతోంది నీటిమట్టం.

"నర్సన్ గారు ఇలా ఎందుకు ప్రవర్తించారో ఊహించలేకపోతున్నాను సార్!"

బాధగా అన్నాడు ఇన్‌స్పెక్టర్ రాజమౌళి మెట్లుదిగుతూ. ఆతని తలమీద కట్టుకట్టి వుంది. రక్తంతో తడిసి వుంది.

"ఎవరు ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో గ్రహించడం కష్టం." అన్నారు కమీషనర్ విష్ణుకుమార్ గంభీరంగా. లోలోపల ఆయన చాలా బాధ పడుతోన్నారు.

హోటల్ మేనేజర్ ఎవరితోనో ఫోనులో మాట్లాడుతున్నాడు.

ఇన్‌స్పెక్టర్ రాజమౌళి ఆఖరిమెట్టుమీద నుంచి కాలు క్రిందపెట్టగానే—"ఇన్‌స్పెక్టర్! మిమ్మల్ని ఎవరో పిలుస్తున్నారు." అన్నాడు మేనేజర్.

రాజమూర్తి కౌంటర్ వైపు అడుగులు వేశాడు. రిసీవర్ అందుకున్నాడు.

"హల్లోవ్! ఇన్‌స్పెక్టర్ రాజమూర్తి స్పీకింగ్!" అన్నాడు.

"మిస్టర్ రాజమూర్తీ! డిటెక్టివ్ నర్సన్ జాడ తెల్సుకోవాలని వుందా?" అవతలి వ్యక్తి గంభీరంగా ప్రశ్నించాడు.

"మీరెవరు? నర్సన్ ఇప్పుడెక్కడున్నారు?"

"మీ ప్రఖ్యాత డిటెక్టివ్ నర్సన్ రూంనెంబర్ హండ్రెడ్ బాత్‌రూంలో చావుబ్రతుకుల మధ్య సతమతమవుతున్నాడు."

"అఁ..." ఇన్‌స్పెక్టర్ చేతిలోని రిసీవర్ జారిపడింది. గిర్రున వెనక్కి తిరిగి మెట్లవైపు పరుగెత్తుతూ "సార్! నర్సన్‌గారు అపాయంలో వున్నారు." అని అరిచాడు రాజమూర్తి.

కమీషనర్ తల గిర్రున తిరిగినంత పనయింది. ఆయన కూడా హడావిడిగా మెట్లవైపు పరుగెత్తాడు. హోటల్ మేనేజర్ తన సీట్లోంచి లేచి, వారిని అనుసరించాడు.

అందరూ రూంనెంబర్ హండ్రెడ్‌లో జొరబడ్డారు. కంగారుగా బాత్‌రూంలో ప్రవేశించారు. అక్కడ...

ప్రఖ్యాత డిటెక్టివ్ నర్సన్ బేతింగ్ టబ్‌లో నీళ్ళల్లో మునిగిపోయి ఉక్కిరి బిక్కిరవుతున్నాడు. ఆయన శ్వాసకు నీటి బుడగలు తేలుతున్నాయ్.

"నర్సన్‌జీ..." ఆవేదనగా అరిచాడు రాజమూర్తి. రెండు చేతులూ టబ్‌లో దూర్చి, నర్సన్ శరీరాన్ని గట్టిగా పట్టుకుని పైకి లాగాడు. అప్పటికే నర్సన్ తేలకళ్ళు వేశాడు. శ్వాస భారంగా ఆడుతోంది.

అందరూ చేతులమీద నర్సన్‌ని బాత్‌రూంలోంచి బయ

టకు తీసుకువచ్చారు. కోటూ పాంటూ విప్పేశారు. కట్లూ ఊడదీశారు.

కమీషనర్ ఒంగి కూర్చుని ప్రథమ చికిత్స ప్రారంభించారు.

"నర్సన్ జీ! నేను పాపిని! ఉద్యోగధర్మంలో మిమ్మల్ని అనుమానించి, ఆ సంధ్యలో ఆలోచించానుగానీ, మీరు కూడా ఆపదల పాలయ్యారని ఊహించలేకపోయాను. మీ హృదయం తెలిసికూడా పశువులా ప్రవర్తించాను. నా పాపానికి నిష్కృతిలేదు! ఏ అధికారీ నన్ను శిక్షించలేడు! నేను ద్రోహిని! నర్సన్! నేను మిత్రద్రోహిని!" ఏడుస్తున్నాడు రాజమౌళి. తన అవివేకానికి కుమిలిపోతున్నాడు. కానీ, భగవంతుడి చిత్తాన్ని ఆపగలడా??

హోటల్ మేనేజర్ హడావిడిగా డాక్టర్ కి ఫోన్ చేశాడు. అయిదు నిమిషాల్లో డాక్టర్ ఆ గదిలో ప్రవేశించాడు.

"కమాన్ డాక్టర్! ఎంత ప్రయత్నించినా స్పృహ రావడం లేదు. త్వరగా చికిత్స ప్రారంభించండి!" అన్నారు కమీషనర్ ఆదుర్దాగా.

డాక్టర్ క్రింద కూర్చున్నాడు. నర్సన్ ని పరీక్షించాడు. ముక్కుల్లోంచీ, కళ్ళల్లోంచీ, చెవుల్లోంచీ నెత్తురు లోపలికి వెళ్ళాయి. ఆ ద్వారాలు పూడుకు పోయాయి.

స్టెతస్కోప్ తో, గుండెలూ, వీపూ పరీక్షించాడు. నాలుక బయటకు లాగి చూశాడు. ముక్కు దగ్గర వేలు పెట్టి చూశాడు. శ్వాస ఆడడం లేదు. గాభరాగా నాడి పరీక్షించాడు డాక్టర్. షాక్ తిన్నట్టు అదిరిపడ్డాడు.

"సారీ సర్! అయాం వెరీ సారీ!" పూడుకు పోయిన గొంతుకతో అన్నాడు డాక్టర్. ఆయన చేతిలో నర్సన్

చెయ్యి భారంగా క్రిందకు జారిపోయింది. కమీషనర్ విష్ణు కుమార్ ముఖం నల్లబడింది.

"నర్సన్ జీ......" దిక్కులు పిక్కటిల్లేలా ఘోషించాడు రాజమౌళి.

5

ఢిల్లీనించి స్పెషల్ ప్లేన్ గన్నవరం ఎయిరోడ్రోమ్‌లో ఆగింది.

ఉదయం అయిదు గంటలయింది. కమీషనర్ విష్ణు కుమార్ ప్రభృతులు విమానం దగ్గరకు పరుగెత్తారు.

డోర్ తెరుచుకుంది.

ముందు బాడీగార్డ్‌లా యూనిఫాంలో వున్న ఒక అధికారి వెలుపలకు వచ్చాడు. అతని వెనుక...

ప్రఖ్యాత డిటెక్టివ్ శ్రీ నర్సన్ గారి అసిస్టెంట్-బహిప్రాణం కృపాల్ జేవురించిన ముఖంతో బయటకు వచ్చాడు. అతని కళ్ళు యెర్రగా జ్యోతుల్లా మండుతున్నాయ్. బుగ్గల మీద కన్నీటి ధారలు చారలు కట్టాయ్. అతని వెనక...

కన్నీరు కారుస్తూ డిటెక్టివ్ శ్రీ నర్సన్ సహోదరి సునీత...ఆమె వెనుక...డిటెక్టివ్ రాయ్...

కమీషనర్ ముందుకు పరుగెత్తి, కృపాల్‌ని కౌగలించుకున్నారు.

"కృపాల్! నర్సన్ గారు..." కమీషనర్ గొంతులోంచి మాటలు పెగిలిరాలేదు.

"ఊఁ..." కృపాల్ స్వరం పిడుగులా పలికింది. ఆగకుండా ముందుకు నడిచాడు. డిటెక్టివ్ రాయ్ కంపిత హృదయంతో భారంగా నడిచాడు. తడబడుతున్న అడుగులతో ముందుకు కదిలింది సునీత.

"సర్వన్ గారి శవాన్ని చూడాలి." ఖంగున మ్రోగింది కృపాల్ స్వరం. అతని మొహంలో ఏ భావం గోచరించడం లేదు.

కమీషనర్ తల వూపారు. సునీతను ఇంటికి తీసుకువెళ్ళి దింపి రమ్మని రాయ్‌తో చెప్పి. మరో కారులో కూర్చు న్నారు కమీషనర్ - కృపాల్ పక్కన.

"సర్వన్ గార్ని చూడాలి." అంది సునీత ఏడుస్తూ.

"ఇప్పుడు కాదు, చెల్లాయ్! ఇంటికి తీసుకువచ్చాక చూద్దువుగాని! ముందు వదినగార్ని ఓదార్చాలి!" అన్నాడు రాయ్-దుఃఖాన్ని బలవంతాన ఆపుకుంటూ.

"ఏమని ఓదార్చను? ఏ మొహం పెట్టుకుని?" అంటూ ఏడుస్తున్న సునీతను బలవంతంగా కారులో ఎక్కించాడు రాయ్.

కళ్ళు తుడుచుకుంటూ కారులో కూర్చున్నాడు రాయ్. వరుసగా నాలుగు కార్లూ బయల్దేరాయ్.

"ఊఁ! ఇంతమందీ వుండి సర్వన్ గార్ని బలి తీసుకున్నా రన్నమాట!" పిడుగులా పలికింది కృపాల్ స్వరం. అతని రక్తం ఉడుకెత్తుతోంది. అతి కష్టంమీద ఉద్రేకాన్ని అదుపులో ఉంచుకుంటున్నాడు.

"కృపాల్! ఉయ్ ఆర్ వెరీ సారీ! మేం ఏం చెయ్యడానికీ వీలు లేకపోయింది. సమయం మించిపోయింది." అన్నారు కమీషనర్ బాధగా, మొహం పక్కకు తిప్పుకొని.

"ఆయన ప్రాణాలు హరించిన పాపాత్ము డెవరు?"

"ఎవరని చెప్పమంటావ్? భయంకరమైన కుట్ర జరిగింది."

"కుట్ర! ఆ కుట్రను భగ్నం చేస్తాను! సర్వన్ గార్ని ఆహుతి తీసుకున్న ఆ ద్రోహుల్ని పట్టి పల్లారుస్తాను!! వాళ్ళ

రక్తం కళ్ళ చూస్తాను!!!" ఉద్రేకంగా అరిచాడు కృపాల్. మొహంలో నరాలు ఉవ్వెత్తున పొంగాయ్. కొద్ది రోజుల క్రితం జెట్ ఫైటర్స్ కేసులో గాయపడిన కృపాల్ - కాశిం ఖాన్ చేతుల్లో చిక్కి వెంట్రుకవాసిలో తప్పించుకున్న కృపాల్ - యింకా తేరుకోలేదు. కొన్ని గంటలక్రితం వరకూ ఢిల్లీలో చికిత్స పొందుతూన్నాడు. ఇంతలోనే ఈ సంఘటన...

"రాస్కెల్! నా కన్ను కప్పలేవ్!" కోపంతో హుంకరించాడు కృపాల్.

కమీషనర్ విష్ణుకుమార్ అదిరిపడ్డాడు. అప్పటికే కృపాల్ కబంధ హస్తాలు డ్రైవర్ మెడ చుట్టూ బిగుసుకున్నాయి. డ్రైవర్ బ్రేక్ వేసి కారు ఆపి, కృపాల్ చేతులు విడిపించుకోవాలని పెనుగులాడసాగాడు...

అయితే అసలే ఆవేశంతో ఉడికిపోతూన్న కృపాల్ బలముందు అతని శక్తి పని చెయ్యలేదు. నిమిషంలో కళ్ళు తేలేసి స్పృహ తప్పాడు.

పిడికిలి బిగించి, అతని మెడమీద బలంగా గుద్దాడు కృపాల్. అతను బంతిలా ఎగిరి కార్లోంచి రోడ్డు మీద పడ్డాడు.

కృపాల్ బయటకు దూకాడు. అతని ముందు నిలబడి, కాలితో అతని గడ్డమీద తన్నాడు.

"కమీషనర్! ఈ ద్రోహిని బంధించండి! వీడు కూడా శత్రువుల గూఢచారి!" అరిచాడు కృపాల్.

తలమీద పిడుగు పడినట్లయింది కమీషనర్‌కి. 'తన కారు డ్రైవరు గూఢచారా?' ఒంగి అతని మొహంలోకి పరీక్షగా చూశాడాయన. అతను తన కారు డ్రైవర్ కాదు! అలా మారువేషం వేసుకున్న మరొకవ్యక్తి!!

వెనుక కారు ఆగింది. ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్సు పరుగెత్తుకు వచ్చారు.

"ఇన్‌స్పెక్టర్! ఇతన్ని కస్టడీలోకి తీసుకోండి! నా కారు డ్రైవర్ ఎక్కడున్నాడో వాకబు చెయ్యండి!" ఆదేశించారు కమీషనర్.

స్పృహతప్పిన ఆతన్ని పోలీసులు వెనుక కారులో ఎక్కించారు. కృపాల్ ఈసారి డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. స్పీడ్ లిమిట్సు అధిగమించి కారు అతి వేగంగా ముందుకు పరుగెత్తింది...

హోటల్ కాసినో ముందు గుంపులు గుంపులుగా చేరారు జనం! ఇంకా పూర్తిగా తెల్లవారకపోయినా, డిటెక్టివ్ సర్సన్ హత్యా ఉదంతం ఆబాల గోపాలాన్ని కదలించి వేసింది. అందరూ వాడిపోయిన మొహాలతో సర్సన్‌గారి శవాన్ని చివరిసారిగా చూడాలని కాచుకుని ఉన్నారు...

లోపలికి ఎవర్నీ వెళ్ళనివ్వకుండా మిలిటరీ పోలీసులు కాపలా కాస్తున్నారు. పోలీస్ డిపార్ట్‌మెంటులోని అధికారులందరూ అక్కడే వున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజమాలి ఒక మూల కూర్చుని, కుమిలి కుమిలి ఏడుస్తూన్నాడు. అతనిప్పుడు పిచ్చివాడిలా తయారయ్యాడు. తన ఆప్తి తెలివే సర్సన్ చావుకు కారణమైందని కుళ్ళిపోతూన్నాడు.

జనసందోహాన్ని తొలగించుకుంటూ రెండు కార్లు వేగంగా హోటల్ కాసినో ఆవరణలో ప్రవేశించాయి. అందరూ హడావిడిగా కార్ల దగ్గరకు పరుగెత్తుకొచ్చారు.

ముందు కారులోంచి డిటెక్టివ్ కృపాల్ క్రిందికి దిగాడు. అతన్ని అనుసరిస్తూ క్రిందికి దిగారు కమీషనర్!

"మిస్టర్ కృపాల్! ఉయ్ ఆర్ వెరీ వెరీ సారీ!" అన్నాడు డి. యస్. పి. పరామర్శిస్తూ.

"ఊc! ఇంతమంది వుండి నర్సన్ గారి మరణాన్ని ఆపలేక పోయారన్నమాట!" గంభీరంగా అని, అడుగులు ముందుకు వేశాడు కృపాల్.

ఎవ్వరూ మాట్లాడలేకపోయారు. కమీషనర్ ఆప్యాయంగా కృపాల్ భుజం మీద తట్టారు.

బూట్ల చప్పుడు విని ఏడుస్తూన్న రాజమౌళి ఛటుక్కున తలెత్తాడు.

"కృ...పా...ల్..." అన్నాడు ఘోరంగా. ఆగకుండా కన్నీరు ధారలు కడుతోంది.

"ఏడుస్తూన్నావా, ఇన్స్పెక్టర్? బాగా ఏడు! నీ అవివేకానికి కుళ్ళికుళ్ళి ఏడు! నిన్ను నర్సన్ గారి ఆత్మ క్షమించినా ఆ భగవంతుడుమాత్రం క్షమించడు!" గంభీరంగా అన్నాడు కృపాల్.

ఆ మాటలకు అధికార వర్గమంతా అలజడి చెందారు.

"కృపాల్ జీ!" వెక్కి వెక్కి ఏడుస్తూ తల దించుకున్నాడు ఇన్స్పెక్టర్ రాజమౌళి.

కృపాల్ అడుగులు ముందుకు కదిలాయ్. మరి కాస్సేపటిలో రూం నెంబర్ హండ్రెడ్ ముందు ఆగాడు.

రూం నెంబర్ హండ్రెడ్ బయట తాళంవేసి వుంది. ఇద్దరు రిజర్వు పోలీసులు కాపలా కాస్తూన్నారు.

"భద్రంగా తాళం బిగించారా, కమీషనర్ జీ? బ్రతికి వుండగా కాపాడలేకపోయినా చనిపోయాక నర్సన్ గారి శవాన్ని రక్షణలో వుంచారా??"

అదిరిపడ్డారు కమీషనర్. కృపాల్ మాటలు ములుకుల్లా సూటిగా గుండెల్లో దూసుకుపోయాయ్! గది తాళం తీస్తూండగా చేతులు వణికాయ్.

కృపాల్ గదిలో ప్రవేశించాడు. గది మధ్యగా నేలమీద తెల్లటి ముసుగులో ఆపాదమస్తకం కప్పబడిన సర్వన్ శవాన్ని చూడగానే కొద్దిగా చలించాడు. రెండంగల్లో శవాన్ని సమీపించి, మొహం మీది గుడ్డను తొలగించాడు. నిద్రపోతూన్నట్లున్న సర్వన్ మొహాన్ని చూడగానే కన్నీటి బొట్లు రాలుస్తూ ఆవేదనగా. ఆప్యాయంగా చెంపలు నిమిరాడు. అంతే!

ఏదో షాక్ తగిలినట్లు అదిరిపడ్డాడు కృపాల్! కంగారుగా శవంమీది గుడ్డను పూర్తిగా తొలగించి, కాళ్ళూ చేతులూ తడిమి చూశాడు. అన్నీ కొయ్యబారిపోయాయ్! పైకీ క్రిందికీ అసలు కదలడం లేదు. బిర్ర బిగుసుకుపోయాయ్!

గట్టిగా పగలబడి నవ్వాడు కృపాల్!

అందరూ సంభ్రమాశ్చర్యాలతో అతనివైపు చూశారు.

గభాల్న సర్వన్ శవాన్ని రెండు చేతులతో ఎత్తుకుని, మళ్ళీ నవ్వాడు కృపాల్.

'అతనికి పిచ్చి పట్టలేదుకదా?' అనుకున్నారు ఎవరికి వారే.

శవాన్ని ఎత్తుకుని తెరచివున్న కిటికీ వైపు నడిచాడు కృపాల్.

"కృపాల్! ఏం చేస్తున్నావ్?" కంగారుగా అరిచారు కమీషనర్ - అతని వైపు నడుస్తూ.

కృపాల్ జవాబు చెప్పలేదు. తెరచి వున్న కిటికీని సమీపించి, శవాన్ని పైకెత్తి దభాల్న క్రిందికి విసిరికొట్టాడు.

"కృపాల్ జీ!" అని అరుస్తూ కంగారుగా అందరూ కిటికీని సమీపించారు.

కిటికీలోంచి తలలు క్రిందకు వంచి చూశారు.

నేలమీద దృశ్యం వాళ్ళకు మతి పోయేటట్లు చేసింది. కళ్ళు చెదిరిపోయాయ్.

పైనుంచి క్రిందకు విసరబడిన సర్వన్ శవం - ఆ శవం వెనకవైపు మెట్ల మీదుగా క్రిందపడి పప్పు పప్పయింది! ముక్కలు చెక్కలుగా పగిలింది! అది మానవ దేహం కాదు! మట్టిబొమ్మ! సర్వన్ ఆకారంలో తయారుచెయ్యబడ్డ మట్టి బొమ్మ!!

* * *

"ఏమిటీ! సర్వన్ గారు మరణించలేదా?"

"లేదు; ఆయన ప్రాణాలతోనే వున్నారు. పర్వతాలు బ్రద్దలుకొట్టి అయినాసరే, ఆయన ఎక్కడున్నా కాపాడు తుంటాను!" అన్నాడు కృపాల్ గంభీరంగా. సిగరెట్ వెలి గించి ఏదో ఆలోచించసాగాడు.

గదిలో వున్నవారందరూ సంభ్రమాశ్చర్యాలతో తలమున కలవుతూన్నారు. డిటెక్టివ్ సర్వన్ సజీవుడేనన్న వార్త వారి హృదయాల్లో అమృతనాదంలా ధ్వనిస్తోంది.

"సార్! ముందు మా ఇంటికి ఫోన్ చేసి, ఈ విషయం మా అక్కకు చెప్పండి! అంతేకాదు, రాయ్‌ని వెంటనే ఇక్కడికి రమ్మనమనండి!" అన్నాడు కృపాల్.

"మిస్టర్ కృపాల్! ఈ శుభవార్త నేనే తెలియపరు స్తాను..." అంటూ గబగబా బయటకు వెళ్ళారు కమీషనర్ శ్రీ విష్ణుకుమార్.

ఆ సంగతి తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ రాజమౌళి పరుగెత్తు కుంటూ పైకి వచ్చాడు. ఆప్యాయంగా కృపాల్‌ని కౌగలించు కున్నాడు.

"మిస్టర్ రాజమౌళీ! ఆయాం వెరీ వెరీ సారీ!" అన్నాడు బాధగా కృపాల్-అంతకుముందు అతన్ని నిందించినందుకు.

"నెవర్ మైండ్! థేంక్యూ యూజీ! ఈ శుభవార్త విన్నాక ఇంకొక అత్త తిట్లు తినడానికైనా తయారుగా వున్నాను." అన్నాడు రాజమౌళి.

"మిస్టర్ కృపాల్! ఇంతకూ సర్వన్ గారు ఎక్కడ వున్నట్లు?" ప్రశ్నించాడు డి. యస్. పి.

"అదే పరిశోధించాలి." అంటూ కృపాల్ కాళ్ళకు వున్న బూట్లు విప్పేశాడు. అతను చేస్తూన్న దేమిటో అర్థం కాక అందరూ తెల్లబోయి చూస్తూన్నారు.

కృపాల్ కిటికీలోనించి అవతలి వైపుకు దిగాడు. నీళ్ళ పంపు పట్టుకుని, క్రిందికి దిగసాగాడు. మధ్య మధ్య ఆగి గోడను పరిశీలనగా చూసి మళ్ళీ క్రిందకు దిగసాగాడు.

పోలీసు అధికారులందరూ గదిలోంచి బయటకు వచ్చారు. మెట్లమీదుగా క్రిందకి దిగి హడావిడిగా ఆ హోటల్ బిల్డింగ్ వెనక్కి పరుగెత్తారు.

అప్పటికే కృపాల్ క్రిందికి దిగాడు. నేల మీద కూర్చుని భూతద్దంలో పరీక్ష చేస్తూ ఒక్కొక్క అడుగే వెయ్య సాగాడు.

అలా కాంపౌండ్ వాల్ దాకా నడిచి, అక్కడ ఆగి పోయాడు.

కాంపౌండు వాల్ దగ్గర మనుషులు పొర్లాడినట్లు గడ్డి నలిగి వుంది. అక్కడక్కడ రక్తపు చుక్కలు కూడా పడి వున్నాయ్!

"సర్వన్ గారు తప్పించుకున్నారు." అన్నాడు కృపాల్ ఆనందంగా.

"ఈజిట్!!"

"యస్! అదిగో చూడండి. శత్రువులు సర్వన్ గార్ని

మేడ మీద నుంచి తాళ్ళతో కట్టి క్రిందికి దింపారు. ఆ తర్వాత యిద్దరు వ్యక్తులు ఇక్కడిదాకా మోసుకు వచ్చారు. గడ్డి నలిగి వాళ్ళ జాడలు తెలుస్తున్నాయ్! ఇక్కడకు రాగానే సర్వన్ గారు ఒక్క ఉదుటుతో తప్పించుకుని, వాళ్ళిద్దర్నీ క్రిందికి తోసి, గోడ మీదుగా అవతలకు దూకి తప్పించుకున్నారు. ఆ ఇద్దరిలో ఎవడికో ఆయన చేతిలో పళ్ళు కదిలి రక్తం కారింది. ఆ రక్తపు చుక్కలు అవే! ఆయన తప్పించుకున్నాను." అన్నాడు కృపాల్ వివరిస్తూ.

ఆదే సమయంలో......

కమీషనర్ విష్ణుకుమార్ హడావిడిగా అక్కడికి వచ్చారు.

"కమీషనర్‌జీ! మా వాళ్ళకు చెప్పారా?" అడిగాడు కృపాల్ ఆత్రంగా.

"వాళ్ళకు చెప్పబోయి నేనే షాక్ తిన్నాను. సర్వన్ గారు జీవించి వున్నారని వాళ్ళకు ఎప్పుడో తెలిసిందట. మీాకే ఆ విషయం చెప్పమని ఫోన్ ఎత్తగానే సునీతగారు చెప్పారు." అన్నారాయన.

"వాట్? వాళ్ళకు ఎలా తెలిసింది?" ఆశ్చర్యంగా అడిగాడు రాజమాళి.

"సింపుల్! సర్వన్ గారి బట్టలు నీళ్ళల్లో తడిసి పోయాయని అందరికీ తెలిసిందేగా! బహుశా బట్టలు మార్చుకోడానికి యింటికి వెళ్ళి వుంటారు." అన్నాడు కృపాల్.

"మరి ఇక్కడికి తను జీవించి వున్న విషయం ఎందుకు ఫోను చెయ్యలేదో?"

"మేం ఇక్కడికి వస్తామనీ, ఈ రహస్యం కనుక్కుంటామనీ ఆయనకు తెలుసు. మీా అందరితో మాట్లాడుతూ కాలాన్ని వ్యర్థం చెయ్యడం ఇష్టంలేక ఎక్కడికో వెళ్ళి

వుంటారు. ఆయన ఎక్కడికి వెళ్ళారో...?" మధ్యలోనే మాటను త్రుంచి ఆలోచించసాగాడు కృపాల్.

6

"ఎవ్వారు...మీరు...?"

"నేనింకా బ్రతికే వున్నాను, మిస్టర్ రాజగోపాల రావ్! సైంటిస్ట్ సుధాకర్ని హత్య చేసి మీరు సంపాదించా లనుకున్న రహస్యం తెల్సుకోడానికి వచ్చాను."

"సర్వన్ జీ! ఏమిటి మీరంటున్నది?"

"నీ చెవులకు వినిపించని నిజం! నీ కళ్ళు చూడలేని యదార్థం!! మిస్టర్ రాజగోపాలరావ్! పేరు పొందిన లాయర్ని. కాని, ఏం లాభం? నీ బుద్ధి పెడత్రోవలు తొక్కింది. నువ్వు దిగజారి పోయావ్! ఇప్పటికైనా నా నిజాన్ని ఒప్పుకుని, అసలు విషయం బయట పెట్టు!"

"ఏమిటి బయట పెట్టేది? అసలు నిన్ను లోపలి కెవరు రానిచ్చారు? అక్రమంగా నా యింట్లో జొరబడడానికి నీకు అధికారం ఎక్కడుంది?" కోపంగా అడిగాడు రాజగోపాల రావు.

డిటెక్టివ్ సర్వన్ పరిహాసంగా నవ్వాడు.

"లా పాయింట్లు తీసుకున్నావా, రాజగోపాలరావ్? ఏ లా పాయింట్ మీద సైంటిస్ట్ని హత్య చేయించావ్! ఏ పాయింట్ మీద నాపై హత్యా ప్రయత్నం చేయించావ్? అప్పుడు ఇవన్నీ నీకు కనిపించలేదా?"

"నా యిష్టం వచ్చినట్లు చేస్తాను. నీ దగ్గర ఆధారాలుంటే కోర్టుకెక్కు!! గెటవుట్!" అరిచాడు రాజగోపాలరావు.

డిటెక్టివ్ సర్వన్ ఉరుముతున్నట్లు చూశాడు. కళ్ళల్లోంచి నిప్పులు కురిపించాడు.

"మిస్టర్ రాజగోపాలరావ్! నేను డిటెక్టివ్‌ని! నేను పనిచేసే సందర్భాల్లో చట్టాల్ని, శాసనాల్ని ఉల్లంఘిస్తాను! నా చేతలకు ఏ చట్టం అడ్డు రాదు. గుర్తుంచుకో! మర్యాదగా అసలు విషయం చెప్పకపోతే, బలవంతంగా నీచేత కక్కిస్తాను." అన్నాడు నర్సన్.

"అందుకు సిద్ధంగా వున్నాను." అంటూ ముందుకు దూకి మీదకు ఉరికాడు రాజగోపాలరావ్.

నర్సన్ తయారుగా వున్నాడు. అతను దగ్గరకు రాగానే పిడికిళ్ళు బిగించి గూవెల మీద బలంగా మోదాడు. గడ్డం క్రింద గట్టిగా గుద్ది, మోకాలుతో పొట్టలో పొడుస్తూ వెనక్కి తోశాడు.

రాజగోపాలరావు వెల్లకిలా వెనక్కి పడిపోయాడు.

"మిస్టర్ రాజగోపాలరావ్! నీ ఎత్తులు నా దగ్గిర పని చెయ్యవు. సైంటిస్ట్ సుధాకర్ని హత్య చేసినందుకు నీ చేతు లకు సంకెళ్ళు బిగుసుకోడానికి సిద్ధంగా వున్నాయి." అన్నాడు నర్సన్ గంభీరంగా.

అదే సమయంలో......

"అది నువ్వనుకున్నంత తేలిక కాదనుకుంటాను మిస్టర్ నర్సన్!" పరిహాసంగా వెనక నించి విన్పించింది.

నర్సన్ గిరుక్కున వెనక్కి తిరిగాడు. ఎదురుగా...

ఒక వ్యక్తి సరదాగా నవ్వుతూ నిలబడి వున్నాడు. చేతిలో సిగరెట్ కాలుతోంది. ఫుల్ సూటులో వున్నాడు. కళ్ళకు బ్లాక్ కలర్ గ్లాసెస్! ఫెల్ట్ హాట్!!

"నే నెవరినో తెలుసా? నెంబర్ హండ్రెడ్!!" అన్నా డతను నవ్వుతూ.

"ఆ సంగతి నాకు తెలుసు. విశేషమేమిటి?" అంతకంటే సరదాగా నవ్వుతూ అడిగాడు సర్పన్.

"ఈ ఇంటి చుట్టూ పోలీసులు కాపలా వున్నారని నువ్వు బుకాయించనక్కర్లేదు. ఎవ్వరూ లేరని నాకు తెలుసు. నువ్వు ప్రాణాలతో తప్పించుకోలేవు. ఇది నగ్న సత్యం!" అన్నాడతను.

"మాట్లాడాం! మనిద్దరం ఎలా పోట్లాడుకుందాం? కత్తుల తోనా? పిస్తోళ్ళతోనా?? కాదంటే చేతులు కలుపుదామా?" నవ్వుతూ అడిగాడు సర్పన్.

క్రిందపడ్డ రాజగోపాలరావు అతి కష్టం మీద లేచి నిలుచున్నాడు.

"మిస్టర్ సర్పన్! అనవసరమైన వాదోపవాదాలెందుకు? సైంటిస్ట్ సుధాకర్ ఒక రహస్యం తెలుసుకున్నాడని అంగీకరిస్తూన్నాను. ఆధారాలతో సహా దాన్ని ఒక కవరులో పెట్టి, ఆ కవరు ఎక్కడో దాచాడు. అది నాకు కావాలి! దాని కోసం ఎన్ని ప్రాణాలైనా తియ్యటానికి తయారుగా వున్నాను. నువ్వు నాతో సహకరించి, ఆ కవరు వెతికి నాకిస్తే ప్రతిఫలం ముట్టచెబుతాను. నువ్వు ఒప్పుకుంటే అన్ని విధాలా అందరికీ మంచిది."

"చేరం ప్రారంభించావా? నువ్వే ప్రయత్నించలేక పోయావా?" అడిగాడు సర్పన్.

అతను పకపకా నవ్వాడు.

"నా చేతులు దాటకుండా నీదాకా వస్తానా? అన్ని చోట్లా గాలించాను. సైంటిస్ట్ చెప్పిన నెంబర్ హండ్రెడ్ ఆధారంగా ఆ నెంబరుగల టాక్సీలోనూ, ఆయన బస చేసిన హోటల్ రూంలోనూ, ఆయన సినిమాకి వెళ్ళిన థియేటర్

తోని సీటులోనూ-ఒక టేమిటి? ఆ నెంబరు ఎక్కడ కనిపి స్తుందో అక్కడల్లా వెతికాను. ఫలితం శూన్యం." అన్నా డతను.

"అంత జాగ్రత్తగా ఆ కవరు భద్రపరిచాడేమో! నువ్వు వెతికిన ఏ ప్రదేశంలోనో అది వుండి తీరుతుంది."

"యస్. అందుకే నిన్ను అడుగుతున్నాను. నువ్వు పరిశో ధించి, అది ఎక్కడ దాచాడో వెతికి పట్టుకో! ఆ తర్వాత నువ్వు ఏం కోరితే అది యిస్తాను."

"ఏం కోరినా ఇస్తావా?"

"ఆఁ! నా ప్రాణాలు తప్ప! నేను పోలీసులకు చిక్కడం తప్ప!" అని, నవ్వి—

"మిస్టర్ నర్సన్! నీ డొంక తిరుగుడు మాటలకు అర్థం గ్రహించలేని మూర్ఖుడినా?" అన్నాడతను.

"తొందరగానే గ్రహించావే!" అన్నాడు నర్సన్.

"నర్సన్!" కోపంగా అరిచాడతను.

"అలా గొంతు చించుకుని అరవకు. హార్ట్ ఎటాక్ వస్తుంది. ఒక్కొక్కదానికీ సమాధానం చెబుతాను. విను. ఆ కవరు ఎలాగో సంపాదించి తీసుతాను. రెండోది: నిన్ను పోలీసులకు పట్టుబడమని నేను చెప్పను. ఎందుకంటే - నీకా శ్రమ లేకుండా వాళ్ళే పట్టుకుంటారు. మూడోది: నీ ప్రాణాలు యివ్వమని అడగను! అంత అపరాధం నువ్వు చేసి వుంటే ఎలాగో ప్రభుత్వమే ఆ పని చేస్తుంది. నెంబర్ ఫోర్: ఆ కవరు నీ చేతికి చిక్కుతుందని ఆశించడం నీ భ్రమ! నెంబర్ ఫైవ్ అండ్ లాస్ట్: నన్ను చంపడం నీ తరం కాదు. నా ప్రాణాలు తియ్యాలంటే, నీలాంటివాళ్ళు వంద మంది కలిసి

ప్రయత్నించాలి! మా కృపాల్ అప్పటిదాకా చేతులు ముడుచుకుని వుంటావని అనుకోను." అన్నాడు నర్సన్ నవ్వుతూ.

"వెరీగుడ్! ఉపమానాలు చక్కగా చెప్పావ్. కానీ ఆఖరి పాయింట్ మాత్రం నిలవదు. అంగుళో బలం లేదు. వీగిపోతుంది."

"ఇంకా ఆలస్యం ఎందుకు? నా ప్రాణాలు తియ్యి!"

"అవును. ఎందుకు? తీస్తే పోలా?" అన్నాడతను నవ్వుతూ. అంతలోనే అతని కళ్ళు ఎర్రబారి కాఠిన్యాన్ని దాల్చాయి.

"ఎవరి అదృష్టం ఎలా వుంటుందో ఎవరు చెప్పగలరు?" అన్నాడతను.

"అవును. నీ దురదృష్టం అలా వుంది. మాట్లాడకుండా చేతులు పైకెత్తు!" అని వినిపించింది వెనక వైపు నించి. అదే సమయంలో అతని మెడ మీద పిస్తోలు మెల్లగా తగిలింది. అతను వులిక్కిపడినా అంతలోనే సర్దుకుని నవ్వాడు.

"ఓ! డిటెక్టివ్ రాయ్! నువ్వు వస్తావని నాకు తెలుసు. పిస్తోలు నిండా తూటాలు పట్టించుకొని వచ్చావా? ఒక విషయం మర్చిపోయావ్! నర్సన్ ప్రాణాలు నా చేతుల్లో వున్నాయి. నా మెడ మీద పిస్తోలు పేలితే, అంతకు ముందే ఒక చోటనించి మరో రివాల్వర్ గుండు నర్సన్ గుండెల్లో దూసుకుపోతుంది. నిరాయుధుడిగా యిక్కడ నిలబడ్డానంటే ఎంత అంగబలం వుందో ఒకసారి ఆలోచించు!" అన్నాడతను.

డిటెక్టివ్ రాయ్ కలవరపడ్డాడు. కంగారుగా నర్సన్ వైపు చూసి—"నర్సన్ గారూ! మీరు ఇటు వచ్చెయ్యండి!" అన్నాడు.

"ప్రమాదం నర్సన్! బాగా ఆలోచించుకో! కాలు కదిపావా—తల రాలి పడుతుంది. ఈసారి నిజంగానే చస్తావ్!" హెచ్చరించాడతను.

"ఫర్వాలేదు-వచ్చేసెయ్యండి!" అరిచాడు రాయ్.

"మిస్టర్ నర్సన్! అడుగు ముందుకు వేస్తే ఆపద సంభవిస్తుంది." అన్నాడతను.

నర్సన్ ఆలోచిస్తూనే అప్రయత్నంగా అడుగు ముందుకు వేశాడు. ఢన్ మంటూ రివాల్వర్ పేలింది!!

7

"వీరిని మీరు గుర్తుపట్టగలరా?"

"ఎలా చెప్పగలం, సార్? ఇది పబ్లిక్ థియేటర్! రోజూ ఎంతో మంది ప్రేక్షకులు వచ్చి పోతూంటారు. అందర్నీ గుర్తుంచుకోవాలంటే సాధ్యమా?" అన్నాడు అలంకార్ థియేటర్ మేనేజర్ నవ్వుతూ.

ఆ రోజు ఏదో పండుగ కావడంవల్ల మార్నింగ్ షో వేస్తూన్నారు. పైగా ఆదివారం.

"అలా కాదు! మరోసారి ప్రయత్నించండి. ఈయన నిన్న మీ థియేటర్‌కి వచ్చారు. బాల్కనీ టికెట్ తీసుకున్నారు. టికెట్ నెంబర్ హండ్రెడ్!"

"ఆయన ఏ షోకి వచ్చారు?" అడిగాడు మేనేజర్.

"చెప్పలేను. మొత్తానికి వచ్చారు. మీరు రిజర్వ్ చేసిన సీట్ నెంబర్ మాత్రం హండ్రెడ్!" అన్నాడు కృపాల్.

మేనేజర్ నవ్వి—"చాలా కష్టం. మా బాల్కనీలో మూడు వందల ఇర్వై రెండు సీట్లున్నాయి. ప్రతి ఆటకీ సీరియల్ నెంబర్ వేసి ఇస్తూంటాము. ఆ టికెట్ తీసుకు వచ్చారా?" అని అడిగాడు.

కృపాల్ తల వూపి సగం చింపిన టికెట్ తీసి ఇచ్చాడు. మేనేజర్ దాన్ని పరీక్షగా చూశాడు.

"బహుశా మ్యాట్నీ టికెట్ అయివుంటుంది. వెరీఫై చేసి చెబుతాను..." అంటూ ప్రక్కనే వున్న లెడ్జర్ అందుకున్నాడు. కాస్సేపటికి—

"యస్. కృపాల్ జీ! ఈ టికెట్ నిన్న మ్యాట్నీకే అమ్మబడింది. కాని, ఆయనను నేను చూడలేదు. ఒకవేళ చూసినా మర్చిపోయి వుంటాను. కొత్త సినిమా కదా! అ హడావిడిలో గుర్తుపెట్టుకోవడం కష్టం." అన్నాడు మేనేజర్.

"దయచేసి బాల్కనీ గేట్ బాయ్‌ని పిలిపించండి." అన్నాడు కృపాల్.

మేనేజర్ తల వూపి కాలింగ్ బెల్ నొక్కాడు.

బుకింగ్ వద్ద జనం హడావిడిగా తోసుకుంటున్నారు. పెద్ద నటీనటులందరూ కలిసి నటించిన చిత్రం అది! చాలా బాగుందని పేరు వచ్చింది.

బాల్కనీ గేట్ బాయ్ వచ్చి సెల్యూట్ చేశాడు.

"మిస్టర్! ఈ ఫోటోలో వున్న వ్యక్తి నిన్న మ్యాటినీకి వచ్చారు. గుర్తుందా?" అడిగాడు కృపాల్. అతను తల వూపాడు.

"థియేటర్‌లోకి వచ్చినప్పుడు ఆయన ఎలా వున్నారు?"

"కొంచెం కంగారుగా వున్నారు, సార్! ఎందుకో భయపడుతున్నట్లు బిత్తర చూపులు చూస్తూ వచ్చారు." చెప్పాడతను.

"నీతో ఏమైనా అన్నారా?"

"సినిమా ఎన్ని గంటలకు వదిలి పెడతారని అడిగారు, సార్! అయిదుంపావుకి వదిలి పెడతారని చెప్పాను. 'అయితే

చీకటి పడదన్నమాట?' అనుకున్నారు, సార్!" జవాబు చెప్పాడతను.

'సైంటిస్ట్ సుధాకర్ ఎందుకు భయపడ్డాడు? ఎవరికి భయపడ్డాడు? చీకటిలో ఆయన ఏం చెయ్యాలనుకున్నాడు?—' అనుకున్నాడు కృపాల్.

"అంతేనా? ఇంకా ఏమైనా అన్నారా?" అడిగాడు కృపాల్.

అతను సమాధానం చెప్పడానికి సందేహించాడు. ఎదుట పులిలాంటి మేనేజర్ వున్నాడు.

"నీకేం భయంలేదు! నిజం చెప్పు!!" అన్నాడు కృపాల్.

"ఆయన నన్నొక పని చెయ్యమన్నారు, సార్!"

"ఏమిటది?" ఆత్రుతగా అడిగాడు కృపాల్.

"ఒక పొడుగాటి కవరు యిచ్చి ఎవరికీ తెలియకుండా రహస్యంగా పోస్టు చెయ్యమన్నారు."

"దానికి భయపడతావేం? ప్రతిఫలంగా ఏదైనా యిచ్చారా?" నవ్వుతూ అడిగాడు కృపాల్.

అతను మేనేజర్ వైపు భయంగా చూసి తలవంచుకుని అవునని తలవూపాడు. ఆ థియేటర్ మేనేజర్ చండశాసనుడు. లంచం పుచ్చుకున్నాడని తెలిస్తే వెంటనే పనిలోంచి తీసేస్తాడు.

"ఫర్వాలేదులే, చెప్పు! ఆ కవరులో ఏముందో పైకి ఏమన్నా కనిపించిందా? కవరుమీద అడ్రసు చూశావా?" మళ్ళీ అడిగాడు కృపాల్.

"అడ్రసు చూడలేదు, సార్! పొడుగాటి కవరు. బాగా మందంగా వుంది. గోధుమరంగు. దాన్ని నాకిచ్చి, తనకు బయటకు వెళ్ళటానికి వీలులేదనీ, ఎవ్వరూ చూడకుండా

రహస్యంగా పోస్టుడబ్బాలో వెయ్యమనీ, నేను వద్దంటున్నా వినకుండా అయిదురూపాయలనోటు నా జేబులో పెట్టి మాడా విడిగా లోపలికి వెళ్ళిపోయారు, సార్!" అని చెప్పి, మేనేజర్ వైపు తిరిగి నీళ్ళు నములుతూ-

"నాకేం తెలియదు, సార్! నేను డబ్బు కావాలని అడగలేదు, సార్!" అన్నాడతను బిక్కు బిక్కుమంటూ.

ఆ సంగతి వెంటనే తనకు తెలియపరచనందుకు కోపం వచ్చినా తమాయించుకుని, నిజం చెప్పినందుకు గర్వంగా చిరునవ్వు నవ్వాడు మేనేజర్.

"ఆ కవరు పోస్టులో వేశావా?"

"యస్. సార్! సాయంత్రం టిఫిన్ టైంలో బయటకు వెళ్ళి, తాజ్ మహల్ హోటల్ ముందున్న పోస్టు డబ్బాలో వేశాను, సార్!"

"ఆ తర్వాత ఆయన ఎప్పుడు బయటకు వచ్చారు?"

"తెలియదు, సార్! సినిమా వదిలిపెట్టాక ఆయన బయటకు వస్తే కవరు పోస్టు చేసిన సంగతి ఆయనతో చెప్పి, అయిదు రూపాయలు తిరిగి యిచ్చేద్దామనుకున్నాను. ఆయన అటు వైపునుంచి వెళ్ళి వుంటారు. అందుకే కనిపించలేదు, సార్!"

"గుడ్! ఇహ నువ్వెళ్ళి పని చూసుకో!" అన్నాడు కృపాల్.

"సార్!" అంటూ మేనేజర్ వైపు తిరిగాడతను. అతని చేతిలో అయిదురూపాయల కాగితం రెపరెపలాడుతోంది.

మేనేజర్ చిన్నగా నవ్వాడు.

"ఫర్వాలేదు. నువ్వే వుంచుకో! ఇకమీదట యిటువంటిది ఏదైనా జరిగితే నాకు తెలియపరచాలి!" అన్నాడు మేనేజర్.

"యస్, సార్!" అని అతను అక్కడ్నించి వెళ్ళిపోయాడు.

"ఆల్ రైట్! ఇక నేను వస్తాను." అంటూ లేచాడు కృపాల్.

"షో చూసి వెళ్ళండి సార్!" అన్నాడు మేనేజర్-డిటెక్టివ్ బృందం కాంప్లిమెంటరీగా రారనీ, అందుకు అంగీకరించరనీ తెలుసు. కానీ, మర్యాదకోసం అలా అన్నాడు.

కృపాల్ చిన్నగా నవ్వి-"సారీ! మరోసారి వస్తాను; థాంక్స్!" అంటూ బయటకు నడిచాడు కృపాల్.

థియేటర్ మేనేజర్ గేటు దాకా వచ్చాడు.

ప్రతి నమస్కారం చేస్తూ జీప్‌లో కూర్చున్నాడు కృపాల్. థియేటర్ ముందు నిలబడ్డ వాళ్ళంతా ఆశ్చర్యంగా చూస్తూండగా జీప్ ముందుకు కదిలింది.

'సైంటిస్ట్ సుధాకర్ అంతగా ఎందుకు భయపడ్డాడు? ఆ కవరుమీద ఎవరి అడ్రసు రాశాడు? కవరులో ఏముంది? నెంబర్ హండ్రెడ్ అంటే-??' తీవ్రంగా ఆలోచిస్తూన్నాడు కృపాల్.

అతని ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తూ, హఠాత్తుగా సడన్ బ్రేక్ పడింది...

* * *

రాజగోపాలరావ్ శవం బోర్లాపడి వుంది. వీపులోంచి బుల్లెట్ గుండెల్లోకి దూసుకుపోయింది. రక్తం వరదలుగా కారి మడుగులు కట్టింది.

డిటెక్టివ్ నర్సన్ శవం ఎదురుగా నిలుచున్నాడు. అతని మొహం ఎర్రబడి కందగడ్డలా అయింది.

తన సమక్షంలోనే హత్య జరిగినందుకు ఉద్రేకపడుతూన్నాడు నర్సన్. పైగా హంతకులు తప్పించుకుని పారిపోవడం జరిగింది!...

డిటెక్టివ్ సర్వన్ శవం ముందు నుంచి కదిలాడు. ఆ ఇంట్లో ఎవ్వరూ లేరు. ఏదో ఊరికి వెళ్ళి వుంటారు. ఆ గది నంతనీ వెదకసాగాడు సర్వన్.

రాజగోపాలరావ్ అడ్వకేట్! అంతేగాకుండా మంచి అభిరుచులున్న వ్యక్తి—అని ఆ గదిలోని అలంకరణలు, సామాగ్రులు స్పష్టం చేస్తున్నాయ్!

ఫోటో ఆల్బం తిరగ వేస్తూన్నాడు సర్వన్. హఠాత్తుగా ఒకచోట ఆయన చూపు నిలిచి పోయింది. ఆశ్చర్యంతో ఆ ఫోటోను కన్నార్పకుండా చూశాడు.

సైంటిఫిక్ అడ్వయిజరీ బోర్డు-కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ-అన్న అక్షరాలు మవుంట్ మీద ప్రింటు చెయ్యబడ్డాయి. ఆ ఫోటోలో పద్నాలుగు మంది వ్యక్తు లున్నారు. మధ్య కుర్చీల్లో రాజగోపాలరావ్, సైంటిస్ట్ సుధాకర్ లు ప్రక్క ప్రక్కన కూర్చున్నారు. ఆ తర్వాత ఎవ రెవరో వున్నారు. వాళ్లందరి పేర్లూ క్రింద ప్రింటు చెయ్య బడ్డాయి.

ఒక్కొక్కరి పేరూ వరుసగా చదివాడు సర్వన్. ఆశ్చ ర్యంతో ఆయన నేత్రాలు పెద్దవయ్యాయి. 'ఆ పేర్లు గల వాళ్ళు ఒక్కరూ బ్రతికిలేరు! అందరూ మరణించారు! అవి సహజ మరణాలుగా అందరికీ తెలిసిన విషయమే! వాటిలో ఏదైనా మిస్టరీ వుందా?

'సైంటిస్ట్ సుధాకర్ చేతిలో దొరకిన అసంపూర్తి లిస్టులో గల వ్యక్తులు ఈ అడ్వయిజరీబోర్డులో మెంబర్లుగా వున్నారు. 'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా' సంస్థ అడ్వయిజరీ బోర్డుకు డైరెక్టర్ సైంటిస్ట్ సుధాకర్! రూలర్ రాజగోపాల రావ్!

ఆ విషయం ఆ ఫోటోలో ప్రింట్ చేసిన మేటర్ ద్వారా తెలుస్తోంది.

'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా!' ఆ పేరెక్కడో విన్నాడు తను! బాగా గుర్తులేకపోయినా దానికీ, తనకూ ఏదో దగ్గిర సంబంధం వుంది.' అనుకున్నాడు సర్సన్.

టక టక బూట్ల శబ్దం అయింది. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ పోలీస్ ఇన్‌స్పెక్టర్, నలుగురు కానిస్టేబుల్సు హడావిడిగా లోపలకు వచ్చారు.

"ఇన్‌స్పెక్టర్! అడ్వకేట్ రాజగోపాలరావు గారి హత్య నా కళ్ళముందే జరిగింది. వెనకనించి రివాల్వర్‌తో కాల్చి చంపారు! మా రాయ్ హంతకులను వెంటాడుతూ వెళ్లాడు. మీరీ కేసు టేకప్ చెయ్యండి! నేను అర్జంటుగా యింటికి వెళ్తున్నాను." అని, సమాధానం కోసం కూడా ఎదురు చూడకుండా గదిలోంచి బయటకు నడిచాడు సర్సన్.

*　　*　　*

మరో అరగంట తర్వాత...తన నివాసంలో...'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా' సంస్థకు సంబంధించిన రికార్డు కోసం పాత ఫైల్సు వెతకసాగాడు సర్సన్. గంట తర్వాత ఆయన ప్రయత్నం ఫలించింది. ఆ ఫైలుద్వారా మరికొన్ని వివరాలు తెలిశాయి.

దాదాపు రెండు సంవత్సరాలక్రితం అన్ని రంగాల్లోని ప్రముఖులనూ ఒకచోట చేర్చి, వారి అనుభవాలను క్రోడీకరించి, భారతదేశంలో సభ్యతను సంస్కరించడానికీ, జాతి ఔన్నత్యాన్ని పెంపొందించడానికీ రూపొందించబడింది 'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా.' సైంటిఫిక్ అడ్వయిజరీ బోర్డుతో ప్రముఖులను సభ్యులుగా చేర్చి, శాస్త్రీయ

సలహా సంఘాన్ని ఏర్పరచుకొంది. అందులో డిటెక్టివ్ నర్స
న్‌కి కూడా ఆహ్వానం వుంది. కానీ, ఏదో జటిల సమస్యను
పరిష్కరించే ప్రయత్నంలో వుండటం వల్ల ఆ సమావేశానికి
హాజరు కాలేకపోయా డాయన.

ఆ తర్వాత నెలరోజులకు డిటెక్టివ్ నర్సన్‌ని శాస్త్రీయ
సలహా సంఘంలో సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు
సంస్థ సెక్రటరీ వద్ద నుండి లేఖ వచ్చింది. ఆ సెక్రటరీ పేరు
జయపాల్!

గడచిన రెండు సంవత్సరాలలో ఆ సంస్థ ఏ కార్య
క్రమాలు జరిపిందీ వివరాలు తెలియలేదు! ఆ విషయమే మరుగు
పడి పోయింది.

మళ్ళీ ఇన్నాళ్ళకు... ఈ నాడు... సైంటిఫిక్ అడ్వయిజరీ
బోర్డులోని మెంబర్లందరూ—తను తప్ప—అందరూ మరణిం
చిన తర్వాత బయటకు వచ్చింది. ప్రముఖ పదవులకు ఎన్నుకో
బడిన యిద్దరు వ్యక్తులు హత్య చెయ్యబడ్డారు! మిగతా
వాళ్లందరివీ స్వాభావికమరణాలా? కావాలనే చేసిన దారుణ
హత్యలా?

ఇంత హంగామాగా ప్రారంభించబడిన ఆ కల్చరల్
యూనియన్ ఏమైపోయింది? దానికి నాయకు డెవరు?

కల్చరల్ యూనియన్ వ్యవస్థాపకు లెవరో ఎక్కడా
ఉదహరించబడలేదు. అంటే, బోగస్ సంస్థ అయి ఉండాలి!
మరి ఇంతమంది ప్రముఖ వ్యక్తులు అందులో పాత్రలు స్వీకరించి
నప్పుడు—ఆ సంస్థ బోగస్ సంస్థ ఎలా అవుతుంది? వీళ్లంతా
కళ్ళు మూసుకుని అందులో కాలు పెట్టారా??...'

నర్సన్ తల దిమ్మెక్కిపోయింది. ఆలోచనలతో సత
మతమైపోతూన్నాడు...

అంతలో రాయ్ ఆ గదిలోకి మెల్లిగా ప్రవేశించాడు. ఆలసటతో అతని మొహం వాడి పోయింది. మొహాన స్వేద బిందువులు మెరుస్తూన్నాయ్.

'ఏమైంది?' అన్నట్టు కళ్ళతోనే ప్రశ్నించాడు నర్సన్.

"ఇద్దరు పట్టుబడ్డారు. కానీ, వాళ్ళేమీ చెప్పలేక పోతున్నారు. తమకు చెరోక పదివేల రూపాయాలూ యిస్తాననీ, తనతో వుండి చెప్పినట్టు చెయ్యాలనీ ఆ వ్యక్తి ఆశ పెట్టాడట. చెరోక రెండు వేలూ అడ్వాన్సుగా యిచ్చాడట! అంతకు మించి తమకేం తెలియదనీ, ఆ వ్యక్తి తనను గుర్తుపట్టడానికి వీల్లేకుండా నిముషానికో వేషం మార్చేవాడని చెప్పారు. మిమ్మల్ని హోటల్ లోంచి కాంపౌండువాల్ దాకా మోసుకు పోయింది తామేనని కూడా ఒప్పుకున్నారు. అసలు వ్యక్తి కన్నుమూసి తెరిచేలోగా మాయమయ్యాడు. ఎంత వెతికినా కనిపించలేదు." చెప్పాడు రాయ్.

సాలోచనగా తల పంకించాడు నర్సన్. కాస్సేపు ఏదో ఆలోచించాడు.

"రాయ్! ఢిల్లీకి ట్రంకొల్ బుక్ చెయ్యి! ఇన్ ఫర్ మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ని లైనులోకి పిలిచి 'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా' గురించి వివరాలు సేకరించు! చాలా అవసరం!!" అన్నాడు నర్సన్.

రాయ్ తల వూపి, టెలిఫోన్ దగ్గరకు నడిచాడు. కాస్సేపట్లో అతని స్వరం ట్రంక్స్ ఆపరేటర్ చెవుల్లో ఖంగున మ్రోగింది.

నర్సన్ భారంగా సోఫాలో వెనక్కి వాలాడు.

అంతలో తలుపులు తెరుచుకుని, కృపాల్ లోపలికి వచ్చాడు. నర్సన్ని చూడగానే అతని కళ్ళల్లో నీళ్ళు తిరి

గాయి. కొన్నిగంటల క్రితం మరణించాడనుకున్న మహా వ్యక్తి—అత్యంత ఆప్తుడు—కళ్ళ ఎదురుగా సజీవంగా చిరునవ్వులు చిందిస్తూన్నాడు. ఆనందోద్రేకంతో కాస్సేపటి వరకూ మాట్లాడలేకపోయాడు కృపాల్.

"కృపాల్! పూర్తిగా ఆరోగ్యం కుదుటపడకుండా ఎందుకు తొందరపడి పరిగెత్తుకొచ్చావ్? ఎంత మంది ప్రయత్నించినా నా ప్రాణం అంత తేలికగా పోతుందా? నీ ఆరోగ్యం మళ్ళీ దెబ్బతింటే ఎంత ప్రమాదం!" కావాలనే మందలించాడు నర్సన్. ఆ మందలింపులో ఆప్యాయతే ఎక్కువగా తొంగిచూస్తోంది.

"సరే! నీ విషయాలు బయటపెట్టు!!" అన్నాడు నర్సన్.

కృపాల్ అలంకార్ థియేటర్ దగ్గ తను సేకరించిన సమాచారం చెప్పాడు.

"అయితే సైంటిస్ట్ సుధాకర్ ఎవరితో వస్తారంటే రావాలన్నమాట! ఆ దెవరికి రాశాడో తెలిస్తే, ఈ కేసు పూర్తి కావచ్చు...ఆల్ రైట్! మనం ఎత్తుకు పైఎత్తు వెయ్యాలి! పెద్ద పథకం వేస్తూన్నాను." అన్నాడు నర్సన్ గంభీరంగా.

8

అలంకార్ థియేటర్ దగ్గ చాలా హడావిడిగా వుంది. క్రొత్త చిత్రం విడుదల అయి యింకా వారం కాలేదు. పైగా ఆ రోజు ఆదివారం...ఏదో పెద్ద పండుగ...అంతేగాక నెలలో మొదటివారం. అన్నీ కలిసి వచ్చాయి ప్రేక్షకులకు. థియేటర్ ముందు ఇసుక వేస్తే రాలనంతగా జనం వున్నారు. పోలీసువారి ఆదుపాజ్ఞలను కూడా లెక్క చెయ్యకుండా టికెట్స్ కోసం ఎగబడుతోన్నారు.

మార్నింగ్ షోకి 'హౌస్‌ఫుల్' అన్న బోర్డు కట్టారు. మాటి నీకీ కట్టారు. సాయంత్రం ఆట మరింత రద్దీగా వుంది. జనం విరగబడిపోతూ వున్నారు.

'ఈరోజు ఏ ఆటకూ బాల్కనీకి టిక్కెట్లు లేవు.' అన్న బోర్డు తగిలించబడింది. చాలామంది ప్రేక్షకులు నిరాశగా తిరిగిపోతూ వున్నారు.

మాటినీ షోకి బాల్కనీలో అయిదుసీట్లు ఖాళీగా వున్నాయి. తిరిగి ఆరున్నరగంటల ఆటకూ అవే సీట్లు ఖాళీగా వున్నాయి. ఆ టిక్కెట్లు అమ్ముడయినా, ప్రేక్షకులకు అయిదు బాల్కనీ సీట్లూ ఖాళీగా వున్నాయని తెలిస్తే పెద్ద దుమారం చెలరేగేదే!

మరొక అయిదు నిమిషాల్లో ఆట మొదలు పెడతారనగా ఖాళీగా వుంచబడ్డ సీట్లల్లోని మధ్య సీటు భర్తీ అయింది. చీకటిగా వుండటంవల్ల ఆ వ్యక్తి ఎవరైనదీ గుర్తుపట్టడానికి సావకాశం లేదు. అతని సీటుకు అటు రెండూ ఇటు రెండూ సీట్లు ఖాళీగా వున్నాయి. అందరూ తెరమీద బొమ్మలు చూడడంలో నిమగ్నులయ్యారు.

బుకింగులు కట్టెయ్యడంవల్ల చాలామంది నిరాశగా వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు. 'మళ్ళీ తెరవక పోతారా?' అన్న ఆశతో యింకా కొంతమంది అక్కడే నిలబడ్డారు.

ఆ జన సందోహాన్ని చీల్చుకుంటూ ఒక వ్యక్తి థియేటర్ ఆవరణలో ప్రవేశించాడు. అతన్ని చూడగానే మేనేజర్ హడావిడిగా అక్కడికి వచ్చాడు. "గుడ్ మార్నింగ్, సర్పన్ గారూ! మీరు ఫోన్ చెయ్యగానే నాలుగుసీట్లు రిజర్వ చేయించాను." అన్నాడు మేనేజర్.

"థాంక్స్!" అన్నాడు సర్పన్ ముక్తసరిగా.

"సార్, మీరు కోరినట్లు ఆ సీటు లభించలేదు. దానికి అటు రెండూ, యిటు రెండూ మాత్రం దొరికాయి. అంతకు ముందే ఎవరో సీట్ నెంబర్ హండ్రెడ్ టికెట్ తీసుకుని రిజర్వ్ చేసుకున్నారు."

"ఐ. సీ!" అన్నాడు నర్సన్. అతని భృకుటి తమాషాగా ముడిపడింది.

"డోంట్ థింక్ అదర్‌వైజ్! ఏదో విధంగా అడ్జస్ట్..." నసిగాడు మేనేజర్.

"నెవర్ మైండ్!" అంటూ మేనేజర్ వద్దంటున్నా డబ్బు చేతిలో పెట్టి, టికెట్స్ తీసుకుని బాల్కనీ వైపు నడిచాడు నర్సన్.

అతని వెనక ఎవరూ రాకపోవడం మేనేజర్ కి ఆశ్చర్యాన్ని కలిగించింది. 'ఒక్కరికే నాలుగు సీట్లు రిజర్వేషన్ ఎందుకో?' అని మనస్సులో అనుకుంటూ డిటెక్టివ్ ని ఫాలో అయ్యాడు మేనేజర్.

"ఫర్వాలేదు. మీరు ఆగిపోండి!" అని నర్సన్ బాల్కనీ మెట్లమీద కాలు పెట్టాడు. మేనేజర్ ఠక్కున ఆగిపోయాడు. నర్సన్ బాల్కనీలోకి వెళ్ళగానే గిర్రున వెనక్కి తిరిగి ఆఫీస్‌రూంలో ప్రవేశించాడు. ఫోన్ తీసి ఎవరికో హడావిడిగా ఫోన్ చేశాడు మేనేజర్.

నర్సన్ బాల్కనీ ఎంట్రెన్స్ ముందు నిల్చున్నాడు. రిజర్వేషన్ చెయ్యబడ్డ నెంబర్స్ 98, 99, 101, 102, టికెట్లు వెక్కిరిస్తూన్నట్లు గాలికి రెపరెపలాడుతూ న్నాయ్! ఆశించిన సీట్ నెంబర్ హండ్రెడ్ మరొకరి స్వాధీనమైంది...

నర్సన్ టికెట్స్ చూపించాడు.

"మీకోసం ఎవరైనా వస్తే లోపలికి పంపించమంటారా, సార్?" నమ్రతగా అడిగాడు గేట్ బాయ్. నర్సన్ వద్దన్నట్లు అడ్డంగా తల తిప్పాడు.

"అవసరంలేదు. నాకోసం ఎవరొచ్చినా పంపించవద్దు. మరో మూడు సీట్లు ఖాళీగా వున్నాయన్నమాట యిప్పుడే మర్చిపో!" అంటూ థియేటర్‌లోకి ప్రవేశించాడు నర్సన్. టార్చ్ లైట్ వెలుగులో సీట్ల నెంబర్స్‌కి డైరెక్షన్స్ యివ్వబడ్డాయి.

మూడవ లైనులో అడుగు పెట్టి, ఒక్కొక్కర్ని దాటుకుంటూ ముందుకు సాగాడు. ప్రేక్షకులకు యిబ్బందిగా వున్నా; ఆ సమయంలో ఆయన అడ్డంగా వెళ్తూండడం ఎవ్వరూ పట్టించుకోవడంలేదు.

సీట్ నెంబర్ నైన్టీ ఎయిట్! నర్సన్ అక్కడ నిల్చోలేదు. సీట్ నెంబర్ నైన్టీ నైన్! అక్కడా నిల్చోలేదు. సీట్ నెంబర్ హండ్రెడ్! అందులో ఎవరో కూర్చున్నారు. నర్సన్ ఆగలేదు. సీట్ నెంబర్ వన్ నాట్ వన్. అందులో కూలబడ్డాడాయన. ఒక పొడిదగ్గు దగ్గాడు.

సీట్ నెంబర్ హండ్రెడ్‌లో కూర్చున్న వ్యక్తి పక్కకు తిరిగి చూడలేదు. సినిమా చూస్తున్నాడు.

"జంటిల్‌మన్!" తగ్గు స్వరంలో మెల్లిగా పిలిచాడు నర్సన్.

సీట్ నెంబర్ హండ్రెడ్‌లో కూర్చున్న వ్యక్తి కొద్దిగా తల పక్కకు తిప్పాడు.

"మా ఫ్రెండ్స్ మరో ముగ్గురు వస్తారు. వరుసగా కూర్చుంటాం! మీకు అభ్యంతరం లేక..."

"సారీ! నేను కావాలనే ఈ సీట్ రిజర్వ్ చేయించు కున్నాను." మధ్యలోనే అన్నాడాయన. ఆయన స్వరం బొంగురుగా పలికింది.

డిటెక్టివ్ నర్సన్ అదిరిపడ్డాడు. ఆ వ్యక్తి మొహంలోకి తేరిపార చూశాడు.

"మిస్టర్ సుధాకర్! మీరు నిజంగా హత్య చెయ్యబడ లేదా?" ఆశ్చర్యంగా అడిగాడు.

ఆ వ్యక్తి ఉలిక్కిపడ్డాడు.

"మీరు...మీరు..." అన్నాడు హీనస్వరంతో.

"యస్, మిస్టర్ సుధాకర్! నేను డిటెక్టివ్ నర్సన్ని! మీరు నిజంగా హత్య చెయ్యబడ్డారని అందరం అనుకుం టున్నాం." కంగారుగా అన్నాడు నర్సన్.

"లేదు, నర్సన్జీ! ఇటువంటి అనర్థం ఏదో జరుగుతుందని ముందుగానే వూహించి, నా అసిస్టెంటును మారువేషంలో ముందుగా ఇక్కడికి పంపాను. నేను కనుక్కున్న ఆ భయం కర రహస్యానికి డూప్లికేట్ తయారుచేసి, మీకు పంపిం చాను. అది మీకు చేరకుండానే అతను హత్య చెయ్య బడ్డాడు." బాధగా పలికింది సుధాకర్ స్వరం.

"ఐ. సీ! అంటే ఒరిజినల్ మీ దగ్గరే వుందన్నమాట?" సాలోచనగా అడిగాడు నర్సన్.

"యస్! దాన్ని భద్రంగా దాచాను. అయినా డూప్లి కేట్ ఆ మూర్ఖులకు చిక్కినా ప్రమాదమే! అందుకే ఆ కాగితాలకోసం స్వయంగా అన్వేషణ సాగిస్తూన్నాను." అన్నాడు సుధాకర్ భారంగా.

"అలాగా!" తగ్గుస్వరంతో కటువుగా పలికింది డిటెక్టివ్ గొంతు. మరోక్షణంలో ఏం జరగబోతోందో సైంటిస్ట్

ముక్కులకు ఏదో తియ్యటి వాసన తగిలింది. కొద్ది క్షణాల్లో సైంటిస్టు తల వాల్చేశాడు. డిటెక్టివ్ కంగారుగా లేచి నిలబడ్డాడు.

"సుధాకర్‌జీ! సుధాకర్‌జీ!" గాభరాగా పిలిచాడు డిటెక్టివ్. సైంటిస్టు సమాధానం చెప్పలేదు.

రెండు చేతులతో సైంటిస్టుని గట్టిగా పట్టుకుని, పైకి లేవదీశాడు. అతని చెయ్యి తన మెడ చుట్టూ వేసుకుని నడుము దగ్గర గట్టిగా పట్టుకున్నాడు డిటెక్టివ్.

"వాట్ హాపెండ్? మే ఐ హెల్ప్ యూ?" అడిగిందో క స్వరం వెనుకనించి.

"నో! థాంక్స్ ప్లీజ్!" అని సైంటిస్టును మెల్లిగా బయటకు నడిపించుకు వెళ్ళసాగాడు. థియేటర్‌లోంచి బాల్కనీ నడవాలోకి వచ్చేసరికి దాదాపు పది నిమిషాలు పట్టింది.

డిటెక్టివ్ కళ్ళు మండుతున్నాయి. పొగలు కక్కుతూ న్నాడు.

'సైంటిస్టు సుధాకర్!' కసిగా తనలోనే అనుకున్నాడు డిటెక్టివ్.

అదే సమయంలో.. ...

అంతవరకూ స్పృహతప్పి అతనిమీద వాలిపోయిన సైంటిస్ట్ సుధాకర్ మెరుపులా ముందుకు ఉరికాడు.

"ఇతన్ని బంధించండి." పిడుగుపాటులా గర్జించాడు సైంటిస్ట్ సుధాకర్ - కాదు ప్రఖ్యాత డిటెక్టివ్ నర్సన్!!

నర్సన్ వేషంలో వున్నతను కంగారుపడ్డాడు. అప్పటికే థియేటర్‌లో ప్రేక్షకుల్లా కూర్చున్న మఫ్టీలోవున్న సి.ఐ.డి.లు గబగబా బయటకు వచ్చారు.

పరిస్థితి చెయ్యిదాటిపోయిందని గ్రహించాడతను. తటుక్కు-
మని ఒక్కసారి పైకెగిరి ప్రాణాలమీద ఆశ వదిలిపెట్టి
బాల్కనీలోనించి క్రిందకు దూకాడు. పైనుంచి సైలెనర్స్‌లు
పేలుతున్నాయి. కొంతమంది మెట్లమీదుగా క్రిందకి పరి
గెత్తారు. అతను అన్నింటినీ తప్పించుకుంటూ ముందుకు ఉరి
కాడు. ఎదురుగా ప్రవహిస్తున్న రపీస్ కాలవలో దూకి
నీళ్ళల్లో మునిగిపోయాడు. దాదాపు వందమంది వెంట
వెంటనే కాలవలో దూకారు! అంతా గాలించారు! కానీ...
అతను కన్పించలేదు!!!

థియేటర్‌లో కూర్చున్న ప్రేక్షకులలో ఏ విధమైన అల
జడీ చెలరేగలేదు.

9

మర్నాటి ఉదయం ఎనిమిది గంటలయింది.

డిటెక్టివ్ నర్సన్ డ్రాయింగ్ రూంలో కూర్చుని తీవ్రంగా
ఆలోచిస్తున్నాడు. ఆయన కెదురుగా రాయ్, కృపాల్
కూడా అదే స్థితిలో వున్నారు.

సైంటిస్టు సుధాకర్ సంపాదించిన రహస్యం తెల్సుకోవా
లని ఆయన వేషంలో థియేటర్‌కి వెళ్ళాడు నర్సన్. అను
కున్నట్టుగానే ఆ హంతకుడు డిటెక్టివ్ వేషంలో అక్కడ
ప్రవేశించాడు. కానీ బంధించబోయేలోగా మెరుపులా
తప్పించుకున్నాడు. కాలవలో దూకిన అతను ఎటువైపు
తప్పించుకున్నాడోగానీ ఎంత వెతికినా కన్పించలేదు. చీక
టిలో ఎలా తప్పించుకున్నాడో?

అసలు రహస్యం రహస్యంగానే వుండిపోయింది. ఎంత వెది
కినా అంతు దొరకలేదు. సైంటిస్ట్ సుధాకర్ ఎవరికి ఉత్తరం

రాకాడో అర్థంకాలేదు. ఆయన చెప్పబోతూ మరణించిన 'నెంబర్ హండ్రెడ్'లోని అంతరార్థం తెలియలేదు.

'ఆగంతకుడు రాత్రి తన తాళంచెవులగుత్తి పిక్‌పాకెట్ చేశాడు. ఎందుకు?' తీవ్రంగా ఆలోచిస్తున్నాడు నర్సన్. నెంబర్ హండ్రెడ్ అంటే...??

ఆయన ఆలోచనలను భంగపరుస్తూ—

"సార్! నేను పోస్టాఫీస్‌కి వెళ్తున్నాను. లెటర్స్ తీసుకు వస్తాను." అని చెప్పి వెనక్కి తిరిగాడు బాయ్. అతని చేతిలో ఏదో తాళంచెవి మెరుస్తోంది.

నర్సన్ కళ్ళు మెరిశాయి. చటుక్కున లేచాడు.

"ఆగు..." గట్టిగా అరిచాడు నర్సన్. అందరూ ఉలిక్కి పడ్డారు. నర్సన్ ఏదీ గమనించే పరిస్థితిలో లేడు.

"కృపాల్! గాయ్! గెటప్! నెంబర్ హండ్రెడ్ అంటే మన పోస్టుబాక్సు నెంబర్." అంటూ గదిలోంచి బయటకు పరిగెత్తాడు నర్సన్. అసిస్టెంట్లు ఆయన్ని అనుసరించారు. మరికొద్ది క్షణాల్లో గుడ్‌లక్ స్టార్ట్ అయింది.

గాంధీనగరం పోస్టాఫీస్......

హడావిడిగా వుంది. కొసల జనం చాలామంది వున్నారు. ఎవరికివారే తమ ఉత్తరాలకోసం హడావిడిపడుతున్నారు. పోస్టుబాక్సులు వున్నవారు తాళాలు తీసి తమ ఉత్తరాలు తీసుకువెళ్తున్నారు.

పోస్టుబాక్సు నెంబర్ హండ్రెడ్!

ప్రఖ్యాత డిటెక్టివ్ నర్సన్ తనతో సంప్రదింపులు జరిపే వారి సౌలభ్యంకోసం తీసుకున్న పోస్టుబాక్సు! నెంబర్ హండ్రెడ్!!

పోస్టుబాక్సు తాళం క్లిక్‌మంది. తలుపు తెరుచుకుంది.

బలమైన చెయ్యి ఆతృతగా ఉత్తరాలకోసం లోపలికి దూరింది.

మరుక్షణంలో......

“చెయ్యి కదిలితే తల పగిలిపోతుంది!” గంభీరంగా వెనుక నుంచి వినిపించింది. మెడమీద గట్టిగా రివాల్వర్ బారెల్ గుచ్చుకుంది.

ఆగంతకుడి చెయ్యి ఆగిపోయింది! అతను కొయ్యబారి పోయాడు!!

“సత్యపాల్! ఇతన్ని బంధించండి! రెండు హత్యలకు కారకుడైన ఈ జయపాల్ ని పోలీస్ స్టేషన్ కి తీసుకు వెళ్ళండి!” అన్నాడు నర్సన్.

ఆగంతకుడి రెండు చేతులూ బలంగా వెనక్కి విరిచి పట్టుకున్నారు. బరబరా అవతలకు లాక్కువెళ్లారు డిటెక్టివ్స్.

డిటెక్టివ్ నర్సన్ పోస్టుబాక్స్ లో చెయ్యి పెట్టాడు. ఉత్తరాల మధ్యనుంచి దళసరిగా వున్న పొడుగాటి కవరు చేతికి తగిలింది. కవరు బయటకు తీశాడు.

నర్సన్ కళ్ళు మెరిశాయి! పోస్టుబాక్స్ లోంచి బయటకు తియ్యబడిన కవరుమీద— ‘పోస్టుబాక్స్ నెంబర్ హండ్రెడ్-విజయవాడ-3’ అని ఆకుపచ్చ సిరాతో మెరుస్తోంది!!

10

రెండు హత్యలు చేసి, డిటెక్టివ్ నర్సన్ మీద హత్యా ప్రయత్నం జరిపిన ఆగంతకుడు బంధించబడ్డాడు. రెండు రోజులపాటు నగరంలో తీవ్ర సంచలనాన్ని కలిగించిన ఆ సంఘటనలనూ, ఆ సమస్యలనూ పూర్తిగా వివరించి చెప్పాడు డిటెక్టివ్ నర్సన్.

ప్రఖ్యాత డిటెక్టివ్ శ్రీ నర్సన్ వివరించిన తన పరిశోధన

వివరాలను డిటెక్టివ్ నవలా రచయిత శ్రీ భగవాన్ ఇక్కడ పొందుపరుస్తూన్నారు—

దాదాపు రెండు సంవత్సరాలక్రితం భారత రాజధాని ఢిల్లీ నగరంలో 'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా' అనే ఒక సంస్థ స్థాపించబడింది. దానికి అధ్యక్షుడు-కమ్-సెక్రటరీ అయిన జయపాల్ శేంకర్.

దేశంలో వున్న పారిశ్రామిక వేత్తలను, సైంటిస్టులనూ ఒకచోట చేర్చి, దేశ సౌభాగ్యానికి పాటుపడుతున్నానని ఆశయం వారి ముందు వ్యక్తంచేసి, వారితో మైత్రి సంపాదించి, రహస్య విషయాలు సంగ్రహించి, వాటిని విదేశాలకు అమ్మాలని వాలనే ఆకాంక్షతో జయపాల్ 'కల్చరల్ యూనియన్ ఆఫ్ ఇండియా'ను స్థాపించాడు.

ఆ రహస్యం ఎంతో కాలం దాగలేదు. ఒక్కొక్కరే అతని విషయం తెలుసుకోవడం ప్రారంభించారు. తన రహస్యం తెలుసుకున్నవారినందర్నీ తెలివిగా హత్యచేసి, సహజ మరణాలుగా నిరూపించాడు జయపాల్.

సైంటిస్ట్ సుధాకర్ ఆ విషయం గ్రహించాడు. జయపాల్‌తో మంచిగా వుంటూ, అతను సేకరించిన రహస్య విషయాలు తను సంగ్రహించి, డిటెక్టివ్ నర్సన్ గారికి అందించడంకోసం పరుగు పరుగున వచ్చాడు. సైంటిఫిక్ అడ్వైజరీ బోర్డులో నర్సన్ మెంబర్! జయపాల్ ఆ విషయం గ్రహించాడు. ఆ రహస్య కాగితాలు బయటపడితే, తన గతి ముక్కలు చెక్కలకన్న హీనమౌతుందని తెలుసుకున్నాడు. సుధాకర్‌ని వెంబడించాడు.

డిటెక్టివ్ నర్సన్ గారితో అసలు విషయం చెప్పబోతుండగా ఆయన్ని హత్య చేశాడు. అదీ నర్సన్ గారి పేరుగల పిడిబాకుతో!

సైంటిస్టు విజయవాడ వచ్చింది నర్సన్ గార్ని కలుసుకోడానికేనని ముందుగా వూహించి, రహస్యంగా ఎలాగో ఆ బాకు దొంగిలించాడు.

సైంటిస్ట్ సుధాకర్ ప్రాణాలు విడుస్తూ రాసిన 'నన్ను డిటెక్టివ్ నర్సన్...' అన్న అక్షరాల ముగింపు యీ విధంగా వుండితీరాలి. 'నన్ను డిటెక్టివ్ నర్సన్ గార్ని కలుసుకోనివ్వకుండా జయపాల్ హత్య చేశాడు' అని. కాని, ఆ అక్షరాలు రాయకముందే ఆయన ప్రాణం పోయింది.

అందుకే పోలీస్ ఇన్స్పెక్టర్ రాజమూర్తి నర్సన్ గారిని అనుమానించాడు. ఆ అనుమానపు పెనుభూతం వలలో చిక్కుకుని, బాత్‌రూంలో నర్సన్ గారు ప్రాణాపాయంలో వున్నారన్న విషయాన్ని గమనించలేక పోయాడు. లేకపోతే తప్పకుండా నర్సన్ గారికోసం బాత్‌రూంలో వెతికేవాడే! పరిస్థితి అలాంటిది!

ఇలా జరుగుతుందని జయపాల్‌కి ముందుగానే తెలుసు. అందుకే నర్సన్ గార్ని తన దగ్గర బంధించి ఆయన రూపంలో వున్న మట్టిబొమ్మను అందరికీ చూపించాడు. 'ఎవరో తనవద్దకు వచ్చి నర్సన్ గార్ని పోలిన మట్టిబొమ్మ తయారుచేసియిస్తే వెయ్యి రూపాయలు యిస్తాననీ, ఆ తర్వాత సమూనా బాగుంటే కంచు విగ్రహం చేయిస్తాను' అని చెప్పినట్లు విగ్రహాలు తయారుచేసే వీరయ్య తనంతట తానే ఒప్పుకున్నాడు-యీ సంగతి తెలిశాక.

ఇదంతా - నర్సన్ కూడా తనకు తెలియకుండానే ఆ సైంటిఫిక్ అడ్వయిజరీ బోర్డులో మెంబరు కావడంవల్లే జరిగింది!

ఆ బోర్డులోని మరణించిన మెంబర్లంతా హత్య చెయ్యబడ్డారు! విధిలేక తన నేరాలను ఒప్పుకున్నాడు జయపాల్.

"నెంబర్ హండ్రెడ్ పోస్టుబాక్స్ అడ్రస్‌తో కవరు వేశాను." అన్న సైంటిస్ట్ సుధాకర్ మాటలు పూర్తి కాక ముందే హత్య జరగడంవల్ల ఇంత అనర్థం జరిగింది. అందువల్లే ఆ రహస్య కాగితాలు భద్రంగా వున్నాయి. జయపాల్‌కి సహకరించిన రాజగోపాలరావ్ అందుకే హత్య చెయ్య బడ్డాడు. జయపాల్‌కి అతను ప్లూర్తి మద్దతు యిచ్చాడు.

నెంబర్ హండ్రెడ్ - అంటే ప్రఖ్యాత డిటెక్టివ్ నర్సన్ గారి పోస్టుబాక్స్ నెంబర్! ఉద్యోగాలతో బిడ్డను వుంచుకుని, ఊరంతా తిరిగినట్లు తన పోస్టుబాక్స్ నెంబర్ హండ్రెడ్ అన్న విషయం ఆ సమయంలో నర్సన్ గారికి తట్టలేదు. ఎవ్వ రికీ ఆ విషయం ఊహకు అందనేలేదు. అన్నిచోట్లా నెంబర్ హండ్రెడ్ కాకతాళీయంగా ప్రత్యక్షం కావడంవల్ల అంతా తికమక పడ్డారు. కావాలనే జయపాల్ ఒకటి రెండుసార్లు ఆ నెంబరు వాడాడు. కాని, తన రహస్యాన్ని దాచలేక పోయాడు. అతను విదేశాలకు అమ్మబోయిన రహస్యాలు పట్టు బడ్డాయి. అంతే!!

అయిపోయింది

భానోదయ పబ్లికేషన్స్
100 వ ప్రచురణ సందర్భంలో
ఆశేష ప్రజానీకానికీ అభినందనలు
సమర్పిస్తున్నాను.

—శ్రీభగవాన్.